జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 21 జూన్ 2026 | సంపుటి: 19 | సంచిక: 105 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: సప్తమి - 15:23:02 వరకు నక్షత్రంపూర్వఫల్గుణి - 09:32:09 వరకు కరణంవణిజ - 15:23:02 వరకు, విష్టి - 27:27:16 వరకు పక్షంశుక్ల యోగంసిద్ధి - 11:20:58 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## పీఎం కిసాన్ డబ్బులు విడుదల

**రూ. 2,000 చొప్పున 18,880 కోట్లు జమ**

**హుగ్లీ జిల్లాలో విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోదీ**

కోల్‌కతా,జూన్20(ప్రజాజ్యోతి): పీఎం కిసాన్ డబ్బులు విడుదలయ్యాయి. ప్రధాని మోదీ 23వ విడత నిధులను విడుదల చేశారు. ఈ విడత ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న 9.44 కోట్ల మందికి పైగా అర్హులైన రైతు కుటుంబాల ఖాతాల్లోకి రూ. 2,000 చొప్పున మొత్తం

మిగతా1 2లో..

## నరహరి లాకర్లలో భారీగా డబ్బులు

**కోటిన్నర నగదు స్వాధీనం**

**రెండున్నర కిలోల బంగారు ఆభరణాలు**

హైదరాబాద్,జూన్20(ప్రజాజ్యోతి): ల్యాండ్స్ అండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ సుంకరి నరహరి లాకర్లలో భారీగా నగదు, బంగారు ఆభరణాలు బయటపడ్డాయి. దాదాపు కోటిన్నర నగదుతో పాటు, రెండున్నర కిలోల బంగారు అభరణాలను లాకర్లలో అధికారులు

మిగతా 2లో..



# హర్మూజ్ మూసివేత

పశ్చిమాసియాలో మరోసారి తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. అమెరికా- ఇరాన్ మధ్య కుదిరిన తాత్కాలిక శాంతి ఒప్పందానికి గంటల వ్యవధిలోనే ఇరాన్ రెండు పెద్ద షాక్‌లు ఇచ్చింది. లెబనాన్‌లో ఇజ్రాయెల్ దాడులు ఆపకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ అంతర్జాతీయ చమురు రవాణాకు గుండెకాయ లాంటి హర్మూజ్ జలసంధిని ఇరాన్ మళ్లీ మూసివేసింది. మరోవైపు, స్విట్జర్లాండ్‌కు తమ దౌత్య బృందాన్ని పంపుతున్నట్లు ప్రకటిస్తూనే అమెరికా తన హామీలను నెరవేర్చే వరకు చర్చల్లో ఎలాంటి పురోగతి ఉండబోదని తేల్చి చెప్పింది

- యావత్ ప్రపంచానికి ఇరాన్ షాక్..
- శాంతి ఒప్పందం వేళ మళ్లీ పీటముడి
- ఒప్పందాన్ని ఉల్లంఘించిన ఇజ్రాయెల్
- లెబనాన్‌పై ఇజ్రాయెల్ నిరంతర దాడులు
- హర్మూజ్ మూసేస్తున్నట్లు ఇరాన్ ప్రకటన
- మరిన్ని చర్యలు ఉంటాయని హెచ్చరిక
- నమ్మకద్రోహం చేశాయని ఆగ్రహం!
- మళ్లీ చమురు, గ్యాస్ కొరత తప్పదా!



టెహ్రాన్,జూన్20(ప్రజాజ్యోతి): అమెరికా- ఇరాన్ మధ్య శాంతి ఒప్పందంతో పశ్చిమాసియాలో పరిస్థితులు కుదుటపడుతున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. హర్మూజ్ జలసంధిని మళ్లీ మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. లెబనాన్‌పై ఇజ్రాయెల్ నిరంతరం భీకర దాడులు చేస్తుండటాన్ని తీవ్రంగా తప్పుబట్టింది. అమెరికా, ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన కారణంగా తాజాగా హర్మూజ్ మూసివేత నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఇది తమ ప్రతిస్పందనలో మొదటి అడుగు అని, దురాక్రమణ ఇలాగే కొనసాగితే మరిన్ని చర్యలు ఉంటాయని హెచ్చరించింది. ఈ మేరకు ఇరాన్ సంయుక్త సైనిక విభాగ కేంద్రమైన ఖతమ్-అల్ అన్బియా ప్రకటించినట్లు అక్కడి అధికారిక మీడియా పేర్కొంది. నౌకలు జలసంధి వైపు రావద్దని.. అలా వస్తే వాటి భద్రతకు ముప్పు వాటిల్లుతుందని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (ఎఖీఉఅ) స్పష్టం చేసింది. ఏదైనా ఒప్పందం అమలు దశలోకి వచ్చినప్పుడు మాత్రమే అన్ని విషయాలు తెలుస్తాయని పేర్కొంది. ఇదే సమయంలో, మధ్యంతర ఒప్పందంపై అమెరికాతో చర్చలు జరిపేందుకు స్విట్జర్లాండ్‌కు తమ బృందం వెళ్తున్నట్లు ఇరాన్ వెల్లడించింది. మరోవైపు, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా త్వరలోనే స్విస్‌కు వెళ్లనున్నట్లు సమాచారం. సాంకేతిక అంశాలపై

మిగతా 2లో..




## నేడు నీట్ రీ-ఎగ్జామినేషన్

- హాజరుకానున్న 22.79 లక్షల మంది విద్యార్థులు
- భారీ భద్రత మధ్య పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు

న్యూఢిల్లీ,జూన్20(ప్రజాజ్యోతి): గత మే 3న జరిగిన పరీక్ష ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణల నేపథ్యంలో రద్దయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆదివారం (నేడు) ప్రపంచవ్యాప్తంగా నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ అండర్ గ్రాడ్యుయేట్ 2026 రీ-ఎగ్జామినేషన్‌ను నిర్వహిస్తోంది. పెన్-అండ్-పేపర్ పద్ధతిలో జరిగే ఈ ప్రవేశ పరీక్షకు 22.79 లక్షల మందికి పైగా వైద్య విద్యార్థులు హాజరుకానున్నారు. ఎటువంటి లోపాలు లేని ప్రక్రియను నిర్ధారించడమే లక్ష్యంగా

మిగతా 2లో..

## నీట్ అడ్మిట్ కార్డుల్లో లోపాలు

- మహారాష్ట్ర విద్యార్థికి అరబ్ ఎమిరేట్స్ సెంటర్
- ఖంగుతిన ఎటిఎకు సమాచారం ఇచ్చిన విద్యార్థి
- పొరపాటును సవరించి, కొత్త కేంద్రం అలాట్‌కు హామీ

న్యూఢిల్లీ,జూన్20(ప్రజాజ్యోతి): నీట్ రీ-ఎగ్జామ్‌కు సంబంధించి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ జారీ చేసిన అడ్మిట్ కార్డులో లోపాలు బయటపడ్డాయి. మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌కు చెందిన ఓ అభ్యర్థికి.. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని అబుధాబీలో పరీక్షా కేంద్రాన్ని కేటాయించడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీనిపై స్పందించిన ఎన్‌టీఏ.. సమస్యను పరిష్కరిస్తున్నట్లు తెలిపింది పరీక్షకు ఒకరోజు ముందు ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. నీట్ రీటెస్టుకు సమయం దగ్గరపడుతోన్న నేపథ్యంలో అబ్దుల్లా మహ్మద్ తాలిబ్ అనే అభ్యర్థి.. శుక్రవారం సాయంత్రం తన అడ్మిట్ కార్డును డౌన్‌లోడ్ చేసుకున్నాడు. అందులో పరీక్షా కేంద్రాన్ని చూసి అవాక్కయ్యాడు. అబుధాబీలోని ఓ భారతీయ స్కూల్‌లో ఎన్‌టీఏ అతడికి పరీక్షా కేంద్రాన్ని కేటాయించింది. ఈ అడ్మిట్ కార్డుకు సంబంధించిన ఫొటో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. తాము ఇచ్చిన ఆప్షన్లలో అలాంటి కేంద్రం ఏదీ లేదని విద్యార్థి తండ్రి మీడియాతో

మిగతా 2లో..

# పరిష్కరించుకుందాం

- మెట్రో కోసం రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలుద్దాం
- 22,23 తేదీల్లో ఢిల్లీలోనే ఉంటానన్న సీఎం
- వెంటనే కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేద్దాం
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం అవసరం
- కిషన్ రెడ్డికి బహిరంగ లేఖ రాసిన సీఎం రేవంత్
- కేంద్రం తక్షణమే జోక్యం చేసుకోవాలని వినతి
- సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మరో అడుగు
- సానుకూలంగా స్పందిస్తే రవాణా కష్టాలకు చెక్




హైదరాబాద్,జూన్20(ప్రజాజ్యోతి): హైదరాబాద్ మెట్రో రైలు రెండోదశ పొడిగింపు అంశంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో బహిరంగ లేఖ రాశారు. మెట్రో పెండింగ్ అంశాల పరిష్కారానికి జోక్యం చేసుకోవాలని కిషన్ రెడ్డిని సీఎం రేవంత్ కోరారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో విస్తరణకు కేంద్రం సహకారం కావాలని అన్నారు. మెట్రో ఫేజ్-2, ఎల్ అండ్ టి ఫైనాన్సింగ్‌పై చర్చకు సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. జూన్ 22, 23 తేదీల్లో తాను ఢిల్లీలో ఉంటానని, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో భేటీకి సమయం కేటాయించాలని సీఎం రేవంత్ కోరారు. ఇద్దరం కలిసి రైల్వే మంత్రిని కలుద్దామని ప్రతిపాదించారు. సంబంధిత ఒప్పందాల పత్రాలతో సమావేశానికి హాజరవుతానని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. తెలంగాణకు హైదరాబాద్ మెట్రో కీలక మౌలిక వసతి ప్రాజెక్టని ఈ సందర్భంగా లేఖలో సీఎం పేర్కొన్నారు. దీనికి సంబంధించిన పెండింగ్ అంశాలకు త్వరితగతిన పరిష్కారం అవసరమని చెప్పుకొచ్చారు.

మిగతా 2లో..



# పాడి రైతుకు ప్రభుత్వం భరోసా

- 27లక్షల మంది విద్యార్థులకు 'విజయ' పాలు
- పాడి రైతులకు బకాయిల చెల్లింపులు
- లాభసాటిగా తెలంగాణ పాడి పరిశ్రమ
- డిప్యూటీ సీం భట్టి విక్రమార్క వెల్లడి



హైదరాబాద్,జూన్20(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో పాడి పరిశ్రమ మీద ఆధారపడి జీనం సాగిస్తున్న రైతులను ఆదుకోవడంతో పాటు విజయా డైరీని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రజాప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలోని పాడిపరిశ్రమను ఆదుకోవాలని, పాల ఉత్పత్తులపై ఆధారపడిన వారి జీవితాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు

మిగతా 12లో..

## ఓట్ల ప్రక్షాళన చేపట్టడమే సర్ ప్రధాన ఉద్దేశ్యం

**ఓట్లు తొలగిస్తారన్న అపోహ సరికాదు**

**చనిపోయిన, అడ్రస్ మారిన వారి ఓట్లు తొలగింపు**

**ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి స్పష్టీకరణ**




హైదరాబాద్, జూన్20(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో జూన్ 25 నుంచి సర్ పక్రియ ప్రారంభం అవుతుందని ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. జూన్ 15 నుంచి జూన్24 వరకు సన్నాహక పక్రియ జరుగుతుందని.. జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫాం అందజేసే పక్రియ కొనసాగుతుందని చెప్పారు. మిస్ అయిన వారికి ఫాం 6తో మరోమారు ఎన్యూమరేట్

మిగతా 2లో..

## నగరంలో పలుచోట్ల భారీ వర్షం

**జలమయమైన లోతట్టు ప్రాంతాలు**

హైదరాబాద్, జూన్20(ప్రజాజ్యోతి): భాగ్యనగరంలో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో కూడిన వాన పడుతుండటంతో పలు ప్రాంతాలు నీటమునిగాయి. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగిపోగా, ప్రధాన

మిగతా 2లో..



## యోగా ఫర్ హెల్తీ ఏజింగ్

- నేడు 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం
- యోగా వేడుకలకు ముస్తాబైన కోల్‌కతా
- ప్రధాని మోదీ నేతృత్వంలో నిర్వహణ
- పరేడ్ గ్రౌండ్ యోగాలో పాల్గొన్న ప్రముఖులు

న్యూఢిల్లీ,జూన్20(ప్రజాజ్యోతి): భారత్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలకు కోల్‌కతా ముస్తాబైంది. జూన్ 21న పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని చారిత్రాత్మక రెడ్ రోడ్‌లో జరిగే ప్రధాన కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వం వహించనున్నారు. "యోగా ఫర్ హెల్తీ ఏజింగ్" అనే థీమ్‌తో ఈ ఏడాది వేడుకలు నిర్వహిస్తున్నారు. యోగా ద్వారా శారీరక, మానసిక, భావోద్వేగ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా ఉంది. నేడు ఉదయం 5 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో వేలాది మంది యోగా సాధకులు ప్రత్యక్షంగా పాల్గొననుండగా, దేశ విదేశాల నుంచి లక్షలాది మంది వర్చువల్‌గా పాల్గొనే అవకాశం ఉంది. కామన్ యోగా ప్రోటోకాల్ ఆధారంగా నిర్వహించే ఈ సామూహిక యోగా కార్యక్రమంలో ప్రధాని మోదీ స్వయంగా పాల్గొని దేశ ప్రజలకు మార్గనిర్దేశనం చేయనున్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ చేపట్టిన

మిగతా 12లో..

# సంపాదకీయం

## సంపూర్ణ ఆరోగ్య ప్రక్రియ యోగా..!

మన రుషులు అందించకినే అద్భుత ఆరోగ్య ప్రక్రియ యోగా. ఆధునిక కాలంలో మనమంతా చేస్తున్న కసరత్తులకు పూర్వమే రుషులు యోగా ద్వారా మన శరీరాన్ని అదుపులో పెట్టుకోవడమెలాగో ఆచరించి చూపారు. వేల ఏళ్లుగా ఈ యోగా అన్నది ఆనాటి దినచర్యలో భాగం. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చని నిరూపితం అయ్యింది. ఇతర వ్యాయామాకంటే భిన్నమైన యోగాభ్యాసము దానిలో నిబిడీకృతంగా ఉన్న ఆద్యాత్మిక భావం కారణంగా దేశవిదేశాలలో విశేషప్రాచుర్యాన్ని సంతరించుకున్నది.ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నానుడికి యోగా పరమౌషధం. యోగా చేసేవారిలో ధృఢత్వం, మానసిక ప్రశాంతతను గమనించవచ్చు. ముఖ్యంగా పాశ్చాత్యదేశాల యోగా ప్రాచుర్యము, ఆదరణ అమోఘమైనది. పాశ్చాత్య దేశీయులకు యోగా మీద ఉన్న విశేషమైన మక్కువ, ఆకర్షణ లోక విదితం. బుద్ధ ఆరామలాలో ఇచ్ఛేశిక్షణలో యోగా కూడా ఒక భాగమే. వారి వేషధారణ క్రమశిక్షణ ప్రపంచ ప్రాముఖ్యత ఆకర్షణ సంతరించుకున్నది. భారతీయ సంప్రదాయిక యోగశిక్షణా తరగతులను అనేక దేశాలలో నిర్వహిస్తున్నారు. ఇతర వ్యాయాయములు శరీరదారుఢ్యాన్ని మాత్రమే మెరుగు పరచడములోదృష్టిని సారిస్తాయి. యోగా భ్యాసము ధ్యానం, ప్రాణాయామం లాంటి పక్రియలు మానసిక ఏకాగ్రత వలన మానసిక ప్రశాంతతను కలిగించి మానసిక ఆరోగ్యానికి కూడా దోహద పడుతుంది. మానసిక వత్తిడులు, హృద్రోగము, రక్తపోటు లాంటి వ్యాధుల తీవ్రత తగ్గించటానికి తోడ్పడుతుందని ప్రయోగాత్మకంగా యోగా నిరూపించింది. సనాతన సంప్రదాయమైన యోగా అధునిక కాలంలో కూడా అనేకమంది అధునికుల అభిమానాన్ని చూరగొన్నది. ప్రధాని మోడీ చొరనవతో ఐక్యరాజ్య సమితి జూన్ 21న యోగా దినోత్సవం జరుపుకోవడానికి అంగీకరిం చింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా 21న అంతర్జాతీయ యోగా జరుపుకుంటున్నాం. ఇది భారతీయులకు గర్వకారణంగా చెప్పుకోవాలి. జూన్ 21 ఉత్తరార్ధగోళంలో అత్యధిక పగటి సమయం ఉన్న రోజు. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో ఆ రోజుకు ప్రత్యేకత కూడా ఉంటుంది. ఎక్కువ పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపు పొందడంతో అదే రోజును అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితికి ప్రధాని మోదీ సూచించారు. దీంతో అంతర్జాతీయ యోగ దినోత్సవము ప్రతి సంవత్సరం జూన్ 21 న జరుపడానికి నిశ్చయించారు. 2014 సెప్టెంబరు 27న భారత ప్రధాని నరేంద్రమోడి ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకొనుట గురించి ప్రతిపాదన చేశారు. ఈ తీర్మానానికి 193 ఐరాస ప్రతినిధులలో 175 మంది మద్దతు ఇచ్చారు. భద్రతా కమిషన్‌లో శాశ్వత సభ్యులుగా ఉన్న భారతదేశం, అమెరికా, ఇంగ్లాండ్, చైనా, ఫ్రాన్స్, రష్యా వంటి దేశాలు కూడా ఈ తీర్మానానికి సహ ప్రతినిధులు. విస్తృతమైన చర్చల తరువాత డిసెంబర్ 2014 లో ఆమోదించబడింది. 2015 జూన్ 21 న, మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకున్నారు. మన యోగా గురించి వేల ఏళ్ల క్రితం ఆచారంలో ఉన్నట్లు పురాణాలు, ఇతిహాసాల్లో ఉంది. ఈశ్వరుడు తపస్సు చేస్తున్నప్పుడు పద్మాసనంలో ధ్యానయోగంలో ఉన్నట్లు పురాణాలలో వర్ణించబడి ఉంది. లక్ష్మీదేవి ఎప్పుడు పద్మాసినియే, మహా విష్ణువు నిద్రను యోగనిద్రగా వర్ణించబడింది. తాపసులు తమ తపసును పద్మాసనంలోనే చేసినట్లు పురాణ వర్ణన. ఇంకా లెక్కకు మిక్కిలి ఉదాహరణలు హిందూ సంప్రదాయంలో చోటు చేసుకున్నాయి. బుద్ధ సంప్రదాయంలో, జైన సంప్రదాయం లోను, సన్యాస శిక్షణలోను యోగా ప్రధాన పాత్ర పోషిస్తుంది. సింధు నాగరికత కుడ్య చిత్రాల ఆధారంగా యోగా వారి నాగరికతలో భాగంగా విశ్వసిస్తున్నారు. 11 వ శతాబ్దమున ఘూరఖ్స్ నాద్ శిశ్యుడగు స్వామి స్వాత్వారామ ముని హఠయోగం అను యోగ శాస్త్ర గ్రంథం వ్రాసి యున్నారు. ఇందులో ఆసనములను, ప్రాణాయామ పద్ధతులను, బంధములను, ముద్రలను, క్రియలను సవిస్తారముగ వ్రాసి యున్నారు. అనేక వేల ఆసనములలో 84 ఆసనములను ముఖ్యమైనవిగా చెప్పబడినవి. ముఖ్యముగ ధ్యానమునకు కావలసిన సుఖాసనము, సిద్దాసనము, అర్ధ పద్మాసనము, పద్మాసనములు ముఖ్యమని చెప్ప బడింది. ఇదె విధముగ పాతంజలి యోగ శాస్త్రమున – స్థిరసుఖ మాసనమ్– అని ఆసనము నకు నిర్వచనము ఉంది. ప్రాణాయామ సాధనలో – సూర్య భేదన, ఉజ్జాయి, శీతలి, సీత్కారి, భస్త్రిక, భ్రామరి, ప్లావని, మూర్ఛ – ఇతి అష్ట కుంభకాని వంటి 8 ప్రాణాయమములు చెప్ప బడెను. జాలంధర బంధము, మూల బంధము, ఉడ్యాన బంధము – ఈ మూడు బంధములు ముఖ్యమని చెప్పబడెను. ముద్రలలో మహాముద్ర, మహాబంధ, మహాభేధ – ముఖ్య మగు ముద్రలుగ చెప్ప బడెను. శరీరమునకు బహిర్ అంతర్ శుచి చాల అవసరముగ ఈ హఠయోగమున ప్రధాన అంశముగ చెప్పబడింది.–ధవుతి, నేతి, వస్తి, నౌలి, త్రటకం, తధా కఫాల భాతి ఏతాని షట్ కర్మాణి – అని వివరణగలదు.. అంటే యోగాలో ఏయే ఆసనం వేస్తే..ఏయే అవయవం బాగా పనిచేస్తుందన్న విషయం దాగివుంది. అందుకే శరీరాన్ని మన అదుపులో ఉంచుకుని శారీరక, మానసిక ప్రశాంతతను పొందేందుకు చేసే విధానమే యోగ. యోగతో ఆరోగ్యం మన స్వాధీనంలో ఉంటుంది. శ్వాస ప్రక్రియ వలన ఆరోగ్యం స్థిరంగా ఉంటుంది. అలాగే మన జఠరం బాగా పనిచేసి అవయవాలు పనిచేయ డానికి దోహదపడుతుంది. ఇలాంటి యోగను ఏటా అంతర్జాతీయంగా జరుపుకోవాలన్న నిర్ణయం వల్ల ఇప్పుడు ప్రపంచ దేశాల్లో యోగా ప్రాముఖ్యతను గుర్తించారు. మన నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకుంటే ఆరోగ్యం మన అదుపులో ఉంటుంది. శరీరం అదుపులో ఉంటుంది. దీనిని ప్రతి ఒక్కరూ భాగం చేసుకుంటే జీవితం సుఖమయంగా సాగగలదు.

## నేడు నీట్ రీ-ఎగ్జామినేషన్

మొదటిపేజీ తరువాయి..

అడ్మినిస్ట్రేటివ్ సంస్థలు దీనిని అత్యంత ప్రాధాన్యతగా భావిస్తున్నాయి. సంపూర్ణ పారదర్శకతను నిర్ధారించడానికి మరియు ప్రజల్లో నమ్మకాన్ని పునరుద్ధరించడానికి, కేంద్ర ప్రభుత్వం భారతదేశంలోని 551 నగరాలు, 14 అంతర్జాతీయ ప్రాంతాలలో భారీ భద్రతా వలయాన్ని ఏర్పాటు చేసింది.మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:15 గంటల వరకు 3 గంటల 15 నిమిషాల పాటు జరిగే ఈ కీలక పరీక్షకు సమయం ఆసన్నమవడంతో, అభ్యర్థులు సజావుగా పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించడానికి మరియు చివరి నిమిషంలో అనర్హతకు గురికాకుండా ఉండటానికి కొన్ని కీలకమైన సన్నాహాలు మరియు నిబంధనలను తప్పక పాటించాలి. కొత్త కలర్ అడ్మిట్ కార్డ్‌ను డౌన్‌లోడ్ చేసి పరిశీలించుకోండి: ప్రతి అభ్యర్థి చేయవలసిన మొదటి మరియు అత్యంత కీలకమైన అడుగు.. అధికారిక చీూా పోర్టల్ నుండి కొత్తగా జారీ చేసిన రీ–ఎగ్జామినేషన్ అడ్మిట్ కార్డ్ యొక్క స్పష్టమైన కలర్ కాపీని డౌన్‌లోడ్ చేసి ప్రింట్ తీసుకోవడం. రోల్ నంబర్, కేటాయించిన పరీక్షా కేంద్రం పేరు మరియు ఖచ్చితమైన చిరునామాతో సహా అన్ని వ్యక్తిగత వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో అభ్యర్థులు నిశితంగా పరిశీలించుకోవాలి. రద్దయిన మే సెషన్ నాటి పాత అడ్మిట్ కార్డ్‌లు పరీక్షా కేంద్రంలోకి ప్రవేశానికి పూర్తిగా చెల్లవని గమనించడం ముఖ్యం. కొత్త ప్రింటవుట్‌తో పాటు, విద్యార్థులు తమ ప్రాథమిక రిజిస్ట్రేషన్ సమయంలో అప్‌లోడ్ చేసిన ఫోటోతో సరిపోయే రెండు ఒకేలాంటి పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను, తనిఖీ కోసం ప్రభుత్వం జారీ చేసిన అసలైన ఫోటో గుర్తింపు కార్డును తమతో పాటు భద్రంగా ఉంచుకోవాలి. నిర్వహించబడుతుంది. సాంకేతిక లేదా సర్వర్ సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున, బయోమెట్రిక్ వైఫల్యాల ఆధారంగా ఏ అభ్యర్థిని వెనక్కి పంపకూడదని, బదులుగా మాన్యువల్ వెరిఫికేషన్ ప్రోటోకాల్ మరియు సంతకం చేసిన అండర్‌టేకింగ్ ద్వారా విద్యార్థులను అనుమతించాలని సంస్థల అధిపతులకు స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. ఆప్టికల్ స్కానర్లకు అంతరాయం కలగకుండా ఉండటానికి అభ్యర్థులు తమ చేతులపై ఎటువంటి సిరా, రసాయన గ్రీజు లేదా మెహందీ (గోరింటాకు) గుర్తులు లేకుండా పూర్తిగా శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. డ్రెస్ కోడ్, గేట్ వేళల కఠిన నిబంధనలు: పరీక్షా కేంద్రానికి చేరుకునే సమయాలు మరియు వస్త్రధారణకు సంబంధించి ఏజెన్సీ కఠినమైన విధానాన్ని అమలు చేస్తోంది. పరీక్షా కేంద్రం గేట్లు ఉదయం 11:00 గంటలకే తెరుచుకుంటాయి మరియు మధ్యాహ్నం 1:30 గంటలకు ఖచ్చితంగా మూసివేయబడతాయి. ఆలస్యంగా వచ్చేవారిని ఎట్టి పరిస్థితుల్లోనూ లోపలికి అనుమతించబోరని అధికారులు స్పష్టం చేశారు. తనిఖీ ప్రక్రియను సులభతరం చేయడానికి, విద్యార్థులు పెద్ద బటన్లు, ఎంబ్రాయిడరీ లేదా భారీ జేబులు లేని తేలికపాటి, హాఫ్–స్లీవ్స్ (సగం చేతుల) దుస్తులను ధరించాలని గట్టిగా సూచించారు. బూట్లు లేదా ఫార్మల్ షూస్ వంటి మూసివుండే పాదరక్షలు, అలాగే లోహపు ఆభరణాలు, గడియారాలు, ఎలక్ట్రానిక్ వస్తువులను హాల్ లోపలికి పూర్తిగా నిషేధించారు. సాధారణ ఓపెన్ స్లిప్పర్స్ లేదా శాండల్స్ మాత్రమే ధరించి రావాల్సి ఉంటుంది.

# హార్మూజ్ మూసివేత



మొదటిపేజీ తరువాయి..

రెండు దేశాలు చర్చలు జరిపేందుకు శుక్రవారమే అక్కడకు వెళ్లాల్సి ఉన్నప్పటికీ.. అది వాయిదా పడిన విషయం తెలిసిందే. సైనిక హెచ్చరికల తర్వాత ఇరాన్ తన దౌత్య వ్యూహాన్ని కూడా మార్చింది. గత శుక్రవారమే జరగాల్సి ఉండి రద్దయిన స్విట్జర్లాండ్లో శాంతి చర్చల కోసం తమ ప్రతినిధి బృందం బయలుదేరినట్లు ఇరాన్ ప్రకటించింది. అయితే, ఈ పర్యటన కేవలం అమెరికాను నిలదీయడానికేనని ఇరాన్ స్పష్టం చేసింది. లెబనాన్‌లో యుద్ధం ఆపడం సహా కీలక హామీలను అమెరికా నెరవేరిస్తేనే తుది ఒప్పందంపై చర్చలు ముందుకు సాగుతాయని తెలిపింది. ఈ అవగాహన ఒప్పందంలో ఏ ఒక్క నిబంధన ఉల్లంఘించినా, మొత్తం శాంతి ప్రక్రియే ప్రమాదంలో పడుతుందని ఇరాన్ హెచ్చరించింది. వాస్తవానికి అమెరికా–ఇరాన్ ఒప్పందంలో ఇటు ఇజ్రాయెల్ గానీ, అటు హెజ్‌బొల్లా గానీ భాగస్వాములు కావు. తాము హెజ్‌బొల్లాను పూర్తిగా నిర్మూలించే వరకు దక్షిణ లెబనాన్ నుంచి సైన్యాన్ని వెనక్కి తీసుకునే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు స్పష్టం చేశారు. అటు హెజ్‌బొల్లా కూడా తాము కాల్పుల విరమణకు కట్టుబడి ఉన్నప్పటికీ, ఇజ్రాయెల్ దాడులు చేస్తే ప్రతిఘటించి తీరుతామని ప్రకటించింది. ఈ దాడుల వల్ల స్విట్జర్లాండ్‌లో అమెరికా, ఇరాన్, ఖతార్ దౌత్యవేత్తల మధ్య జరగాల్సిన ఉన్నత స్థాయి చర్చలు మరింత ఆలస్యమయ్యేలా కనిపిస్తున్నాయి.

అసలు ఇరాన్ ఎందుకీ నిర్ణయం తీసుకుంది? అనే ప్రశ్నకు చాలా ఆన్సర్లు ఉన్నాయి. ఇరాన్ నౌకలు హార్మూజ్ దాటి వెళ్లకుండా అమెరికా.. నావల్ బ్లాకేడ్ విధించింది. దాన్ని ఎత్తివేయకుండా అలాగే ఉంచింది. ఇరాన్ ఇటీవల ఈ శాంతి ఒప్పందం కారణంగా.. హార్మూజ్ జలసంధిని ఓపెన్ చేసినా.. అమెరికా మాత్రం నావల్ బ్లాకేడ్ కొనసాగించింది. ఇది ఇరాన్‌కి ఆగ్రహం తెప్పించింది. అంతేకాదు.. ఫ్రాన్స్‌లో జీ7 సదస్సు సందర్భంగా.. ఇరాన్‌ని తీసిపారేశారు ట్రంప్. అసలు తమ మధ్య శాంతి ఒప్పందమే కుదరలేదనీ, అది వట్టి డ్రాఫ్ట్ మాత్రమే ననీ.. ఇరాన్ ఏమాత్రం తోకజాడించినా.. తీవ్ర దాడులు చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. ఈ మాటలు.. మంటలు రేపాయి. ఇరాన్‌కి మంట పుట్టించాయి. ఫలితమే ఈ నిర్ణయంఇజ్రాయెల్ కూడా కారణమే. సరిహద్దుల్లో ఉన్న లెబనాన్‌లో ఉంటున్న హెజ్బుల్లా తీవ్ర వాదులపై ఇజ్రాయెల్ దాడులు చేస్తుండటం.. అలాగే.. లెబనాన్ సరిహద్దుల్లోని, లెబనాన్ భూభాగంపై ఇజ్రాయెల్ సైన్యం మోహరించడం వంటి అంశాలు ఇరాన్‌కి తీవ్ర ఆగ్రహం తెప్పించాయి. తమకు సపోర్టుగా ఉన్న హెజ్బొల్లాని ఇజ్రాయెల్ టార్గెట్ చేస్తుండటం ఇరాన్‌కి అస్సలు నచ్చట్లేదు. ఇది దశాబ్దాలుగా ఉన్న వైరం. కాబట్టి.. ఈ మంట మండుతూనే ఉంటుంది. ఇజ్రాయెల్ తీరు కూడా ఇరాన్‌కి ఆగ్రహం తెప్పింది. ఓ దశలో ట్రంప్ కూడా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా నెతన్యాహూ వెనక్కి తగ్గలేదు. దాంతో ఇరాన్ శాంతి ఒప్పందం నుంచి తప్పుకొని.. హార్మూజ్ జలసంధిని మూసేసింది.

మరోవైపు "హార్మూజ్ జలసంధిని మూసేస్తున్నాం" అని ప్రకటించింది. ఎందుకు అంటే.. అమెరికా.. శాంతి ఒప్పందాన్ని ఉల్లంఘించింది అని చెప్పింది. ఈ కారణంగా హార్మూజ్ జలసంధి మీదుగా భారత్‌కి రావాల్సిన నౌకలు వచ్చే పరిస్థితి లేకుండా పోయినట్లే. కాబట్టి.. మన దేశంలో చమురు, గ్యాస్ కొరత అలాగే ఉంటుంది. కాబట్టి.. మనం మళ్లీ అప్రమత్తం అవ్వాలి. అమెరికాకి షాక్ ఇవ్వాలంటే.. కిల్లర్ స్విచ్ ఎక్కడుందో ఇరాన్‌కి తెలుసు. అదే హార్మూజ్ జలసంధి. దాన్ని మూసివేస్తే.. ప్రపంచ దేశాలకు చమురు, గ్యాస్ సప్లై తగ్గిపోతుంది. దాంతో ప్రపంచ దేశాలు.. "మీ వల్లే ఈ పరిస్థితి" అని అమెరికాపై ఫైర్ అవ్వగలవు. అందుకే ఇరాన్ వ్యూహాత్మకంగా ఈ జలసంధిపై తమ పట్టును కొనసాగిస్తోంది. ఇటీవల రెండు దేశాల మధ్యా శాంతి ఒప్పందం కుదురుతుంది.. జూన్ 19న అధికారికంగా సంతకాలు పెడతారు అనుకుంటే.. అది జరగలేదు. దాంతో ఇరాన్.. తప్పంతా అమెరికాదే అని ఆరోపించి.. జలసంధిని మూసేసింది. ఇప్పుడు ఇండియాకి రావాల్సిన దాదాపు 30కి పైగా నౌకలు.. వచ్చే పరిస్థితి లేనట్లే. అవి ఎప్పటికి వస్తాయో తెలియదు.ఇరాన్ పాలకులు ఈ నిర్ణయం తీసుకోవడానికి తెరవెనక ఇరాన్ విప్లవ గార్డ్స్ నావికా దళం ఉందని తెలుస్తోంది. ఇరాన్ యుద్ధం మొదలయ్యాక.. చాలా కీలక నిర్ణయాల్ని తీసుకుంటోంది. ఈ దళం ఎక్కువగా.. హార్మూజ్ జలసంధికి ఒడ్డున ఉన్న ఇరాన్ భూభాగంపై ఉంటుంది. అలాగే అక్కడి దీవులపై కూడా ఉంటుంది. వీరు అటుగా వచ్చే నౌకల్ని కంట్రోల్ చేస్తారు. ఎవరైనా తెగించి ముందుకు వెళ్తే.. క్షిపణి దాడి చేస్తారు. దాంతో వందల కోట్ల విలువైన నౌక మునిగిపోయే పరిస్థితి వస్తుంది. అందుకే.. హార్మూజ్ జలసంధి దగ్గర చెప్పిందే వేదం. వారిని అడ్డుకోవడం అమెరికా వల్ల కూడా కావట్లేదు. హార్మూజ్ మూసేయడమంటే.. ప్రపంచ దేశాలకు 20 శాతం చమురు, గ్యాస్ సప్లై తగ్గిపోవడమే. ఈ కారణంగా మళ్లీ ప్రపంచ చమురు ధరలు పెరుగుతాయి. అలాగే భారత్‌కి చమురు సప్లై సరిగా ఉండదు. దీంతో దేశంలో డిమాండ్, సప్లై సమస్యలు తలెత్తుతాయి. పెట్రోల్, డీజిల్ ధరలు మళ్లీ పెరిగినా ఆశ్చర్యం అక్కర్లేదు. అలాగే ఈసారి ఇళ్లలో వాడే వంటగ్యాస్ ధరలు పెంచినా ఆశ్చర్యం అక్కర్లేదు. ఏమైనా జరగొచ్చు. మనం అన్నింటికీ ప్రిపేర్ అయి ఉండాలి. ఆల్రెడీ చిల్లులు పడిన జేబులకు మరిన్ని చిల్లులు పడే ప్రమాదం పొంచి ఉంది. అందువల్ల మన ఇళ్లలో గ్యాస్, బళ్లలో పెట్రోల్‌ని జాగ్రత్తగా వాడుకోవాలి. లేదంటే మన ఖర్చులు మరింత పెరిగిపోగలవు. ఇరాన్, అమెరికా పోరు వల్ల మన ఇండియా చిక్కుల్లో పడుతోంది. మన తెలుగు వారంతా ఖర్చుల భారాన్ని మోస్తున్నారు. సామాన్య, మధ్య తరగతి, పేద వారికి ఈ యుద్ధం ఒక శాపంలా మారింది. మనపై బాంబులు పడకపోయినా.. ఆర్థిక బాంబులు వరుసగా పడుతూనే ఉన్నాయి. నిత్యవసరాలు, అత్యవసరాల ధరలు బాగా పెరిగాయి. ఇంకా పెరుగుతూనే ఉన్నాయి. ఈ యుద్ధం ఎప్పటికి ముగుస్తుందో తెలియదు. సరిగ్గా శాంతి ఒప్పందం కుదిరే సమయంలో.. ట్రంప్ చెప్పిన మాటలు, కఠిన చేతలు.. కొంపముంచాయి. ఇక ఇప్పట్లో ఇరాన్ వెనక్కి తగ్గే అవకాశాలు తక్కువే. మరి ట్రంప్ ఏం చేస్తారు? మళ్లీ దాడులు చేస్తారా? అనేది కూడా ప్రశ్నే. ఈ అంశాలన్నీ ముందుంది సమస్యల కాలం అని హెచ్చరిస్తున్నాయి. జాగ్రత్త పడటమే మనం చేయగలిగేది. ప్రతీ రూపాయినీ కాపాడుకుందాం.

# పరిష్కరించుకుందాం

మొదటిపేజీ తరువాయి..

కాగా, ఈనెల 16వ తేదీన కూడా హైదరాబాద్ మెట్రో రైలు అంశంపై కిషన్ రెడ్డికి రేవంత్ రెడ్డి లేఖ రాశారు. ఈ సందర్భంగా సమస్య పరిష్కారానికి ఏ మీటింగ్‌కైనా తాను సిద్ధమేనని రేవంత్ అన్నారు. రైల్వే మంత్రితో వీలైనంత త్వరగా సమావేశం ఏర్పాటు చేయించాలన్నారు. ఆ సమావేశానికి సంబంధించి కిషన్ రెడ్డి పిలుపు కోసం తాను ఎదురు చూస్తానని పేర్కొన్నారు. ఇందుకు ఆయనతో వ్యక్తిగత భేటీకి సిద్ధమేనని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. మెట్రో ప్రాజెక్టుకు సంబంధించిన పెండింగ్ అంశాలపై త్వరితగతిన పరిష్కారం లభించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని సీఎం కోరారు. హైదరాబాద్ వంటి మహానగరంలో మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం కావాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం చాలా ముఖ్యం అని ఆయన అభిప్రాయపడ్డారు.తన షెడ్యూల్ గురించి వివరిస్తూ.. జూన్ 22, 23 తేదీల్లో తాను అధికారిక పర్యటన నిమిత్తం ఢిల్లీలో ఉంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆ సమయంలోనే కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేసే బాధ్యతను కిషన్ రెడ్డి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ ప్రతిపాదిత సమావేశంలో తాను ఉట్టి చేతులతో రావడం లేదని, అత్యంత కీలకమైన పత్రాలను తీసుకురానున్నట్లు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్ మెట్రో టేకోవర్‌కు సంబంధించిన సమగ్ర పత్రాలు, ఐఆర్‌ఎఫ్‌సి (×=ఖీజ)తో కుదుర్చుకోనున్న రుణ ఒప్పందాల వివరాలు, అలాగే అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మెట్రో తదుపరి దశ ప్రతిపాదనల ప్రతులను కూడా తన వెంట తీసుకువస్తానని సీఎం రేవంత్ రెడ్డి ఈ తాజా లేఖ ద్వారా తెలియజేశారు. కాబట్టి, సానుకూలంగా స్పందించి వెంటనే రైల్వే మంత్రితో సమావేశం ఏర్పాటు చేసి, ఆ సమాచారాన్ని తనకు ముందస్తుగా తెలియజేయాలని కిషన్ రెడ్డిని సీఎం కోరారు. కేంద్రం సానుకూలంగా స్పందిస్తే హైదరాబాద్ ప్రజల రవాణా కష్టాలకు శాశ్వత పరిష్కారం దొరికే అవకాశం ఉంది. ఈ ప్రతిపాదిత సమావేశంలో తాను ఉట్టి చేతులతో రావడం లేదని, అత్యంత కీలకమైన పత్రాలను తీసుకురానున్నట్లు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్ మెట్రో టేకోవర్‌కు సంబంధించిన సమగ్ర పత్రాలు, ఐఆర్‌ఎఫ్‌సి తో కుదుర్చుకోనున్న రుణ ఒప్పందాల వివరాలు, అలాగే అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మెట్రో తదుపరి దశ ప్రతిపాదనల ప్రతులను కూడా తన వెంట తీసుకువస్తానని సీఎం రేవంత్ రెడ్డి ఈ తాజా లేఖ ద్వారా తెలియజేశారు. కాబట్టి, సానుకూలంగా స్పందించి వెంటనే రైల్వే మంత్రితో సమావేశం ఏర్పాటు చేసి, ఆ సమాచారాన్ని తనకు ముందస్తుగా తెలియజేయాలని కిషన్ రెడ్డిని సీఎం కోరారు. కేంద్రం సానుకూలంగా స్పందిస్తే హైదరాబాద్ ప్రజల రవాణా కష్టాలకు శాశ్వత పరిష్కారం దొరికే అవకాశం ఉంది.

## హైడ్రా ద్వారా 600 ఆపరేషన్స్ పూర్తి

### లక్షా పదివేల కోట్ల ఆస్తులు కాపాడాం
### హైడ్రాపై దుష్ప్రచారం తగదు
### మీడియా సమావేశంలో కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్,జూన్20(ప్రజాజ్యోతి): హైడ్రాపై దుష్ప్రచారం జరుగుతోందని.. పనిగట్టుకుని తమను కొందరు బద్నాం చేస్తున్నారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం ఉండాలని, కాని దుష్ప్రచారంతో అడ్డుకోరాదని తెలిపారు. దోపిడీకి గురికాకుండా ఉండాలని ప్రత్యేక తెలంగాణ కోసం ఇక్కడి ప్రజలు కొట్లాడారని తెలిపారు. హైడ్రా ద్వారా లక్షా పదివేల కోట్ల ఆస్తులు కాపాడామని వివరించారు. శనివారం హైదరాబాద్ వేదికగా రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. హైడ్రా ద్వారా 600 ఆపరేషన్స్ పూర్తి చేశామని తెలిపారు. చట్టం అందరికీ ఒకటేనని... హైడ్రా ఎవరికీ పక్షపాతంగా వ్యవహరించదని స్పష్టం చేశారు. హైడ్రా డిజాస్టర్ కోసం కాదని.. ఆస్తుల పరిరక్షణ కోసమేనని తేల్చిచెప్పారు. సోషల్ మీడియాలో తమపై అసత్యాలు



చెబుతున్నారని అన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడటంలో రాష్ట్ర సర్కార్ హైడ్రాకి ఫ్రీడం ఇచ్చిందని రంగనాథ్ వెల్లడించారు. పార్టీలకు అతీతంగా తాము పనులు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. భాగ్యనగరంలో ఫాతిమా కాలేజీ లాగా చాలా స్కూల్స్, కాలేజీలు ఉన్నాయని ప్రస్తావించారు. హైడ్రాకి ఎంఐఎం, కాంగ్రెస్ అందరూ ఒకటేనని తేల్చిచెప్పారు. హైడ్రా ఎప్పుడూ సైలెంట్‌గా ఉండదన్నారు. హైడ్రా రాత్రికి రాత్రి నిర్మాణాలను కూలగొడుతుందనేది తప్పుడు ప్రచారమని తెలిపారు. గుడిసెలు వేసిన చోట మీడియాని తీసుకెళ్లి చూపించామని... అప్పుడు ఉన్నదాని కంటే వంద గుడిసెలు ఎక్కువగా పెరిగాయని.. దాని వెనకాల కొన్ని శక్తులు ఉన్నాయని చెప్పుకొచ్చారు. గుడిసెలు వేసిన చోట జెన్యూన్‌గా ఉన్నాయా? లేదా? పరిశీలించి... డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హైడ్రా రాకపోతే... ఇప్పుడు ఉన్నవి కూడా కనపడకుండా పోయేవని రంగనాథ్ తెలిపారు. ఈ నెల 9వ తేదీన భాగ్యనగరంలో కురిసిన వర్షానికి సిటీ అతలాకుతలం అయిందని అన్నారు. లక్షమందికి మంచి చేయాలంటే కొందరికి చెడు జరుగుతుందని తెలిపారు. హైడ్రా తప్పు ఉంటే తప్పకుండా క్షమాపణ అడుగుతామని చెప్పారు. హైడ్రా చాలా నేర్చుకుందని, చాలా పనులు పూర్తి చేసిందని... తప్పులు జరిగితే.. సరి చేసుకుంటూ ముందుకెళ్తుందని వివరించారు. హైడ్రా సెటిల్‌మెంట్లకు అడ్డాగా కాకుండా.. రాజకీయాలకు అతీతంగా ముందుకు పోతుందని స్పష్టం చేశారు. ప్రజలకు నమ్మకం, విశ్వాసం కలిగేంచే విధంగా హైడ్రా పని చేస్తోందని రంగనాథ్ పేర్కొన్నారు.

## నీట్ అడ్మిట్ కార్డుల్లో లోపాలు

మొదటిపేజీ తరువాయి..

పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఎన్‌టీఏ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. శనివారం సాయంత్రం 4 గంటల్లోపు కొత్త అడ్మిట్ కార్డు జారీ చేస్తామని తమకు హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. సమయం తక్కువగా ఉన్నందున నాగ్‌పూర్‌నే పరీక్షా కేంద్రంగా కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సంఘటనతో తన కొడుకు తీవ్ర ఆందోళనలో ఉన్నట్లు తెలిపారు. ఈ సమస్యపై ఎన్‌టీఏ కూడా స్పందించింది. సాంకేతిక లోపం వల్ల ఇలా జరిగినట్లు పేర్కొంది. సమస్యను పరిష్కరిస్తున్నామని.. కొన్ని గంటల్లోనే ఆ విద్యార్థికి పరీక్షా కేంద్రాన్ని కేటాయిస్తామని స్పష్టంచేసింది. కాగా.. అడ్మిట్ కార్డులో వ్యక్తిగత వివరాలు, పరీక్ష కేంద్రాలు ఇతర ముఖ్యమైన అంశాల్లో ఏమైనా లోపాలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఈసందర్భంగా ఎన్‌టీఏ అభ్యర్థులకు సూచించింది. ప్రశ్నపత్రం లీక్ నేపథ్యంలో రద్దయిన నీట్ ఎంట్రన్స్ పరీక్షను నేడు మరోసారి నిర్వహించనున్న విషయం తెలిసిందే. రీ–నీట్ అడ్మిట్ కార్డు డౌన్‌లోడ్ చేసుకుని చూస్తే జరిగిన పొరపాటు గురించి తెలిసిందని అబ్దుల్లా మొహమ్మద్ తాలిబ్ అనే విద్యార్థి తెలిపాడు. తాను భారత్‌లో ఉంటే తన పరీక్ష కేంద్రం మాత్రం యూఏఈలో ఉన్నట్టు అడ్మిట్ కార్డులో కనిపించిందని అన్నాడు. నాగ్‌పూర్‌లో పరీక్ష కేంద్రం కోసం అతడు దరఖాస్తు చేసినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ విషయం ఎన్‌టీఏ దృష్టికి తీసుకెళ్లగా సాంకేతిక సమస్య కారణంగా ఇలా జరిగిందని సంస్థ తెలిపినట్టు విద్యార్థి తండ్రి తెలిపారు. సమస్యను పరిష్కరిస్తామని, సవరించిన అడ్మిట్ కార్డును జారీ చేస్తామని పేర్కొన్నట్టు చెప్పారు. ఈ మేరకు ఎన్‌టీఏ నుంచి ఈమెయిల్ వచ్చిందని వెల్లడించారు.

## నరహరి లాకర్లలో భారీగా డబ్బులు

మొదటిపేజీ తరువాయి..

గుర్తించారు. నరహరిపై అవినీతి, అక్రమాస్తుల ఆరోపణలు నేపథ్యంలో ఆయనపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ దర్యాప్తును ఏసీబీ అధికారులు ముమ్మరం చేశారు. ఈక్రమంలో నరహరికి సంబంధించిన బ్యాంకు లాకర్లను బద్దలు కొట్టి కీలక ఆధారాలను సేకరించారు. నరహరి కుటుంబ సభ్యులు లాకర్ తాళాలను అందించేందుకు నిరాకరించడంతో న్యాయస్థానం అనుమతి తీసుకుని ఏసీబీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కోర్టు జారీ చేసిన సెర్చ్ వారెంట్ ఆధారంగా బ్యాంకు అధికారుల సమక్షంలో లాకర్లను బద్దలు కొట్టి తనిఖీలు నిర్వహించారు. ఈ పక్రియ మొత్తం నిబంధనల ప్రకారం జరిగింది. ఈ సోదాల సమయంలో లాకర్లలో భారీ మొత్తంలో నగదు, బంగారం ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. లాకర్‌లో రూ.1.50 కోట్ల నగదుతో పాటు సుమారు రెండున్నర కిలోల బంగారం లభించింది. స్వాధీనం చేసుకున్న బంగారం విలువను అధికారులు అంచనా వేస్తున్నారు. లాకర్లలో దొరికిన నగదు, బంగారానికి సంబంధించిన పత్రాలను కూడా ఏసీబీ అధికారులు పరిశీలిస్తున్నారు. అవసరమైతే ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన బ్యాంకు రికార్డులు, పన్ను వివరాలను కూడా పరిశీలించే అవకాశం ఉంది. ఈ పరిణామం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. భారీ మొత్తంలో నగదు, బంగారం బయటపడటంతో ఈ కేసు మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. ఏసీబీ అధికారులు సేకరించిన ఆధారాల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది.

## పీఎం కిసాన్ డబ్బులు విడుదల

మొదటిపేజీ తరువాయి..

రూ. 18,880 కోట్లు నేరుగా జమయ్యాయి. రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్రం అమలు చేస్తున్న పీఎం- కిసాన్నిధులు విడుదలయ్యాయి.

పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లాలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధులను విడుదల చేశారు. 23వ విడత కింద ఒక్కో రైతు ఖాతాలో రూ.2 వేలు చొప్పున జమ అయ్యాయి. దీంతో దేశవ్యాప్తంగా 9.44 కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరింది. కేందప్రభుత్వం 2019లో పీఎం–కిసాన్ పథకాన్ని ప్రారంభించింది. ఏటా మూడు దఫాలుగా రూ.2 వేలు చొప్పున మొత్తంగా రూ.6వేలను రైతుల ఖాతాల్లో వేస్తున్నారు. పీఎం కిసాన్ నిధులు పొందే వారి జాబితాలో మీ పేరుందో లేదో తెలుసుకోవచ్చు. ఇందుకోసం పీఎం కిసాన్ వెబ్‌సైట్‌లోకి వెళ్లిఅందులో 'ఫార్మర్ కార్నర్' సెక్షన్‌లోకి వెళ్లాలి. అందులో లబ్దిదారుల లిస్ట్‌పై క్లిక్ చేస్తే రాష్ట్రం, జిల్లా, బ్లాక్, గ్రామం ఎంచుకుంటే లబ్దిదారుల జాబితా కనిపిస్తుంది. అందులో మీ పేరు ఉందో లేదో తెలుసుకోవచ్చు. ఇ–కేవైసీ చేయని వారికి నిధులు జమ కావు. కాబట్టి అదే పోర్టల్‌లో ఇ–కేవైసీ ఆప్షన్ ఎంచుకుని ఆధార్ నంబర్, ఓటీపీ ద్వారా వెరిఫికేషన్ పూర్తి చేయొచ్చు.

## నగరంలో పలుచోట్ల భారీ వర్షం

మొదటిపేజీ తరువాయి..

రహదారులపైకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

నగరంలోని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఫిలింనగర్, మాదాపూర్, గచ్చిబౌలి, హైటెక్ సిటీ పంజాగుట్ట, బేగంపేట్, ఖైరతాబాద్, అమీర్‌పేట్, కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్, మలక్‌పేట్, టోలిచౌకి వంటి పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. జీహెచ్ఎంసీ సిబ్బంది రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. భారీ వర్షం కారణంగా భాగ్యనగరంలో ట్రాఫిక్ వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయింది. ఐటీ కారిడార్ పరిధిలోని మాదాపూర్, గచ్చిబౌలి, హైటెక్ సిటీ రోడ్లతో పాటు పంజాగుట్ట, అసెంబ్లీ పరిసర ప్రాంతాలు, సికింద్రాబాద్ పరిధిలో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ద్విచక్ర వాహనదారులు వర్షంలో తడుస్తూ తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆఫీసుల నుంచి ఇళ్లకు వెళ్లే ఉద్యోగులు గంటల తరబడి ట్రాఫిక్‌లోనే చిక్కుకు పోయారు. పరిస్థితిని సమీక్షించిన నగర పాలక సంస్థ, ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు పలు సూచనలు చేశారు. త్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని అధికారులు హెచ్చరించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ స్తంభాలు, తెరిచి ఉన్న మ్యాన్‌హోల్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించడానికి మెట్రో రైలు సేవలను వినియోగించుకోవాలని ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు. జీహెచ్ఎంసీ మాన్‌సూన్ ఎమ్జ్గ÷న్సీ టీమ్స్ రోడ్లపై నిలిచిన నీటిని తొలగించేందుకు నిరంతరం శ్రమిస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు.

## ఓట్ల ప్రక్షాళన చేపట్టడమే సర్ ప్రధాన ఉద్దేశ్యం

మొదటిపేజీ తరువాయి..

ఫాం అందజేసే అవకాశం ఉందన్నారు. జులై 31న ఓటర్ల డ్రాఫ్ట్ జాబితా విడుదల చేస్తామని, జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితా విడుదల చేయనున్నట్లు సీఈవో వెల్లడించారు. ఓటరు జాబితాలో ప్రస్తుతం ఎక్కడ ఓటు ఉందో అదే అడ్రస్‌కు ఎన్యూమరేషన్ ఫాం వస్తుందని సీఈవో తెలిపారు. ఆ అడ్రస్‌లో ఓటరు లేకపోతే అతని ఓటు అక్కడ తొలగించబడుతుందన్నారు. ప్రస్తుతం ఉంటున్న అడ్రస్‌తో మళ్లీ ఓటరు ఫాం8తో ఓటును ఎన్‌రోల్‌మెంట్ చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. సర్ ప్రధాన ఉద్దేశం ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేయడమని.. ఓటర్లను తొలగించడం కాదని స్పష్టం చేశారు. 24 ఏళ్లుగా ఇక్కడ ఓటర్ జాబితా ప్రక్షాళన జరగలేదన్నారు. ఈ మధ్య కాలంలో చాలా మంది మృతి చెంది ఉంటారని.. కొందరు వలస వెళ్లి ఉంటారని తెలిపారు. వాటన్నింటినీ సరి చేయడమే సర్ ఉద్దేశమని చెప్పారు. ఇందులో రాజకీయ ప్రేరేపితం ఏమీ ఉందన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

## సోనాల మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని వినతి



**సోనాల, జూన్ 20 (ప్రజాజ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలోని సోనాల మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ (ప్రూా) ఏర్పాటు చేయాలని సామాజిక సేవకుడు, కాంగ్రెస్ నాయకుడు తుల అరుణ్ కుమార్ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి మరియు ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు గారికి, అలాగే తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, రాజ్యసభ సభ్యులు శ్రీ వేమ్ నరేందర్ రెడ్డి గారికి వినతిపత్రం సమర్పించారు. సోనాల మండలం విద్యాపరంగా వెనుకబడిన ప్రాంతమని, ముఖ్యంగా గ్రామీణ, గిరిజన, ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులో లేకపోవడంతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు అత్యవసరమని ఆయన వివరించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు గారు వినతిని సానుకూలంగా పరిశీలించి, సంబంధిత అధికారులకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తుల అరుణ్ కుమార్ మాట్లాడుతూ, సోనాల మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు జరిగితే విద్యార్థులకు నాణ్యమైన ఆంగ్ల మాధ్యమ విద్య, ఆధునిక సౌకర్యాలు, బాలికల విద్యాభివృద్ధి, గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల విద్యా ప్రగతికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఈ ప్రజాహిత కార్యక్రమానికి సానుకూలంగా స్పందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు గారికి, రాజ్యసభ సభ్యులు మరియు ప్రభుత్వ సలహాదారు శ్రీ వేమ్ నరేందర్ రెడ్డి గారికి, అలాగే సంబంధిత అధికారులకు తుల అరుణ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## వరల్డ్ విజన్ చేయూత




**లక్ష్మణ చాంద, జూన్ 20 (ప్రజా జ్యోతి) :** వరల్డ్ విజన్ ఇండియా ఆధ్వర్యంలో చామనపల్లి గ్రామ పాఠశాల విద్యార్థులకు శనివారం రోజున కార్పెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వరల్డ్ విజన్ మేనేజర్ బ్రహ్మన్న మాట్లాడుతూ వరల్డ్ విజన్ ద్వారా పేద పిల్లలకు ప్రోత్సాహ కంగా ఒక బహుమతిని అందిస్తున్నామని, అందులో భాగంగానే ఈరోజు వారు చక్కగా చదువుకోవడానికి 90 మంది విద్యార్థులకు కార్పెట్లను అందిస్తున్నట్లు తెలిపారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులు చదివించాలని తద్వారా వారి యొక్క మానసిక, శారీరక వికాసాభివృద్ధికి తోడ్పడాలని, తల్లిదండ్రులు పిల్లల కోసం ప్రతిరోజు కొంత సమయాన్ని వెచ్చించి వారి అభ్యున్నతికి కృషి చేయాలని, వారి ఆరోగ్య విషయంలో తగిన శ్రద్ధ వహించి పౌష్టిక ఆహారాన్ని పిల్లలకు అందజేయాలని తెలియజేశారు. పిల్లలను బాల కార్మికులుగా ఉంచరాదని, వారిని చక్కగా చదివించాలని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్, లక్ష్మి సుదర్శన్ మాట్లాడుతూ వరల్డ్ విజన్ పిల్లల అభ్యున్నతికి కృషి చేస్తుందని ఇటువంటి మంచి కార్యక్రమాలను ముందు ముందు కొనసాగించి అనేక మందికి సహాయ పడాలని కోరారు. స్థానిక ఎస్సై శ్రావణి మాట్లాడుతూ వరల్డ్ వి జ న్ పిల్లల అభివృద్ధిలో అనేక కార్యక్రమాలు చేస్తున్నదని, పిల్లలను లైంగిక దాడుల నుంచి కాపాడుకోవాలని, ఎటువంటి డ్రగ్స్ బారిన పడకుండా జాగ్రత్తగా చూసుకోవాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఒకవేళ ఎవరైనా తమ పిల్లలకు డ్రగ్స్ ని విభజనట్లయితే తమకు రిపోర్ట్ చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ వారి పిల్లలను పనిలో పెట్టరాదని, 18 సంవత్సరముల వరకు వారిని చదివించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగారెడ్డి, వార్డు సభ్యులు, పాఠశాల హెచ్ఎం పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలమంతా ఒక్కటే చిచ్చు పెడితే ఊరుకునేది లేదు



**జన్నారం, జూన్ 21 (ప్రజాజ్యోతి) :** ఆదివాసీలమంతా ఒక్కటేనని మా మధ్య చిచ్చు పెట్టి గొడవలు సృష్టించాలని చూస్తే ఊరుకునేదే లేదని తుడుందెబ్బ మండల అధ్యక్షుడు రాయసిడం కాళీ, ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు కోవ విజయ్ లు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివాసి సంఘాలు ఐక్యంగా ఉండి పోరాటం చేస్తున్నాయని, ఆదివాసి సంఘాలు కుల పెద్దల మధ్య చిచ్చులు పెట్టి గొడవలు సృష్టించాలని చూస్తున్నారని, అలాంటివి చేయాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. జన్నారం శివారులో ఉన్న ఆదివాసి మహిళకు చెందిన భూమిని రెవెన్యూ అధికారులు తిరిగి ఇవ్వాలని లేకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు ఈ సమావేశంలో రాజ గోండ్ సేవాసమితి అధ్యక్షుడు హనుమంతరావు, నాయకులు మనోజ్, ధర్ము పటేల్, పెంద్రం రాజేష్, చిన్ను, గంగు, జంగు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఏటీసీ సెంటర్లు యువత భవిష్యత్తును తీర్చిదిద్దే వేదికలు



**జన్నారం, జూన్ 20 (ప్రజాజ్యోతి) :** అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ) లు నేటి యువత భవిష్యత్తును తీర్చిదిద్దే వేదికలని ఎంఈఓ రాజేందర్ ఐటిఐ ప్రిన్సిపల్ వై రమేష్‌లు అన్నారు. ఐటిఐ ఎటిసి కళాశాలకు సంబంధించిన ప్రచార గోడప్రతులను శనివారం రోజున ఎంఈఓ రాజేందర్, ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ వై రమేష్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ప్రపంచంలో సంప్రదాయ డిగ్రీలు కాకుండా పరిశ్రమలు కోరుకునే నైపుణ్యాలు నేటి యువతకు అవసరమని, పరిశ్రమలకు అవసరమైన విద్యా వ్యవస్థను, ఉద్యోగ మార్కెట్ పెంపొందించే దిశగా, యువతకు విద్యా, శిక్షణ, ఉపాధి, నైపుణ్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఏటీసీలోని పలు కోర్సులలో అడ్మిషన్లు పొందేందుకు ఈనెల 30వ తేదీ వరకు గడువు ఉందని, కావున ఆసక్తి ఉన్న అర్హులైన యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యున్నత వైద్యం అందించేలా చర్యలు









**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 20, (ప్రజాజ్యోతి) :** జిల్లాలోని పేద ప్రజలందరికీ మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. శనివారం ఆయన నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఆన్‌లైన్ విధానంలో జరుగుతున్న ఓపీ సేవల నమోదు ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ సగటున నమోదవుతున్న ఓపీ వివరాలతో పాటు, ఏ విభాగాలకు చెందిన చికిత్సల కోసం ఎక్కువ మంది రోగులు వస్తున్నారో ఆరా తీశారు. అనంతరం ఆసుపత్రిలోని ప్రతి విభాగాన్ని సందర్శించి, రోగులకు అవసరమైన వైద్య సేవలు సకాలంలో అందించాలని, అవసరమైన వారికి తక్షణమే రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. రోగుల సౌకర్యార్థం వివిధ విభాగాలను సూచించే సైన్ బోర్డులను ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వైద్య సేవలందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఆసుపత్రికి సంబంధించిన రికార్డులను పరిశీలించిన కలెక్టర్, ప్రతి రికార్డును పకడ్బందీగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి ప్రాంగణాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. నూతనంగా నిర్మించిన క్రిటికల్ కేర్ విభాగాన్ని పరిశీలించిన ఆయన, ఇంకా పూర్తి కావాల్సిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ శారద, వైద్య శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యోగ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదు, అది శరీరం, మనస్సు, ఆత్మను సమతుల్యం చేసే గొప్ప జీవన విధానం

**- నిత్యం యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం - రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు**





**మంచిర్యాల, 20, జూన్ (ప్రజాజ్యోతి) :** యోగ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదని, అది శరీరం, మనస్సు, ఆత్మను సమతుల్యం చేసే గొప్ప జీవన విధానం అని నిత్యం యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం అని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి అన్నారు .12 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వన్ డే కౌంట్‌డౌన్ కార్యక్రమంలో భాగంగా "ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగ" అనే నినాదంతో శనివారం ఉదయం మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తాలో బీజేపీ ఆధ్వర్యంలో సామూహిక యోగా కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, "నేటి వేగవంతమైన జీవితంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే యోగ సాధన చాలా అవసరం అన్నారు . ప్రతి రోజూ కొంత సమయం యోగకు కేటాయించడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని, యువత నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలి. నిత్యం యోగ సాధన చేస్తే ఆరోగ్యంగా, ఆనందంగా జీవించవచ్చు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గాజుల ముఖేష్ గౌడ్, కార్పొరేటర్ కస్తూరి నాగరాజు, బోట్ల సత్యం, మొటపలుకుల తిరుపతి, ఆకుల అశోక్ వర్ధన్, డేగ బాపు, బియ్యాల సతీష్ రావు, కర్రె లచ్చన్న, గాజుల ప్రభాకర్, నల్ల రవి తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో యోగా గురువులు, యోగా సాధకులు, ప్రముఖులు, యువత, మహిళలు పాల్గొన్నారు.

## నీట్ రీ-పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**




**మంచిర్యాల, 20, జూన్ (ప్రజాజ్యోతి) :** నీట్ రీ-పరీక్ష నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జిల్లాలో పరీక్షల నిర్వహణ సమయంలో శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా భారతీయ నాగరిక భద్రతా సంహిత (బీఎన్ఎస్ఎస్) సెక్షన్ 163 (పూర్వపు సెక్షన్ 144) ప్రకారం నిషేధాజ్ఞలను అమలు చేస్తూ రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు 21, జూన్, 2026 ఆదివారం ఉదయం 6.00 గంటల నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు అమలులో ఉంటాయని ఆయన తెలిపారు. ఈ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించిన పక్షంలో సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మంచిర్యాల జోన్ పరిధిలో మొత్తం ఐదు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలు ఉన్నాయని తెలిపారు . ఈ కేంద్రాల్లో ఆదివారం మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదని స్పష్టం చేశారు. అలాగే సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు నిర్వహించడాన్ని పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాలకు 500 మీటర్ల పరిధిలో ఉన్న అన్ని జిరాక్స్ కేంద్రాలను జూన్ 21 ఉదయం 6.00 గంటల నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు తప్పనిసరిగా మూసివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేందుకు ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగానే ఈ నిషేధాజ్ఞలను అమలు చేస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరించారు.

## యోగతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుంది

**- తహసీల్దార్ పి.హనుమంతరావు**

**మంచిర్యాల, 20, జూన్ (ప్రజాజ్యోతి) :** యోగతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని తహసీల్దార్ పి.హనుమంతరావు అన్నారు. 12వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 51వ డివిజన్ లక్ష్మీనగర్ కాలనీలోని కిడ్జీ స్కూల్ ఆవరణలో యోగ అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీ ల్దార్ పి.హనుమంతరావు మాట్లాడుతూ, యోగ సాధన ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, అనేక రకాల వ్యాధులను నివారించుకోవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ యోగ పట్ల ఆసక్తి పెంచుకుని దానిని నిత్య జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. యోగతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు జీవనశైలి సంబంధిత వ్యాధులను కూడా నియంత్రించుకోవచ్చని తెలిపారు. మహిళలు, పురుషులు అందరూ క్రమం తప్పకుండా యోగ సాధన చేయాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డ్రీమ్ యోగ ఫిట్‌నెస్ సెంటర్ మాస్టర్ ఎం. శంకర్, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజ్జెల్లి వెంకటయ్య, యోగ అభ్యాసకులు రాజు, వి.శ్రీనివాస్, కుమార్ స్వామి, మహిళా యోగ అభ్యాసకులు తదితరులు పాల్గొన్నారు.



## యోగా భారత దేశ సనాతన సాంస్కృతిక వారసత్వ సంపద

**- సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) అండ్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.వెంకన్న జాదవ్**



**మంచిర్యాల, 20, జూన్ (ప్రజాజ్యోతి) :** యోగా భారతదేశ సనాతన సాంస్కృతిక వారసత్వ సంపద అని, మన శరీరాన్ని, మనసును, ఆత్మను ఏకం చేసే ఏకైక సాధనమని సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) అండ్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న జాదవ్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర బొగ్గు, గనుల శాఖామంత్రి జి. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన "వన్ డే కౌంట్‌డౌన్" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని, మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక చైతన్యం, సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే జీవన విధానమని అన్నారు. నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని పిలుపునిచ్చారు.

## పేదవాడి సొంతింటి కల కాంగ్రెస్ తోనే సాధ్యం

**ఏలేటి రాజశేఖర్ రెడ్డి**



**నేరడిగొండ, జూన్ 20 (ప్రజాజ్యోతి) :** మండలంలోని మాత్లొద్ది గ్రామంలో శనివారం నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమానికి కాంగ్రెస్ ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి నేరడిగొండ మండల కన్వీనర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఆడే వసంత, నాయకులు జాదవ్ వసంత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి పేద వాడి సొంతింటి కల కేవలం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే సాధ్యమైందని, ఇందిరమ్మ ఇళ్ల రూపంలో ఆ కల నెరవేరిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రతి పల్లె అభివృద్ధి చెందుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**లక్ష్మణ చాంద, జూన్ 20 (ప్రజా జ్యోతి) :** బాబాపూర్ గ్రామానికి చెందిన రాములు గత కొన్ని నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి అనారోగ్యంతో బాధపడుతున్న సందర్భంగా వడ్యాల్ ఉన్నత పాఠశాలలో ఆయనతో పాటు పదవ తరగతి వరకు చదువుకున్న 1998 బ్యాచ్ తోటి మిత్రులు శనివారం రోజున 14,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆయనకు అందజేసి ఉదారత చాటుకున్నారు. కార్యక్రమంలో గోవర్ధన్, నరేందర్, రవి, శేఖర్ పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ



**లక్ష్మణ చాంద, జూన్ 20 (ప్రజా జ్యోతి) :** లక్ష్మణ చాంద మండల కేంద్రంలో గల స్థానిక ప్రభుత్వ పాఠశాలలో శనివారం రోజున విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నిర్మల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అందించిన పాఠ్య పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రభుత్వం విద్యార్థుల అభివృద్ధి కోసం ఉచిత పాఠ్య పుస్తకాలు యూనిఫాంలు, ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, తదితర సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజు నాయక్ వీడిసి సభ్యులు మల్లేష్, బిక్కునూరి రాజు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కిరిడిలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలి

**- ఎస్ఈ శరత్‌చంద్రకు గ్రామస్థుల వినతి**
**- సాయంత్రానికే ఏర్పాటు చేస్తామని హామీ**



**ఆసిఫాబాద్ జూన్ 20 ప్రజాజ్యోతి :** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం కిరిడి గ్రామం రామమందిర్ వాడలో ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయి ఐదు రోజులుగా విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని, వెంటనే కొత్తది మంజూరు చేయాలని గ్రామస్థులు వాంకిడి విద్యుత్ శాఖ ఎస్ఈ శరత్‌చంద్రను కోరారు. కరెంటు లేక చీకట్లో చిన్నారులు, వృద్ధులు విషపురుగులతో అవస్థలు పడుతున్నారని వాపోయారు. వినతిని స్వీకరించిన ఎస్ఈ శరత్‌చంద్ర సాయంత్రంలోగా నూతన ట్రాన్స్‌ఫార్మర్ అమర్చి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వడ్రంగి సాగర్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, లక్ష్మణ్, కొండు, బుద్ధజి, మరోతి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ బుద్ధిస్టుల లెక్కలు తేల్చండి

**- కులగణన డేటా విడుదల చేయాలి: బుద్ధిస్ట్ సంఘం**
**- ఓసీల లెక్క చెప్పి ఎస్సీల లెక్క దాస్తారా?**



**ఆసిఫాబాద్ జూన్ 20 ప్రజాజ్యోతి :** తెలంగాణలో 2024లో జరిగిన కులగణనలో బుద్ధిస్టులుగా నమోదైన ఎస్సీల డేటాను వెంటనే విడుదల చేయాలని కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా బుద్ధిస్ట్ సంఘం డిమాండ్ చేసింది. వాంకిడిలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు డా. అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ, ఓసీ బుద్ధిస్టుల డేటా విడుదల చేసిన ప్రభుత్వం ఎస్సీ బుద్ధిస్టుల డేటాను తొక్కిపెడుతోందని మండిపడ్డారు. రాష్ట్రంలో కేవలం 8,875 మంది మాత్రమే బౌద్ధులు ఉన్నారని ప్రకటించడం హాస్యాస్పదమన్నారు. ఎస్సీ బుద్ధిస్టుల వాస్తవ సంఖ్య దాచిపెట్టి ప్రభుత్వం అన్యాయం చేస్తోందని ఆరోపించారు.

## హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలం: బీఆర్ఎస్ నేతలు

వనపర్తి, జూన్ 20 (ప్రజాజ్యోతి):
ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. శనివారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, పార్టీ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మాజీ ఎంపీపీ కృష్ణా నాయక్ మాట్లాడారు. రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ, యూరియా సరఫరా వంటి అంశాల్లో ప్రభుత్వం రైతులను నిరాశపరిచిందని వారు



ఆరోపించారు. నాలుగు విడతల రైతు భరోసా బకాయిలు చెల్లించకుండా రైతులను మోసం చేసిందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ప్రభుత్వం విఫలమైందని, తడిసిన ధాన్యం కొనుగోలు విషయంలో ప్రజాప్రతినిధులు స్పందించలేదని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు అవసరమైన నిధులు కేటాయించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సాగునీటి ప్రాజెక్టులు, రైతు బంధు, కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు అండగా నిలిచామని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలు, 11 డిక్లరేషన్లు, మహిళలకు ఆర్థిక సహాయం, నిరుద్యోగులకు ఉద్యోగాలు, రైతు సంక్షేమ పథకాలు తదితర హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజా ఉద్యమాలు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బోలెమోని లక్ష్మయ్య, నందిమల్ల అశోక్, గంధం పరంజ్యోతి, రాళ్ల కృష్ణయ్య, కె. మాణిక్యం, రఘువర్ధన్ రెడ్డి, వేణుగోపాల్, గులాం ఖాదర్ ఖాన్, నాగన్న యాదవ్, వెంకట్ సాగర్, సూర్యవంశం గిరి, చిట్యాల రాము, జోహెబ్ హుస్సేన్, నీలస్వామి, ఎర్ర శ్రీనివాసులు, బొబ్బిలి ప్రేమ్ కుమార్, చంద్రశేఖర్, లక్ష్మీ కాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవ లక్ష్యాలను ప్రజల్లో విస్తృతంగా చాటాలి

### - అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

వనపర్తి ప్రతినిధి, జూన్ 20 (ప్రజాజ్యోతి):
రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన "వన మహోత్సవం" కార్యక్రమ లక్ష్యాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తూ, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా చర్యలు తీసుకోవా



లని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ సూచించారు. శనివారం కొత్తకోట మండలంలోని ఖానాయపల్లి, అమడబాకుల గ్రామపంచాయతీలలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయా గ్రామాల్లోని పాఠశాలలు, నర్సరీలను సందర్శించి రికార్డులు, హాజరు పట్టికలను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించి వారి విద్యాభ్యాసం, పాఠశాల పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు శాతాన్ని మరింత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నర్సరీల్లో పెంచుతున్న మొక్కల సంరక్షణ, నిర్వహణపై వివరాలు తెలుసుకుని, నాణ్యమైన మొక్కలను పెంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వన మహోత్సవం లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ ఉమాదేవి, ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది

## సమస్యల పరిష్కారానికి ఉద్యమమే శరణ్యం

### -తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 20 (ప్రజా జ్యోతి):
తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ అభియాన్ కార్యక్రమాన్ని మక్తల్ మండలం ఉప్పర్ పల్లి, లింగంపల్లి,మాద్వార్,సంగంబండ, చందాపూర్ కాట్రేవ్ పల్లి,కర్ని, చిట్యాల, ముస్లాయిపల్లి, దాదాన్ పల్లి గ్రామాల పాఠశాలలో ప్రారంభించడం జరిగింది.
ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పెండింగ్లో



ఉన్నాయని వాటి పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపడం లేదని అన్నారు. ఉపాధ్యా సమస్యల పరిష్కారానికి తపస్ ఉద్యమ కార్యాచరణ సిద్ధం చేసిందని తెలిపారు. అందుకు ఉపాధ్యాయులంతా ఉద్యమానికి తోడుగా నిలవాలని కోరారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంతోపాటు ప్రభుత్వ బడుల పటిష్టత కోసం కృషి చేస్తూ బాధ్యతగల జాతీయ భావాలు గల యువతను సిద్ధం చేయడమే తపస్ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగార్జున, గౌరవ అధ్యక్షులు నర్సిరెడ్డి,జిల్లా కార్యదర్శి వెంకట్ రాములు, మండల అధ్యక్షులు నరసింహ, ప్రధాన కార్యదర్శి రాకేష్, సహా కార్యదర్శి రాజంజనేయులు కోశాధికారి అనిల్ రెడ్డి, ఉపాధ్యక్షులు రామంజ నేయులు,కాంప్లెక్స్ కన్వీనర్ లు ప్రవర్ధన్ రెడ్డి,రవీందర్ రెడ్డి, జగదీశ్,శివరాజ్,వెంకటేష్ కనకాద్రి, రాములు,కమలాకర్,మాధవి, పావని, నీలిమ,అనురాధ,అనిత, జ్యోతి,మౌనిక, షహీన్ ఫాతిమా, వరలక్ష్మి ,కల్పన,రమ్య, ప్రతిభ, రమేష్, శివకుమార్,పూజిత, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు..

# పచ్చదనమే భావితరాలకు వరం

- జిల్లాలో ఘనంగా ప్రారంభమైన వన మహోత్సవం కార్యక్రమం
- రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు

నాగర్ కర్నూల్ జూన్ 20( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) నాగర్‌కర్నూల్ జిల్లాలో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ పట్టణంలోని ఇందిరా మహిళ శక్తి భవన సమీపంలో గల ప్రభుత్వ స్థలంలో మన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కలను నాటిన రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి , అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మొక్కలు నాటారు.జిల్లా అటవీశాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ..., పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, భూగర్భ జలాల క్షీణత వంటి సమస్యలను ఎదుర్కోవాలంటే విస్తృత స్థాయిలో వృక్షారోపణ చేపట్టడం అత్యంత అవసరమని అన్నారు. మొక్కలు మన జీవితానికి ఆధారం అని, అవి ఆక్సిజన్‌ను అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పచ్చదనాన్ని పెంపొందించేందుకు అనేక



కార్యక్రమాలు చేపడుతోందని, వాటిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలిపారు. మొక్కలు నాటడం ఒక మంచి కార్యక్రమమే అయినప్పటికీ, వాటిని సంరక్షించి పెద్ద చెట్లుగా పెంచినప్పుడే ఆ కార్యక్రమానికి నిజమైన ఫలితం దక్కుతుందని అన్నారు. ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి దానిని తన కుటుంబ సభ్యుడిలా సంరక్షించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే పచ్చదనం పెంపులో ఆదర్శంగా నిలిచిందని, ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల ఫలితంగా అటవీ విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని తెలిపారు. భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అందించాలంటే చెట్ల పెంపకాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ, ప్రకృతి సంపదను పరిరక్షించడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ,



జిల్లాలో పచ్చదనం పెంపు కోసం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలిపారు. మొక్కల పెంపకం ద్వారా పర్యావరణ సమతుల్యతతో పాటు గ్రామాలు, పట్టణాల సౌందర్యం కూడా పెరుగుతుందని తెలిపారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ,. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద, కార్యాలయాల వద్ద మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ, నాగర్ కర్నూల్ జిల్లాలో ఈ సంవత్సరం మన మహోత్సవ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా 35 లక్షల మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ వారికి కేటాయించిన మొక్కల లక్ష్యాలను చేరుకోవాలని పచ్చదనం, పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు, జిల్లాలో వృక్షారోపణ లక్ష్యాలను విజయవంతంగా పూర్తి చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వనమహోత్సవపు కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, అదనపు కలెక్టర్ అమరేందర్, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, వివిధ శాఖల అధికారులు తదితరులు అధికారులు, పాల్గొన్నారు.

## నీట్-2026కు మహబూబ్‌నగర్ సిద్ధం

-13 కేంద్రాల్లో 4,291 మంది విద్యార్థులు హాజరు
– ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం

మహబూబ్‌నగర్, జూన్ 20 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జూన్ 21న నిర్వహించనున్న నీట్-2026 ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ దరావత్ జానకితో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని 13 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 4,291 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునేందుకు ఆర్టీసీ ఆధ్వర్యంలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు కలెక్టర్ వెల్లడించారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. విద్యాశాఖ, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయంతో పనిచేసి పరీక్షల సజావు



నిర్వహణకు చర్యలు చేపట్టాలని సూచించారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే ప్రవేశం ఉంటుందని, ఆ తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని స్పష్టం చేశారు. అభ్యర్థులు తప్పనిసరిగా అడ్మిట్ కార్డు, చెల్లుబాటు అయ్యే ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డు వెంట తీసుకురావాలని సూచించారు. ఎన్‌టీఏ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న అడ్మిట్ కార్డులో నిర్దేశించిన చోట పాస్‌పోర్ట్ సైజు ఫోటో అతికించి తీసుకురావాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు కనీసం రెండు గంటల ముందుగానే చేరుకోవాలని, ఒక రోజు ముందే పరీక్షా కేంద్రం లోకేషన్‌ను పరిశీలించుకోవాలని సూచించారు. అభ్యర్థులు సాధారణ దుస్తుల్లో రావాలని, ఆభరణాలు, మెటల్ వస్తువులు ధరించరాదని తెలిపారు.
పరీక్షా కేంద్రాల్లో బయోమెట్రిక్ హాజరు నమోదు, ఫేస్ వెరిఫికేషన్, ఫ్రిస్కింగ్ వంటి భద్రతా తనిఖీలు తప్పనిసరిగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. మొబైల్ ఫోన్లు, స్మార్ట్‌వాచ్‌లు, బ్లూటూత్ పరికరాలు, ఇతర ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు, పుస్తకాలు, నోట్స్, స్టడీ మెటీరియల్ వంటి నిషేధిత వస్తువులను తీసుకురావద్దని హెచ్చరించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లు, బుక్ స్టాళ్లు పరీక్ష సమయాల్లో మూసివేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రశాంత వాతావరణంలో పరీక్ష నిర్వహణకు అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.
దివ్యాంగుల కేటగిరీకి చెందిన అభ్యర్థులు, ఎన్‌టీఏ నిబంధనల ప్రకారం స్క్రైబ్ సౌకర్యం పొందే వారికి అదనంగా ఒక గంట సమయం కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ
సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, డీఆర్వో ఏ. నిర్మల, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్, నోడల్ అధికారి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్టీమ్ రైస్ నాణ్యతపై సంతృప్తి

- పాఠశాలలు, వసతి గృహాలు, రేషన్ దుకాణాల్లో రాష్ట్ర పౌర సరఫరాల అధికారుల ఆకస్మిక తనిఖీలు

మహబూబ్‌నగర్, జూన్ 20 ( ప్రజా జ్యోతి బ్యూరో )
రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్ ఆదేశాల మేరకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ అధికారుల



బృందం శనివారం మహబూబ్‌నగర్ పట్టణం, దేవరకద్ర మండల పరిధిలోని పాఠశాలలు, వసతి గృహాలు, రేషన్ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ జనరల్ మేనేజర్ (అడ్మినిస్ట్రేషన్) ఈ. భాస్కర్ రావు, టెక్నికల్ అసిస్టెంట్ రహ్మాన్, సంతోష్, ఈటీఎఫ్ సిబ్బందితో కూడిన బృందం జిల్లా మేనేజర్ ఎ. రవి నాయక్, డిప్యూటీ తహసీల్దార్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రాజీవ్ రెడ్డి, దేవరకద్ర ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌చార్జ్, డిప్యూటీ తహసీల్దార్ ఇమ్తియాజుద్దీన్‌లతో కలిసి తనిఖీలు చేపట్టింది. మహబూబ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బీసీ బాలికల కళాశాల వసతి గృహం, రేషన్ షాప్ నెం.13తో పాటు దేవరకద్ర మండలంలోని కేజీబీవీ పాఠశాల, అమ్మాపూర్ గ్రామంలోని రేషన్ షాప్ నెం.9లను పరిశీలించారు. ఈ సందర్భంగా సరఫరా అవుతున్న బియ్యం నాణ్యతను పరీక్షించేందుకు నమూనాలను సేకరించారు. తనిఖీ బృందం విద్యార్థులు, లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకుంది. ప్రభుత్వం సరఫరా చేస్తున్న స్టీమ్ రైస్ నాణ్యత పట్ల విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు అధికారులు తెలిపారు. స్టీమ్ రైస్ వండటానికి అనుకూలంగా ఉండటంతో పాటు రుచికరంగా ఉండి వృథా కాకుండా వినియోగించగలుగుతున్నామని విద్యార్థులు పేర్కొన్నారు. ప్రస్తుతం సరఫరా చేస్తున్న స్టీమ్ రైస్‌ను కొనసాగించాలని వారు కోరినట్లు అధికారులు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు, వసతి గృహాలకు నాణ్యమైన స్టీమ్ రైస్‌ను అందిస్తున్నందుకు విద్యార్థులు,
లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.
సరఫరా అవుతున్న బియ్యం నాణ్యతపై లబ్ధిదారుల నుంచి సానుకూల స్పందన లభించినట్లు తనిఖీ బృందం పేర్కొంది.

## విద్యార్థుల ప్రోత్సాహానికి అంతర్జాతీయ గుర్తింపు

వనపర్తి, జూన్ 20 (ప్రజాజ్యోతి):
అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ డాక్టర్ సతీష్ యాదవ్ మరో ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. తమిళనాడు రాష్ట్రంలోని ఊటీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ప్రదానం చేశారనీ శనివారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, ర్యాంకర్లను సన్మానిస్తూ ప్రోత్సహించడం, తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు సహాయం అందించడం వంటి సేవలను గుర్తించి ఇంటర్నేషనల్ పీస్ కౌన్సిల్



ఆర్గనైజేషన్ (యూఎన్ఐపీసీ) ఈ అవార్డుకు ఎంపిక చేసిందనీ తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఇప్పటికే గౌరవ డాక్టరేట్ అందుకున్న డాక్టర్ సతీష్ యాదవ్‌కు ఈ అవార్డు లభించడం పట్ల వనపర్తి ప్రజలు, మిత్రులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తనకు సహకరించిన వనపర్తి ప్రజలకు, మిత్రులకు, పత్రికా మీడియా ప్రతినిధులకు సతీష్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ప్రభు రంగరాజన్, డాక్టర్ జార్జ్ పీటర్, డాక్టర్ కిమ్, యూఎన్ఐపీసీ సంస్థ కోఆర్డినేటర్లు, ఉమ్మడి పాలమూరు జిల్లా మాజీ రిజిస్ట్రార్ డాక్టర్ మల్లారెడ్డి, ఉబ్బలి విశ్వనాథం తదితరులు హాజరయ్యారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

కొల్లాపూర్ జూన్ 20 ప్రజా జ్యోతి
కొల్లాపూర్ నియోజక వర్గం కోడేరు మండలం రాజాపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన తప్పెట చిన్నయ్య ఎటువల్లా అనారోగ్యంతో మృతి



చెందగా, ఆయన కుటుంబానికి గ్రామ యువకులు ఆర్థిక సహాయం అందించాలనే ఆలోచనతో అమౌంటు 29వేల రూపాయలు ఆర్థిక సహాయం బాధితులు కుటుంబానికి అందజేశారు. గ్రామ యువకులు అసోసియేషన్ అధ్యక్షుడు గుర్రం గడ్డ రాజు మబ్బు రాము స్వేరో పల్లె బొక్కలయ్యా మిద్దె నరసింహ అందరూ యువకులు కలిసి బాధిత కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయంగా అందజేశారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య,మెరుగైన సౌకర్యాలు అందించాలి:అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు

గద్వాల జూన్ 20(ప్రజా జ్యోతి ప్రతినిధి):
ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న అన్ని సౌకర్యాలతో పాటు వారికి సులభంగా అర్థమయ్యే విధంగా విద్యాబోధన చేయాలని అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు అన్నారు.శనివారం మల్దకల్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను ఆయన ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు,వసతి గృహాల్లో కల్పిస్తున్న సౌకర్యాలను ప్రజలకు వివరించి విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలని సూచించారు.పాఠశాలల్లో ప్రతిరోజూ పారిశుధ్య కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని,వసతి గృహాల్లో మెనూ ప్రకారం నాణ్యమైన,పోషకాహారం అందించాలని ఆదేశించారు.విద్యార్థుల ఆరోగ్యం, భద్రత,తాగునీటి సదుపాయం,పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు.విద్యార్థుల హాజరు,వారి విద్యా సామర్థ్యాలను నిరంతరం పర్యవేక్షిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని



సూచించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యత,పరిశుభ్రత,విద్యా ప్రమాణాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## రాజీ మార్గంలో కేసుల పరిష్కారమే ఉత్తమం:న్యాయమూర్తి రవికుమార్

గద్వాల జూన్ 20(ప్రజా జ్యోతి ప్రతినిధి):
ఏళ్ల తరబడి పరిష్కారం కాకుండా వివిధ రకాల కేసుల్లో ఇబ్బందులు పడుతున్న కక్షిదారులకు రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవడమే ఉత్తమ మార్గమని మొదటి అదనపు జిల్లా,సెషన్స్ న్యాయమూర్తి రవికుమార్ పేర్కొన్నారు.శనివారం గద్వాల కోర్టు ఆవరణలో హైకోర్టు, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కోర్టుల్లో సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్న కేసులను పరస్పర రాజీ ద్వారా త్వరితగతిన పరిష్కరించేందుకు లోక్ అదాలత్ సమర్థవంతమైన వేదికగా పనిచేస్తోందన్నారు.లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు సమయం,ధనం,శ్రమను ఆదా చేసుకోవడంతో పాటు దీర్ఘకాలిక న్యాయ వివాదాలకు ముగింపు పలికి ప్రశాంతమైన జీవితాన్ని గడపగలుగుతారని తెలిపారు.పాత కేసులు పరిష్కారం కావడం వల్ల న్యాయ వ్యవస్థపై ప్రజల విశ్వాసం మరింత బలపడుతుందని పేర్కొన్నారు.అనేక సంవత్సరాలుగా వివిధ కారణాలతో విచారణలో ఉన్న కేసులు కూడా లోక్ అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం పొందుతున్నాయని చెప్పారు.ముఖ్యంగా మోటారు ప్రమాద పరిహార కేసులు,బ్యాంకు రుణాల వసూళ్ల కేసులు,చెక్కు బౌన్స్ కేసులు,కుటుంబ వివాదాలు తదితర కేసులకు సంబంధించిన జిల్లా వ్యాప్తంగా మొత్తం 7,046 కేసులను పరిష్కరించినట్లు వివరించారు.భవిష్యత్తులో కూడా రాజీకి అవకాశం ఉన్న కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునే అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి,ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి నాగరాజు,మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి వెంకటేష్ దుర్వా,అడ్వకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నరసింహులు, న్యాయవాదుల



బృందం,సీఐలు,ఎస్సైలు,పోలీసు మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై నిర్లక్ష్యం వద్దు

- ఎస్సీ, ఎస్టీల సమస్యలను పరిష్కరించాలి
- కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జూన్ 20, (ప్రజా జ్యోతి):** ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూసమస్యలు, అట్రాసిటీ కేసులు, సంక్షేమ పథకాల అమలు, రోస్టర్ విధానం, బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీ తదితర అంశాలపై తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయితో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయా అంశాల పురోగతిని పరిశీలించారు.

ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించకుండా సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. అట్రాసిటీ కేసుల విచారణ, భూవివాదాల పరిష్కారంలో చట్టపరమైన నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా చర్యలు చేపట్టాలని, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో డీసీపీ ధార కవిత, అదనపు కలెక్టర్ రవి, పోలీసు అధికారులు, వివిధ శాఖల అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు వార్డు సభ్యులు ఆదర్శం

- ఎంపీడీవో కూచన ప్రకాశ్
- రాయపర్తి మండల పరిషత్ శిక్షణా కార్యక్రమంలో వినూత్న చొరవ ఇంటి నుండి స్టీల్ ప్లేట్లు తెచ్చుకుని భోజనం చేసిన మహిళా ప్రతినిధులకు సత్కారం




**రాయపర్తి, జూన్ 20 ప్రజా జ్యోతి :** ప్రజల అలవాట్లలో మార్పు తీసుకువచ్చి, పర్యావరణాన్ని రక్షించడంలో ప్రజాప్రతినిధులు ముందుండాలని రాయపర్తి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కూచన ప్రకాశ్ పిలుపునిచ్చారు. శనివారంరాయపర్తి మండల కేంద్రంలో నిర్వహించిన 2వ, 3వ బ్యాచ్ వార్డు సభ్యుల శిక్షణా కార్యక్రమంలో ఒక వినూత్నమైన,స్ఫూర్తిదాయకమైన సంఘటన చోటుచేసుకుంది. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం పిలుపునిస్తూ... శిక్షణకు హాజరైన పలువురు మహిళా వార్డు సభ్యులు తమ ఇళ్ల నుండి స్వయంగా స్టీల్ ప్లేట్లను తెచ్చుకుని మధ్యాహ్న భోజనం చేశారు. పర్యావరణ పరిరక్షణపై వారు చూపిన ఈ చొరవను ఎంపీడీవో కూచన ప్రకాశ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సదరు మహిళా ప్రజాప్రతినిధులను ఆయన శాలువాతో ఘనంగా సత్కరించి, చిరు కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కూచన ప్రకాశ్ మాట్లాడుతూ సమాజంలో మార్పు అనేది మన నుంచే ప్రారంభం కావాలి. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలనే ఉద్దేశంతో మహిళా వార్డు సభ్యులు ఇంటి నుండి ప్లేట్లు తెచ్చుకోవడం ఎంతో అభినందనీయం అన్నారు. గ్రామాల అభివృద్ధిలో, ప్రజల అలవాట్లలో మార్పు తీసుకురావడంలో వార్డు సభ్యులు, ఉప సర్పంచులు కీలక పాత్ర పోషించాలి. వీరిని చూసి గ్రామాల్లోని ప్రజలంతా స్ఫూర్తి పొందాలి."ఈ శిక్షణా కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల వార్డు సభ్యులు, ఉప సర్పంచులతో పాటు శిక్షకులు విజేందర్, నర్సయ్య, పద్మనాభ స్వామి మరియు మండల పరిషత్ సిబ్బంది వరుణ్, పాషా, ఈ పంచాయితీ ఆపరేటర్లు సంతోష్ సతీష్ మరియు తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యా తండాలో వెల్లి విరిసిన ఆధ్యాత్మిక శోభ

- శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట
- బొడ్రాయి దుర్గమ్మ పండుగ ఉత్సవాలు
- ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ 51 వేల విరాళం
- ఊరంతా పండుగ శోభ



**రాయపర్తి జూన్ 20 ప్రజా జ్యోతి :** శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన, మరియు బొడ్రాయి పండుగ ,దుర్గమ్మ పండుగ ఉత్సవాలలో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి .వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సూర్య తండా గ్రామంలో శనివారం స్థానిక ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టపన మరియు దుర్గమ్మ పండుగ, బొడ్రాయి పండుగ ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణ పనులకు 51, 000 రూపాయలు విరాళం అందించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్ మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ నాయకులు గుగులోత్ జాజు నాయక్, లేతకుల రంగా రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, చందు రామ్, గాదె రవీందర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, మునవత్ నారాయణ, చందు లక్ష్మన్, విజయ్, మునవత్ శంకర్, మునవత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమ చరిత్రలో చెరగని మైలురాయి

**చారిత్రాత్మక వంటా-వార్పుకు నేటితో 15 వసంతాలు!**



**నర్సంపేట జూన్ 20 (ప్రజాజ్యోతి) :** నర్సంపేట తెలంగాణ ఉద్యమ రథసారథి కేసీఆర్ పిలుపుతో స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా తెలంగాణ సమాజమంతా ఒక్కటై కదం తొక్కిన రోజులవి. పల్లె, పట్నం అనే తేడా లేకుండా సబ్బండ వర్ణాల ప్రజలు నడిరోడ్లపైకి వచ్చి స్వచ్ఛందంగా నిర్వహించిన "వంటా-వార్పు" దేశం దృష్టిని తెలంగాణ వైపు మళ్లించింది. కేసీఆర్ స్వయంగా గరిటె పట్టి వంట చేయడంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం తెలంగాణలోని పల్లె పల్లె నుంచి హైదరాబాద్ నగరం వరకు విస్తరించింది. కళాకారుల ఆటా పాటలు, ఉద్యమ గీతాలు, ప్రజల జై తెలంగాణ నినాదాలతో రోడ్లన్నీ ఉద్యమ వేదికలుగా, మారిపోయాయి. ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, డాక్టర్లు, న్యాయవాదులు, పత్రికేయులు, కార్మికులు, రైతులు, రైతు కూలీలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, మహిళలు, నాయకులు, ఉద్యమకారులు అందరూ కలిసి రోడ్లపైనే వంట చేసుకుని సహపంక్తి భోజనం చేయడం తెలంగాణ ఉద్యమ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ చిరస్మరణీయ ఘట్టంగా నిలిచిపోయింది. తెలంగాణ ఆత్మగౌరవ పోరాటంలో ఆనాటి ఉద్యమ స్ఫూర్తికి ఇవాళ వందనాలు. బందులు,రాస్తారోకోలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు పోలీసులకు కొత్తేమీ కాదు. కానీ వంటా-వార్పు కార్యక్రమం చూసి ఢిల్లీ కూడా ఉలిక్కిపడింది. జనం వంట మానరు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించే వరకు పోరాటం మానరు.అనే సందేశం దేశమంతా మారుమోగింది. జాతీయ మీడియా సైతం ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా కవర్ చేసి తెలంగాణ ఆకాంక్షను ఢిల్లీ దాకా చేర్చింది.

**తెలంగాణ జైత్రయాత్రలో ఇదొక అద్భుత ఘట్టం :** జూన్ 19, 2011న నిర్వహించిన ఈ చారిత్రాత్మక వంటా-వార్పు తెలంగాణ రాష్ట్ర సాధన పోరాట చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది.ఆ చారిత్రాత్మక ఘట్టానికి నేటితో 15 వసంతాలు పూర్తయ్యాయి.తెలంగాణ ఉద్యమంలో నర్సంపేట ప్రత్యేక స్థానం తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ చరిత్రలో నర్సంపేటకు ప్రత్యేకమైన భూమిక ఉంది. ముఖ్యంగా ప్రొఫెసర్ డా.కోదండరాం సార్ నాయకత్వంలోని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ (టి-జాక్) ఆధ్వర్యంలో, ప్రముఖ సీనియర్ న్యాయవాది అంబటి శ్రీనివాస్, మేధావుల నాయకత్వంలో రాజకీయ పార్టీలకు అతీతంగా తెలంగాణ ఉద్యమం కొనసాగింది. నర్సంపేట అంబేద్కర్ సెంటర్‌ను కేంద్రంగా చేసుకుని తెలంగాణ రాష్ట్ర సాధన ధ్యేయంతో నిరంతర దీక్షలు,ర్యాలీలు,దిష్టిబొమ్మల దహనాలు, బందులు, రాస్తారోకోలు, ప్రభుత్వ కార్యాలయాల ముట్టడిలతో ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో వంటా-వార్పు కార్యక్రమం అగ్గికి ఆజ్యం పోసినట్టుగా ఉద్యమానికి మరింత ఊపునిచ్చింది.నర్సంపేట అమరవీరుల స్థూపం (గెస్ట్ హౌస్) ఎదుట నిర్వహించిన వంటా-వార్పు కార్యక్రమంలో అప్పటి టి-జాక్ సభ్యులు, ఉద్యమకారులు,తెలంగాణవాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కార్పొరేట్ విద్యా దోపిడీని అరికట్టాలి..

- ప్రైవేట్ బడుల్లో కాసుల వేట,పుస్తకాల మోత తప్ప మరేముంది..? - తల్లిదండ్రులారా..గొప్పలకు పోయి అప్పుల పాలవ్వకండి

**సంగెం, జూన్ 20 (ప్రజాజ్యోతి) :** ప్రస్తుత సమాజంలో విద్యా వ్యవస్థ పూర్తిగా వ్యాపారీకరణ వైపు మొగ్గుచూపుతోందని, ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థల కాసుల వేటలో విద్యార్థుల భవిష్యత్తు బలి పశువులుగా మారుతోందని వరంగల్ జిల్లా ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు దండా నరేష్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. విద్యా రంగంలో వస్తున్న మార్పులు, తల్లిదండ్రుల మానసిక ఆందోళనలపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు.



**ర్యాంకుల వేటలో మానసిక ఒత్తిడి..:** కార్పొరేట్ యాజమాన్యాలు కేవలం ర్యాంకులు, మార్కుల కొరకే విద్యార్థులను రాసి రంపాన పెడుతూ, బట్టీల సంస్కృతిని అలవాటు చేస్తున్నాయని నరేష్ విమర్శించారు. ఆటలు, పాటలు లేని ఈ యాంత్రిక చదువుల వల్ల చిన్న వయసులోనే పిల్లలు తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాల మోత తప్ప, పిల్లల సృజనాత్మకతకు తావు లేకుండా పోయిందని అన్నారు.

**అప్పుల ఊబిలో తల్లిదండ్రులు.. :** "మనమందరం బాల్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నత స్థానాలకు చేరుకున్నవాళ్లమే. కానీ నేడు సమాజంలో గొప్పల కోసం ప్రైవేట్ చదువుల వైపు పరుగులు తీస్తున్నారు" అని ఆయన గుర్తు చేశారు. తమలా తమ పిల్లలు ఇబ్బంది పడకూడదనే ఆరాటంతో, స్తోమత లేకపోయినా తల్లిదండ్రులు అప్పులు చేసి మరి కార్పొరేట్ సంస్థల చేతిలో మోసపోతున్నారని, రానున్న రోజుల్లో ఇది పెద్ద ఆర్థిక సంక్షోభానికి దారితీస్తుందని హెచ్చరించారు.

**ప్రభుత్వ బడులే శ్రీరామరక్ష..:** ప్రభుత్వ పాఠశాలల్లో అత్యంత కఠినమైన పరీక్షలు రాసి, ఎంపిక చేయబడిన ఎంతో నిపుణులైన, విద్యావంతులైన ఉపాధ్యాయులు ఉన్నారని దండా నరేష్ పేర్కొన్నారు. కానీ, ప్రైవేట్ యాజమాన్యాలు తక్కువ జీతాలకే లభించే, అనుభవం లేని ఉపాధ్యాయులతో మాయమాటలు చెబుతూ వ్యాపారం చేస్తున్నాయని మండిపడ్డారు. కార్పొరేట్ దోపిడీ సంస్థల ఊబి నుండి తల్లిదండ్రులు ఒక్కక్షణం ఆలోచించి బయటకు రావాలని "ప్రైవేట్ పాఠశాలలు వద్దు - ప్రభుత్వ బడులు ముద్దు" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి ముందుకు రావాలని, అప్పుల పాలై తిప్పలు తెచ్చుకోవద్దు.

-దండా నరేష్(ఉప సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు)

# పంచాయితీ జీతం..సర్పంచుల సేవాయుతం..!

- సంగెం మండలంలో వింత పోకడలు - గ్రామ పనులకు మంగళం..సొంత పనులకు 'సై'
- నోరు విప్పితే ఉద్యోగాలు ఊడుతాయనే భయంలో సిబ్బంది - ప్రజాధనం దుర్వినియోగంపై మండిపడుతున్న జనం





**సంగెం, జూన్ 20 (ప్రజాజ్యోతి) :** గ్రామాలను ప్రగతి పథంలో నడిపించాల్సిన ప్రజాప్రతినిధులు దారితప్పుతున్నారు. ప్రభుత్వ నిబంధనలను, నైతిక విలువలను గాలికొదిలేస్తున్నారు. సంగెం మండలంలోని పలు గ్రామ పంచాయితీల్లో వింత పోకడలు వెలుగుచూస్తున్నాయి. ప్రజలకు సేవ చేయడానికీ, గ్రామాల పారిశుధ్యాన్ని మెరుగుపరచడానికీ ప్రభుత్వం నియమించిన పంచాయితీ సిబ్బంది.. కొందరు సర్పంచుల ఇళ్లల్లో వెట్టిచాకిరి చేయాల్సి వస్తోంది. ప్రజల పన్నుల రూపంలో, ప్రభుత్వ ఖజానా నుంచి జీతాలు పొందుతున్న మల్టీపర్పస్ వర్కర్లు, బిల్ కలెక్టర్లు, కారోబార్లను కొందరు ప్రజాప్రతినిధులు తమ 'సొంత ఆస్తి'లా వాడుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**పారిశుధ్యం పడకేసింది..పశువుల కాపలా పెరిగింది :** మండలంలోని కొన్ని గ్రామాల్లో వీధులు ఊడ్చేందుకు, మురుగుకాల్వలు శుభ్రం చేయడానికి, హరితహారం మొక్కలకు నీళ్లు పోయడానికి సిబ్బంది కొరత వేధిస్తోందని పంచాయితీ రికార్డుల్లో చూపిస్తున్నారు. కానీ, క్షేత్రస్థాయిలో అసలు నిజాన్ని పరిశీలిస్తే షాకింగ్ విషయాలు బయటపడుతున్నాయి. గ్రామాల్లో పని చేయాల్సిన మల్టీపర్పస్ వర్కర్లు (కార్మికులు) కొందరు సర్పంచుల ఇళ్లల్లో పాచిపనులు చేయడం, వారి చేలల్లో వ్యవసాయ పనులకు వెళ్లడం, పశువుల సేవలో తరించడం వంటి పనులు చేస్తున్నారు. ఉదయం పూట పంచాయితీ కార్యాలయంలో బయోమెట్రిక్ అటెండెన్స్ వేయించుకుంటున్న సిబ్బంది.. ఆ తర్వాత నేరుగా సర్పంచుల గృహాలకు లేదా వారి ఫాంహౌస్‌లకు తరలిపోతున్నట్లు స్థానికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

**రికార్డులు పక్కనబెట్టి..వ్యాపారాల్లో బిజీ :** కేవలం పారిశుధ్య కార్మికులే కాదు.. గ్రామ పంచాయితీ పరిపాలనలో కీలకమైన బిల్ కలెక్టర్లు, జూనియర్ అసిస్టెంట్లు సైతం ఈ బాధితుల జాబితాలో ఉన్నారు. గ్రామంలో పన్నులు వసూలు చేయడం, ప్రభుత్వ రికార్డులను సక్రమంగా నిర్వహించడం లాంటి పనులు పక్కనబెట్టి, సర్పంచుల వ్యక్తిగత రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, ఇతర ప్రైవేటు లావాదేవీల కోసం ఆఫీసు సమయాల్లో తిరగాల్సి వస్తోందని సమాచారం. ఫలితంగా, ధృవీకరణ పత్రాల కోసం, చిన్నచిన్న పనుల కోసం పంచాయితీ కార్యాలయాలకు వచ్చే సామాన్య ప్రజలకు 'సార్ అందుబాటులో లేరు.. సిబ్బంది బయటకు వెళ్లారు' అనే సమాధానమే ఎదురవుతోంది.

**భయపడితే బతుకుదెరువు పోతుంది..! :** "సర్పంచ్ చెప్పిన పని చేయకపోతే మరుసటి రోజు నుంచే మమ్మల్ని తీసేస్తామని బెదిరిస్తున్నారు. మాకు వచ్చే కొద్దిపాటి జీతంతోనే ఇల్లు గడవాలి.. అందుకే ఏమీ మాట్లాడలేక, వారు చెప్పిన వ్యక్తిగత పనులన్నీ చేస్తున్నాం" అని ఓ గ్రామ పంచాయితీకి చెందిన మల్టీపర్పస్ వర్కర్ ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు ఫిర్యాదు చేద్దామన్నా.. స్థానిక రాజకీయ బలం ముందు తమ మాట చెల్లదని, పైగా ఉన్నతాధికారులు సైతం ఇవన్నీ తెలిసినా మామూలుగానే వదిలేస్తున్నారని సిబ్బంది లోలోపల మదనపడుతున్నారు.

**ప్రజాధనానికి గండి..అధికారుల నిమ్మకు నీరెత్తిన చందం :** ప్రభుత్వం గ్రామ పంచాయితీ సిబ్బందికి నెలకు వేల రూపాయల ప్రజాధనాన్ని జీతాల రూపంలో చెల్లిస్తోంది. ప్రజల అవసరాల కోసం ఖర్చు కావాల్సిన ఈ శ్రమ, కేవలం కొందరు నేతల స్వార్థానికి ఉపయోగపడటంపై మండల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు ఏసీ రూములకే పరిమితం కాకుండా, సంగెం మండలంలోని గ్రామాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. పంచాయితీ రికార్డులను, సిబ్బంది విధులను నిశితంగా పరిశీలిస్తే అసలు సూత్రధారులు ఎవరో బయటపడతారని, తక్షణమే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# గుండ్ల సింగారంలో గుడిసెల కూల్చివేత

- రోడ్డున పడ్డ 350 కుటుంబాలు
- అడ్డుకున్న సీపీఐ నాయకుల అరెస్టు
- ప్రత్యామ్నాయ నివాసం కల్పించాలని బాధితుల డిమాండ్





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జూన్ 20, (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లా గుండ్ల సింగారంలో శనివారం ఉదయం రెవెన్యూ, మున్సిపల్ అధికారులు భారీ పోలీసు బందోబస్తుతో గుడిసెల తొలగింపు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సుమారు 350 గుడిసెలను జేసీబీలతో కూల్చివేయడంతో వందలాది కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. ఘటనతో ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. హనుమకొండ ఆర్డీఓ వెంకటేష్ ఆధ్వర్యంలో రెవెన్యూ, మున్సిపల్ శాఖల సిబ్బంది, సుమారు 200 మంది పోలీసుల బందోబస్తుతో తెల్లవారుజామునే గుడిసెల తొలగింపు ప్రక్రియ ప్రారంభించారు. గుడిసెవాసులు, సీపీఐ నాయకులు ఈ చర్యలను అడ్డుకునే ప్రయత్నం చేయగా, అధికారులు కలెక్టర్ ఆదేశాల మేరకే చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నట్లు సమాచారం.

**అడ్డుకున్న సీపీఐ నాయకుల అరెస్టు :** గుడిసెల కూల్చివేతను వ్యతిరేకిస్తూ నిరసన తెలిపిన సీపీఐ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని కాకతీయ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, హనుమకొండ మండల కార్యదర్శి ఎన్.ఎ. స్టాలిన్, నాయకులు పూజారి అమృతయ్య, కట్కూరి కృష్ణ, మాలోత్ మంగ, బాలాజీ రంజిత్ తదితరులతో పాటు సుమారు 40 మంది ఉన్నారు.

**రోడ్డున పడ్డ కుటుంబాలు :** గత ఐదేళ్లుగా గుండ్ల సింగారంలో నివాసం ఉంటూ ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు పొందిన కుటుంబాలు ప్రస్తుతం రోడ్డున పడ్డాయి. తమకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా గుడిసెలు కూల్చివేశారని బాధితులు ఆరోపించారు. పిల్లలు స్థానిక పాఠశాలలకు వెళ్తున్నారని, ఒక్కసారిగా ఖాళీ చేయమంటే ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నిస్తున్నారు.

**"మమ్మల్ని చంపినా ఇక్కడి నుంచి కదలము" :** గుడిసెవాసి రమ మాట్లాడుతూ, "ఐదేళ్లుగా ఇక్కడే ఉంటున్నాం. పిల్లలు ఇక్కడి నుంచే బడికి వెళ్తున్నారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండానే తెల్లవారుజామున వచ్చి గుడిసెలు కూల్చివేశారు. మహిళలమని కూడా చూడకుండా వ్యవహరించారు. మమ్మల్ని ఇక్కడే చంపినా ఈ స్థలం విడిచి వెళ్లం" అని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఎండలోనే తాత్కాలిక జీవనం :** గుడిసెలు తొలగించిన అనంతరం బాధిత కుటుంబాలు మండుటెండలోనే తాత్కాలికంగా నివాసం ఉంటున్నాయి. అక్కడే వంటలు చేసుకుంటూ కాలం గడుపుతున్నాయి. చిన్నారులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమకు వెంటనే ప్రత్యామ్నాయ నివాసం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్న బాధితులు, భూమిని వదిలి వెళ్లబోమని స్పష్టం చేస్తున్నారు.

# బాబు నిరంజన్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన సిని నిర్మాత బండ్ల గణేష్



**నర్సంపేట జూన్ 20 (ప్రజా జ్యోతి) :** అరుదైన వ్యాధితో బాధపడుతున్న బాబు నిరంజన్,కుటుంబ సభ్యులను పరామర్శించి 5 లక్షల రూపాయల చెక్‌ను ఆర్థిక సాయంగా అందజేసిన సినీ నిర్మాత,పవన్ కళ్యాణ్ వీరాభిమాని బండ్ల గణేష్,పవన్ కళ్యాణ్ అభిమానుల తరపున వరంగల్ జనసేన పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపిన నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ మేరుగు శివకోటి యాదవ్ వరంగల్ జిల్లా నాయకులు గడ్డం రాకేష్,గోళ్ల రాజేంద్రప్రసాద్,గాదె పృథ్వి తదితరులు ఆరాధ్య దైవం పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో చలించి నా వంతుగా పరమేశ్వర ప్రొడక్షన్ తరపున బాబు నిరంజన్ కు సాయం అందించాను అని సినీ నిర్మాత బండ్ల గణేష్ అన్నారు.హనుమకొండ హనుమనగర్ లోని బాబు నిరంజన్ నివాసం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బొబ్బ పృథ్వీరాజ్, ఎల బోయిన డేవిడ్,కొల్లూరి అనుదీప్, రామంచ దిలీప్, భరత్, ఫరీద్ పాల్గొన్నారు.

# గుడుంబా అమ్మే వ్యక్తి బైండోవర్

వివరాలు వెల్లడించిన ఎస్సై సాంబమూర్తి

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 20 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కుదురుపల్లి గ్రామంలో అక్రమ గుడుంబా తయారు చేస్తున్నట్టు నమ్మదగిన సమాచారంతో ప్రత్యేక దాడులు నిర్వహించగా గోగుల సమ్మయ్య అను అతని వద్ద 20 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకోనీ వ్యక్తిపై కేసు నమోదు చేసి బైండోవర్ చేసినట్టు ఎస్సై సాంబమూర్తి తెలిపారు. బైండోవర్ అయిన వ్యక్తి మళ్లి గుడుంబా తయారీ చేసి దొరికితే ఆరు నెలల జైలు శిక్ష లేదా రెండు లక్షల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

# ఎస్సీ ఉప కులాలు వర్గీకరణను ఉపయోగించుకోవాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల చంద్రమౌళి



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 20 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలో గో టు విలేజ్ కార్యక్రమంలో భాగంగా బ్రాహ్మణపల్లిలో మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ అధ్యక్షతన నిర్వహించడరు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు అంబాల చంద్రమౌళి మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను ఎస్సీ ఉపకులాలు సద్వినియోగం చేసుకోవాలని ఈ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో మాదిగలకు వర్గీకరణ ఫలితాలు అనుభవించాలంటే విద్య రంగంలో ముందు వరుసలో ఉపకులాలు ఉండి ఉన్నత స్థాయికి చేరాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్, జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్,గాజుల బిక్షపతి, ఎర్ర భద్రయ్య, తూటి చర్ల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధువరులను ఆశీర్వదించిన ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి జూన్ 20 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం శివరామాపురం గ్రామం సుభాష్ తండాలో శనివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాధవత్ శిరీష - ప్రవీణ్ వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలు అందించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.బిఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్,ల మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, చందు రామ్, మేకల మహేష్, సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, భూక్య జగన్, చందు లక్ష్మన్, భూక్య ప్రవీణ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులను సంప్రదించకుండా అధికారులు విచారణ చేయడం తగదు !

**అధికారుల తీరుతో సర్పంచులకు, ఇందిరమ్మ కమిటీలకు విలువ లేకుండా పోతుంది**

**ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో సర్పంచ్ లను భాగస్వాములను చేయాలి**

**దాచారం సర్పంచ్ కర్నే జ్యోతి వీరేశం**



మోత్కూరు, జూన్ 20 (ప్రజా జ్యోతి): పేద ప్రజల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే ఎలాంటి పథకాల్లోనైనా గ్రామాల సర్పంచులను భాగస్వామ్యం చేస్తారు గాని ఇందిరమ్మ ఇండ్ల వంటి పథకాల్లో లబ్ధిదారులను ఎంపిక చేయడంలో సర్పంచులను కాదని అధికారులు విచారణ చేపట్టడం తగదని దాచారం గ్రామ సర్పంచ్ కర్నే జ్యోతి వీరేశం అన్నారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ అధికారుల తీరుతో సర్పంచుల వ్యవస్థ ప్రమాదంలో పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల చేత ఎన్నుకోబడ్డ సర్పంచులను కాదని రాత్రికి రాత్రి ఇందిరమ్మ ఇండ్ల జాబితాను తయారు చేసి గ్రామాల్లోకి వచ్చి అధికారులు విచారణ చేయడం ఏమిటని ప్రశ్నించారు. అధికారులు ఇలా వ్యవహరించడం వల్ల సర్పంచులకు, కలెక్టర్ ప్రొసీడింగ్ ద్వారా నియమించబడ్డ ఇందిరమ్మ కమిటీలకు విలువ లేకుండా పోతుందని తెలిపారు. ఊరికి రెండు నుంచి ఆరు ఇండ్లు మాత్రమే మంజూరు చేయడం సరి కాదని, రెండవ విడతలో వచ్చే మొత్తం ఇండ్లను ఒకేసారి మంజూరు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. సర్పంచులను సంప్రదించకుండా అధికారులు తయారుచేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల లిస్టును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచులు, ఇందిరమ్మ కమిటీలు తయారు చేసిన లిస్టులోని లబిదారులకే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని కోరారు. అధికారుల తీరుతో ప్రజాస్వామ్య వ్యవస్థ అబాసు పాలవుతుందని, ప్రజలచే ఎన్నుకోబడ్డ ప్రజా ప్రతినిధులుగా అర్హులైన పేద ప్రజలకు తాము న్యాయం చేయలేకపోతున్నామని ఆమె పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకంలో అర్హులైన పేద ప్రజలకు న్యాయం జరగాలంటే సర్పంచులను భాగస్వాములను చేయాలని కోరారు.

# ఓట్ల కోసం ఒక మాట.. అధికారం లోకి వచ్చాక మరో మాట

మాట తప్పిన కాంగ్రెస్ కు రైతాంగం తగిన గుణపాఠం చెప్పాలి: తాటికొండ సీతయ్య

తుంగతుర్తి, జూన్ 20,(ప్రజా జ్యోతి): వానాకాలం ధాన్యం కొనుగోలుపై కాంగ్రెస్ ప్రభుత్వం మాట మార్చి క్యాబినెట్ లో తీసుకున్న నిర్ణయాన్ని బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య తీవ్రంగా ఖండించారు. శనివారం తుంగతుర్తి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్



చేశారు. యూరియా సరఫరా, రైతు భీమా రద్దు వంటి అంశాల్లో కూడా ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. యూరియా కోసం యాపుల పేరుతో రైతన్న ఇబ్బందులు పెడుతూ యాప్ లో బుక్ చేసుకున్నప్పటికీ షాపు యజమానులు ఎక్కువ ధరలకు అమ్ముతున్న సంబంధిత అధికారులు కానీ ప్రభుత్వం గానీ పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. రెండున్నర ఏండ్ల కాంగ్రెస్ పాలనలో రైతులను అరిగోస పెడుతుందని మండిపడ్డారు.నాటి కెసిఆర్ పాలనలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్రతికిన రైతాంగానికి నేడు కష్టాలు పడుతున్నారని అన్నారు. రైతులు, మహిళలు, యువత కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్, రావులపల్లి సర్పంచ్ చింతకుంట్ల మనోజ్, మల్లెపాక రాములు, తడకమల్ల రవికుమార్, గునుగంటి యాదగిరి, పూర్ణ నాయక్, గడ్డం సోమేశ్, కొండగడుపుల వెంకటేష్, గోపగాని వెంకన్న, వెంకటేష్, శ్రీకాంత్, మధు, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు యోగాతోనే ఏకాగ్రత జ్ఞాపకశక్తి పెరుగుతుంది

ప్రిన్సిపల్ రవికుమార్

ఘనంగా గురుకులంలో అంతర్జాతీయ యోగా వేడుకలు

నాగార్జునసాగర్,జూన్ 20 ప్రజా జ్యోతి : విద్యార్థులు చిన్నతనం నుంచే యోగాను అలవాటు చేసుకోవడం వల్ల ఏకాగ్రత,జ్ఞాపకశక్తి పెరిగి చదువులో రాణించవచ్చు అని నాగార్జునసాగర్ బిసి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్ పేర్కొన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించు కుని శనివారం పాఠశాల ఆవరణలో వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రవికుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో యోగా ఒక భాగం కావాలని పిలుపునిచ్చారు. మారుతున్న నేటి జీవనశైలిలో మానసిక ప్రశాంతతకు,శారీరక దృఢత్వానికి యోగా ఎంతో దోహదపడుతుందని తెలిపారు.నిత్యం యోగాసనాలు వేయడం ద్వారా ఒత్తిడిని దూరం చేసుకొని,ఆరోగ్యకర మైన సమాజాన్ని నిర్మించవచ్చని ఆయన ఆకాంక్షించారు.అనంతరం పాఠశాల విద్యార్థులు యోగా శిక్షకుల పర్యవేక్షణలో పలు రకాల ఆసనాలను, ప్రాణాయామాన్ని ప్రదర్శించి అందరినీ అలరించారు,ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్,ఉపాధ్యాయ బృందం,వ్యాయామ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు లో ప్రభుత్వం విఫలం

మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి: 33 రకాల ధాన్యాలకు బోనస్ హామీ ఏమైంది

ఆలేరు జూన్ 20 ప్రజా జ్యోతి: ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం



పూర్తిగా విఫలమైందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి విమర్శించారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని రహదారి బంగ్లా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. క్వింటాల్ ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి మాట తప్పిందన్నారు. 33 రకాల సన్న ధాన్యాలను బోనస్‌తో కొనుగోలు చేస్తామని ప్రకటించి, ప్రస్తుతం కేవలం 7 రకాలకే పరిమితం చేయడం రైతులను మోసం చేయడమేనని పేర్కొన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, రైతు బీమా వంటి అంశాల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రాష్ట్రంలో వేలాది మంది రైతులకు రైతు బీమా నిధులు ఇప్పటికీ అందలేదని, బాధిత కుటుంబాలు బ్యాంకుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు.యూరియా సరఫరాలో ప్రభుత్వం సరైన ప్రణాళిక లేకుండా వ్యవహరిస్తోందని, రైతులకు అవసరమైన సమయంలో ఎరువులు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో బఫర్ స్టాక్ ఏర్పాటు చేసి రైతులకు యూరియా కొరత రాకుండా చర్యలు తీసుకుందని గుర్తు చేశారు.రాష్ట్రంలో రైతును రాజుగా నిలబెట్టిన నాయకుడు కేసీఆర్ అని, రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్, మిషన్ కాకతీయ, రైతు వేదికలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు వంటి పథకాల ద్వారా వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసారని కొనియాడారు. ప్రతి 5 వేల ఎకరాలకు ఒక క్లస్టర్ ఏర్పాటు చేసి రైతు వేదికలు నిర్మించిన ఘనత కూడా కేసీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు.ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై నెట్టడం సరికాదని, కేంద్రం ఎంత కొనుగోలు చేస్తే అంతే కొనుగోలు చేస్తామని ముఖ్యమంత్రి చెప్పడం రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో సంబంధం లేకుండా రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కూడా తెలంగాణ రైతుల పట్ల ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని, రాష్ట్ర బీజేపీ నాయకులకు రైతుల సమస్యలపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని, రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గొంగిడి సునీత మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, సెక్రెటరీ జనరల్ కుండె సంపత్, కౌన్సిలర్ యాట శివ, మొరిగాడి వెంకటేష్, పంతం కృష్ణ, బేతి రాములు, ఎండి ఫయాజ్, సంగి నాగరాజు, టీంకు తదితరులు పాల్గొనారు.

# ప్రైవేట్ స్కూళ్లల్లో ఫీజులను నియంత్రించాలి

తుంగతుర్తి, జూన్ 20,(ప్రజా జ్యోతి): ప్రైవేట్ స్కూళ్లల్లో ఫీజులను నియంత్రించాలని



డిమాండ్ చేస్తూ శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నాయకులు ఎంఈఓ బోయిని లింగయ్యకు వినతిపత్రం అందించారు. మధ్యతరగతి, పేద విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక ఉపశమనం కలిగించడమే లక్ష్యంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణకు తమిళనాడు తరహాలో తక్షణమే చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్వీ నాయకులు తడకమళ్ళ రవికుమార్, గునిగంటి సంతోష్ గౌడ్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చింతకుంట్ల మనోజ్, గోపగాని రమేష్ గౌడ్, బొజ్జ సాయికిరణ్, కొండగడుపుల వెంకటేష్, కొండగడుపుల శ్రీకాంత్, తడకమళ్ళ మధు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టులో ఒకరు గెలిస్తే... లోక్ అదాలత్ లో ఇద్దరు గెలుస్తారు : జడ్జి మంచాల మమత

## తుంగతుర్తిలో ఘనంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ

తుంగతుర్తి, జూన్ 20,(ప్రజా జ్యోతి): కోర్టు విచారణలో సాధారణంగా ఒక పక్షం మాత్రమే గెలుస్తుందని, అయితే లోక్ అదాలత్‌లో రాజీ మార్గం ద్వారా ఇరుపక్షాలు సంతృప్తి చెందే విధంగా పరిష్కారం లభిస్తుందని తుంగతుర్తి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఇన్‌చార్జి జడ్జి మంచాల



మమత పేర్కొన్నారు.తుంగతుర్తి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి జడ్జి మంచాల మమత మాట్లాడుతూ...కక్షిదారులకు సమయం, ధనం వృథా కాకుండా కేసులను త్వరిత గతిన పరిష్కరించడం ఎంతో లాభదాయకమని అన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 39(ఎ) ప్రకారం పేదలకు ఉచిత న్యాయ సహాయం అందించాలనే ఉద్దేశంతో లోక్ అదాలత్‌లు నిర్వహి



స్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జ్ఞానసుందర్, ప్రధాన కార్యదర్శి కె. వెంకటేశ్వర్లు, నాగారం సీఐ, తుంగతుర్తి సీఐ, ఆరు పోలీస్ స్టేషన్ ల ఎస్సె లు, జాయింట్ సెక్రటరీ ఎం. రవికుమార్, సీనియర్ న్యాయవాది టి. సత్యనారాయణ, కోశాధికారి బి. సతీష్, గేమ్స్ సెక్రటరీ బి. ప్రతాప్, కార్యవర్గ సభ్యులు వేణురాజ్, ఓర్సు రాజు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలి

యోగా మానసిక ప్రశాంతతను, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తుంది

గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

నాంపల్లి, జూన్,20(ప్రజా జ్యోతి): అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం నాడు నాంపల్లి మండల కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులతో ఘనంగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది విద్యార ్థులు ఉత్సాహంగా యోగా ఆసనాలు, ప్రాణాయామాలు చేసి యోగా యొక్క విశిష్టతను చాటి చెప్పారు. గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ యోగ సాధన ద్వారా రోజువారీ జీవితంలో ఒత్తిడిని అధిగమించి, ఆరోగ్యకరమైన మరియు సంతోషకరమైన జీవితాన్ని ఎలా సాగించవచ్చో తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి ప్రతిరోజు యోగా సాధన చేయాలని సూచించారు. యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప సంపద అని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు శారీరకంగా దృఢంగా, మానసికంగా ప్రశాంతంగా ఉండాలంటే యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. యోగా వల్ల ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు ఒత్తిడి తగ్గి ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజూ కొంత సమయం యోగాకు కేటాయించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థులు యోగా మాస్టర్ బోడ సాయిరాం ఆధ్వర్యంలో ముందుగా శరీరాన్ని సిద్ధం చేసే వార్మ్-అప్ వ్యాయామాలు నిర్వహించారు. అనంతరం తాడాసనం, వృక్షాసనం, త్రికోణాసనం, భుజంగాసనం, వజ్రాసనం, పద్మాసనం వంటి వివిధ



యోగా ఆసనాలను అభ్యసించారు. అలాగే ప్రాణాయామం,అనులోమ-విలోమం, భ్రమరి వంటి శ్వాస వ్యాయామాలను చేసి యోగా యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ యోగా సాధన ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెంపొందడంతో పాటు ఆరోగ్యవంతమైన జీవనశైలికి యోగా ఎంతగానో దోహదపడుతుందనే సందేశాన్ని విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్లు కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్ సామల వెంకటేశ్వర్లు, ప్రైమరీ ప్రిన్సిపల్ చిలుకూరి రామేశ్వరి , ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులు ఉత్సాహంగా యోగా ఆసనాలు, ప్రాణాయామాలు నిర్వహించి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# ఆర్యవైశ్య మహాసభ, యువజన సంఘాల నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

మునగాల జూన్ 20 ప్రజా జ్యోతి : మునగాల వాసవి భవన్‌లో నిర్వహించిన మండల ఆర్యవైశ్య మహాసభ సమావేశంలో మండల అధ్యక్షుడిగా వంగవేటి వెంకట గురుమూర్తి,





కార్యదర్శిగా పోలిశెట్టి నవీన్, కోశాధికారిగా నల్లపాటి నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే యువజన సంఘం అధ్యక్షుడిగా కాపర్తి మణికంఠ కుమార్, కార్యదర్శిగా ప్రతాపని సతీష్, కోశాధికారిగా గన్నవరపు వెంకన్న ఎన్నికయ్యారు. మండల ఆర్యవైశ్య పెద్దల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోతుగంటి సోమేశ్వరరావు, పోతుగంటి శ్రీనివాసరావు, నల్లపాటి శ్రీనివాసరావు, అర్వపల్లి శంకర్, కందిబండ సత్యనారాయణ, వాస శ్రీనివాసరావు, పీవీడీ ప్రసాద్, తోట కోటేశ్వరరావు, పోలిశెట్టి కాంతారావు, చల్లా శేఖర్, ప్రతాపని సతీష్, నల్లపాటి నాగేశ్వరరావు, చక్క కిషోర్, గన్నవరపు వెంకన్న, యాద సతీష్ తదితర మండల ఆర్యవైశ్య పెద్దలు, వాసవి క్లబ్ సభ్యులు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# తిమ్మాపురంలో బడిబాటకు విశేష స్పందన

ఆత్మకూర్(ఎం), జూన్ 20 (ప్రజా జ్యోతి): ఆత్మకూర్(ఎం) మండలం తిమ్మాపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు బడిబాట కార్యక్రమం ఘనంగా




నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి (ఎంఈఓ) కొత్త మహాదేవ రెడ్డి హాజరై గ్రామంలో పర్యటించి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్య, సౌకర్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డి సంతోష మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను బడికి పంపించి విద్యాభివృద్ధికి సహకరించాలని కోరారు. గ్రామ యువకులు కూడా బడిబాట కార్యక్రమంలో పాల్గొని విద్య ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ యువత చొరవతో గతంలో మూతపడిన ప్రభుత్వ పాఠశాల తిరిగి ప్రారంభం కావడం, ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య పెరుగుతుండటం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పిల్లల భవిష్యత్తు కోసం గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు, యువత కలిసి చేస్తున్న కృషి అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, యువకులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మూతపడిన ప్రభుత్వ పాఠశాలకు మళ్లీ పూర్వ వైభవం

ఆత్మకూర్(ఎం), జూన్ 20 (ప్రజా జ్యోతి): విద్యాభివృద్ధికి యువత ముందుకు వస్తే మార్పు సాధ్యమేనని ఆత్మకూర్(ఎం) మండలంలోని తిమ్మాపురం గ్రామ యువత నిరూపించారు. గత రెండు సంవత్సరాలుగా మూతపడిన ప్రభుత్వ పాఠశాలను గ్రామ యువత ప్రోత్సాహంతో తిరిగి ప్రారంభించడంతో గ్రామంలో ఆనందం వ్యక్తమవుతోంది.



గతంలో విద్యార్థుల సంఖ్య తగ్గడంతో మూసివేయబడిన పాఠశాలను తిరిగి అందుబాటు లోకి తీసుకురావాలని గ్రామ యువత సంకల్పించారు. గ్రామంలోని తల్లిదండ్రులను చైతన్యపరచడం, ప్రభుత్వ పాఠశాల ప్రాముఖ్యతను వివరించడం ద్వారా విద్యార్థుల చేరికలకు కృషి చేశారు.

యువత కృషి ఫలితంగా పాఠశాలలో మళ్లీ తరగతులు ప్రారంభం అవుతున్నాయని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దొడ్డి సంతోష తెలిపారు. గ్రామ పిల్లలు సొంత ఊరిలోనే నాణ్యమైన విద్య పొందే అవకాశం కలగడంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ యువత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, రాబోయే రోజుల్లో పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.తిమ్మాపురం యువత చేసిన ఈ ప్రయత్నం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభినందిస్తున్నారు.

### గ్రామ భద్రతకు
# సీసీ కెమెరాలే కీలకం



**కమ్మర్ పల్లి ( ప్రజాజ్యోతి ) జూన్ 20:** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు "మన ఊరు -- మన భద్రత, మన బాధ్యత" కార్యక్రమంలో భాగంగా కమ్మర్‌పల్లి మండలంలోని ఉప్లూర్ గ్రామంలో నిఘా కెమెరాల ఏర్పాటు, వాటి ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమ్మర్‌పల్లి పోలీస్ స్టేషన్ ఉప నిరీక్షకులు సి. హెచ్. సతీష్ పాల్గొని గ్రామస్థులకు నిఘా కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు. నిఘా వ్యవస్థలు గ్రామ భద్రతను పెంపొందించడంలో, నేరాల నివారణలో, అనుమానాస్పద వ్యక్తులు మరియు సంఘటనలను గుర్తించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అలాగే నిఘా కెమెరాలు 24 గంటల పర్యవేక్షణ ద్వారా సంఘవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టడంలో పోలీసులకు ఎంతో సహాయపడతాయని, ప్రజలు స్వచ్ఛందంగా తమ ఇళ్లు, వ్యాపార సంస్థలు మరియు ప్రధాన కూడళ్ల వద్ద నిఘా కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు మరియు గ్రామస్థులు పాల్గొని, గ్రామ భద్రత కోసం పోలీసు శాఖ చేపడుతున్న కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

### వీడియో కాల్ ద్వారా
# జాతీయ లోక్ అదాలత్‌లో కేసు
- పరిష్కారం న్యాయమూర్తి సాయి శివ



**ప్రజాజ్యోతి బోధన్ జూన్. 20** బోధన్ న్యాయస్థానం లో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో న్యాయమూర్తి సాయిశివ కోర్ట్ కు హాజరు కాలేని మహిళా కేసు లో బాధిత మహిళతో ఫోన్ ద్వారా వీడియో కాల్ లో మాట్లాడి కేసు ని రాజీ చేశారు. లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్రజల పక్షాన పనిచేస్తుంది అనడానికి , బాధితుల పక్షాన న్యాయస్థానాలు పని చేస్తాయి అనడానికి ఈ సంఘటన చక్కటి ఉదాహరణ గా నిలిచింది.

# ఏపీఎంను సన్మానించిన గ్రామ సర్పంచ్



**నాగిరెడ్డిపేట్, జూన్20 (ప్రజాజ్యోతి);** నాగిరెడ్డిపేట్ మండలానికి నూతన ఏపీఎంగా బాధ్యతలు చేపట్టిన దత్తును ధర్మారెడ్డి గ్రామా సర్పంచ్ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ సందర్బంగా గ్రామా సర్పంచ్ మాట్లాడుతూ గత వర్షాకాలంలో సీజన్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా ధాన్యం సేకరించి ధాన్యం డబ్బులు సకాలంలో రైతు ఖాతాలో జమ చేయడం జిల్లా స్థాయి కాకుండా రాష్ట్రస్థాయిలో రికార్డు సృష్టించారని,ధర్మారెడ్డి సీసీగా విధులు నిర్వహిస్తూ ఏపీఎంగా బాధ్యతలు తీసుకోవడం శు భపరిణామంఅని,భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జయరాజు,పంచాయతీ కార్యదర్శ రమేష్,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ
# రాజకీయ కార్యదర్శిగా బాశెట్టి నాగేశ్వర్



**బీబీపేట్ ప్రజా జ్యోతి జూన్ 20** కామారెడ్డిలో జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు కైలాస శ్రీనివాస రావు మరియు ఉత్తర తెలంగాణ రీజియన్ చైర్మన్ శని శెట్టి గౌరీ శంకర్ చేతుల మీదుగా బీబీపేట గ్రామానికి చెందిన భాశెట్టి నాగేశ్వర్ కు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ కార్యదర్శిగా నియామక పత్రాన్ని అందచేయడం జరిగింది, ఇట్టి సమావేశంలో కైలాస శ్రీనివాసరావు మాట్లాడుతూ పేద ఆర్యవైశ్యుల అభ్యున్నతికి మరియు వారికి వారి పిల్లలకు చదువులో గాని వ్యాపారంలో గాని ఆర్థిక స్తోమత కల్పించాలని సమావేశం ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం పేద ఆర్యవైశు ్యలకు విద్యలో మరియు ఉపాధిలో ప్రభుత్వపరంగా కోట కేటాయించాలి అని శని శెట్టి గౌరీ శంకర్ కోరారు. ఇట్టి కార్యక్రమంలో బీబీపేట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పబ్బ యాదగిరి, ఇల్లేందుల ఆంజనేయులు, బీబీపేట మండల ఆర్యవైశ్య కార్యదర్శి దుద్దెల విశ్వప్రసాద్, బీబీపేట మాజీ ఉప సర్పంచ్ ఉప్పల సాయినాథ్, వాసవి క్లబ్ అధ్యక్షులు మురికి శ్రీనివాస్ ,రెడ్డి శ్రీనివాస్, జోగ్రిగల శ్రీనివాస్, తాటిపల్లి రమేష్, అర్వపల్లి రమేష్, రామచంద్రం, నీల బైరయ్య, భాషెట్టి వెంకటేశం, నాఘవేందర్, ఉప్పల మనోజ్, తొడుకునూరి నాగభూషణం, ఆర్వపల్లి రాజేందర్, మొగిలిపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రమోషన్‌తో నూతన బాధ్యతలు చేపట్టిన
# ఎంపీడీవో హెప్సీబా రాణి, ఎంపీఓ త్రివేద్‌కు సన్మానం
- ప్రజా సేవలో విశిష్ట సేవలకు గుర్తింపుగా ప్రజా జ్యోతి రిపోర్టర్ సురేష్ అభినందనలు





**కామారెడ్డి, రూరల్ జూన్ 20 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి మండలంలో గత కొంతకాలంగా ఇన్‌చార్జి మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)గా సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రజలకు చేరువగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో విశేష సేవలు అందించిన హెప్సీబా రాణి ప్రమోషన్ పొంది నూతన పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆమెకు ఘనంగా సన్మానం నిర్వహించారు. అదే విధంగా మండల అభివృద్ధి కార్యక్రమాల్లో విశేష సేవలు అందించిన ఎంపీఓ త్రివేద్ను కూడా శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రజా జ్యోతి దినపత్రిక కామారెడ్డి మండల రిపోర్టర్ సురేష్ ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమం ఆప్యాయ వాతావరణంలో జరిగింది. ఇద్దరు అధికారులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి వారి సేవలను కొనియాడుతూ శు భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాట్లాడిన వారు, హెప్సీబా రాణి ఇన్‌చార్జి ఎంపీడీవోగా పనిచేసిన కాలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో, గ్రామపంచాయతీల అభివృద్ధి పనులను వేగవంతం చేయడంలో, అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేయడంలో విశేష కృషి చేశారని తెలిపారు. ప్రజల సమస్యలను సానుకూలంగా స్వీకరించి, వాటి పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపడంతో పాటు గ్రామీణాభివృద్ధికి అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. ఆమెకు లభించిన పదోన్నతి ఆమె కృషికి ప్రభుత్వం ఇచ్చిన తగిన గుర్తింపేనని పేర్కొంటూ, కొత్త బాధ్యతల్లోనూ అదే నిబద్ధతతో ప్రజలకు సేవలందించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఎంపీఓ త్రివేద్ మండల పరిధిలో గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు, ఉపాధి హామీ పనులు, పారిశుధ్య కార్యక్రమాలు, పంచాయతీ వ్యవస్థ బలోపేతానికి విశేషంగా కృషి చేసి మంచి అధికారిగా పేరు తెచ్చుకున్నారని ప్రశంసించారు. ఆయన సేవలను గుర్తిస్తూ సన్మానించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా జ్యోతి రిపోర్టర్ సురేష్ మాట్లాడుతూ, ప్రజల కోసం నిజాయితీగా పనిచేసే అధికారులను అభినందించడం సమాజ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజా సేవలో అంకితభావంతో పనిచేసే అధికారులకు ఇలాంటి సన్మానాలు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు పాల్గొని హెప్సీబా రాణి, త్రివేద్‌లకు శు భాకాంక్షలు తెలియజేశారు. వారి భవిష్యత్ సేవలు మరింత ఉన్నత స్థాయిలో కొనసాగాలని ఆకాంక్షిస్తూ ఘనంగా అభినందించారు.

### 2026 ఓటరు అవగాహన కార్యక్రమాన్ని
# ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రతినిధి జూన్ 20. (ప్రజాజ్యోతి)** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక విస్తృత పునర్విమర్శ (స్పెషల్ ఇంటర్వ్యూ రివిజన్ - సార్) 2026 కార్యక్రమంపై ఓటర్లలో అవగాహన కల్పించేందుకు నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ 2కే రన్‌ను జెండా ఊపి ప్రారంభించి, ఎన్నికల ప్రక్రియలో ప్రతి అర్హుడైన ఓటరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు నమోదు కావడం ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రత్యేక విస్తృత పునర్విమర్శ కార్యక్రమంలో భాగంగా జూన్ 25, 2026 నుంచి జూలై 24, 2026 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తారని తెలిపారు. ఓటర్లు తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని సూచించారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించబడుతుందని, అభ్యంతరాలు దరఖాస్తుల పరిశీలన అనంతరం అక్టోబర్ 1, 2026న తుది ఓటరు జాబితా ప్రచురించబడుతుందని తెలిపారు. ఓటరు అవగాహన కార్యక్రమాలు జిల్లావ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించనున్నట్లు పేర్కొంటూ, ప్రజలు ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు విక్టర్, ఎన్వి గిరి, జైపాల్ రెడ్డి ఎమ్మార్వో హిమబిందు, మున్సిపల్ ఛైర్పర్సన్ ఉమారాణి ఎన్నికల అధికారులు, బూత్ స్థాయి అధికారులు, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ,ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణాలో రాబోయేది బీజేపీ సర్కారే
- బీజేపీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు





**నాగిరెడ్డిపేట్, జూన్20 (ప్రజాజ్యోతి);** రాబోయే కాలంలో తెలంగాణలో వచ్చేది బీజేపీ సర్కారేనని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో నిర్వహించిన నాగిరెడ్డిపేట్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బీజేపీకి అసలైన బలం నిబద్ధత కలిగిన కార్యకర్తలేనని,పార్టీ సిద్ధాంతకర్త దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాద సిద్ధాంతాలను కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయాలని సూచించారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మోదీ 12ఏళ్ల పాలన దేశంలో సుభిక్ష పాలనా కొనసాగుతుందని,ఇప్పటికే 24 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బీజేపీ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో సర్కార్ ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రం నిధులు మంజూరు చేస్తున్నా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రతిపక్ష బీఆర్ఎస్‌లు కేంద్రంపై విమర్శలు చేయడం సరికాదన్నారు. తెలంగాణాలో అధికారం చేపట్టిన బీఆర్ఎస్,కాంగ్రెస్ లు అప్పుల పాలు చేశాయని, తెలంగాణలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, బీజేపీయే ప్రత్యామ్నాయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి నేడు హామీలను మర్చిపోయిందని,కనీస రాష్ట్ర ప్రజల సమస్యలను కూడా తీర్చడం లేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు రైతులకు ఉపయోగపడేటువంటి ఎలాంటి ప్రాజెక్టును ప్రారంభించలేదని రైతులు ఈ విషయాన్ని గమనించి రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. హైదరాబాదులో హైడ్రా పేరుతో పేదోళ్ల ఇండ్లను కులుస్తూ రేవంత్ రెడ్డి మాత్రం ప్రభుత్వ భూములను అమ్మేస్తూ సొమ్ము చేసుకుంటున్నాడని విమర్శించారు. ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి మోసాలను గ్రహించి రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టాలని సూచించారు. ఎల్లారెడ్డిలో సర్వే బీజేపీకి అనుకూలంగా ఉందని,ఎల్లారెడ్డిలో కాషాయం జెండా ఎగరడం ఖాయమని దీనికోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని సూచించారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల నుంచి సుమారు 200 మంది కార్యకర్తలు బీజేపీలో చేరడంతో వారికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పైడి ఎల్లారెడ్డి, కామారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు నీలం చిన్న రాజులు,బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రాజమోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు, అసెంబ్లీ కన్వీనర్ లింగారావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు హన్మాండ్లు, నాగిరెడ్డిపేట బిజెపి మండల అధ్యక్షుడు శ్రీనివాస్, బేజ్గం చెరువు తండా సర్పంచ్ భాస్కర్, మాజీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, శ్రీకాంత్ నాయకులు గోపాల్ గౌడ్, రాజిరెడ్డి, కిషన్, ఈశ్వర్ గౌడ్, గోపాల్, గణేష్ మల్లేష్, రామానుజన్, శేఖర్, రాజు, వెంకట్ రెడ్డి, విష్ణువర్ధన్, కొండా మీరతాయి, సాయిలు, రాములు, అంజయ్య, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

### పిట్లం చేనేత సహకార సంఘం
# నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**పిట్లం జూన్20 (ప్రజా జ్యోతి)** పిట్లం చేనేత సహకార సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. అధ్యక్షుడిగా మర్గల వేణు, ఉపాధ్యక్షుడిగా లోక సంతోష్, ప్రధాన కార్యదర్శిగా సన్నపుల్ల దత్తాత్రి, కోశాధికారిగా కర్రే సుజాతలను డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన కార్యవర్గానికి ఎన్నికల అధికారి టి. మురళీధర్ గౌడ్ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మర్గల వేణు మాట్లాడుతూ త్వరలో సభ్యత్వ నమోదు చేపట్టి అర్హులైన వారికి పెన్షన్లు అందేలా కృషి చేస్తానన్నారు. అలాగే సంఘం భవనం మరమ్మతులకు తాను రూ.50 వేలు, ఉపాధ్యక్షుడు లోక సంతోష్ రూ.20 వేలు విరాళంగా అందజేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు సన్నపుల్ల మధు, నీలకంఠ సంఘం అధ్యక్షుడు మర్గల దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ డీలర్లతో సమావేశం
- కొనుగోలుదారులకు బిల్లులు తప్పనిసరి
- నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు
- ఏవో ప్రజాపతి



**సదాశినగర్, జూన్ 20 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ గ్రామ రైతు వేదిక లో సదాశివనగర్ మండలం లో గల విత్తనా డీలర్స్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారి ప్రజాపతి శనివారం స్థానిక ఫర్టిలైజర్ షాప్ డీలర్లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో డీలరు ప్రభుత్వ సూచనల ప్రకారం ఎరువుల విక్రయించాలని ప్రభుత్వం సూచించిన వరి సన్న రకాలు మాత్రమే అమ్మాలని, అదేవిధంగా రైతులను సన్నారకాల వైపు మళ్ళించే విధంగా చెప్పాలని వివరించడం జరిగింది. రైతులకి నాణ్యమైన విత్తనాలు అందించాలని, కొనుగోలు చేసిన ఎరువులకు గాని మందులకు గాని సరైన బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించడం జరిగింది. రోజువారీగా స్టాక్ బోర్డ్స్, స్టాక్ రిజిస్టర్లు తప్పనిసరిగా మైంటైన్ చేయాలని సూచించడం జరిగింది. నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని ప్రభుత్వాన్నిబంధనలు విస్మరిస్తే కఠిన చర్యలు తప్పవని ఏవో తెలపడం జరిగింది.

# మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడి ఎన్నిక
- అధ్యక్షుడు హన్మయొల్ల నవీన్



**రామారెడ్డి జూన్ 20 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా హన్మయొల్ల నవీన్ పటేల్ రామారెడ్డి, ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ఉ పసర్పంచులు శనివారం సమావేశమై ఉపసర్పంచ్ ల ఫోరం బలోపేతం కోసం ప్రత్యేక చొరవతో తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు ఇచ్చినందుకు గాను ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఈ యొక్క బాధ్యతను న్యాయబద్ధంగా ఫోరం కోసం అహర్నిశలు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉ ంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ల ఫోరం ఉ పాధ్యక్షుడు వంగ సంతోష్ రెడ్డి మోషన్ పూర్, జనరల్ సెక్రెటరీ గంగావతి రమేష్ స్కూల్ తండా, కోశాధికారి కైరా శ్రావణ్ గౌడ్ రంగంపేట్, ఆయా గ్రామాల ఉపసర్పంచ్ లు పర్వారెడ్డి, గాంద్ర అంజయ్య, దయానంద్, ప్రవీణ్ గౌడ్, శంకర్, రాజు అరికుప్ప, కిషోర్ లు పాల్గొనడం జరిగింది.

# కేసిఆర్ హయంలో వరి సాగులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానం
- రైతుల పట్ల తీసుకున్న నిర్ణయాలు కాంగ్రెస్ ప్రభుత్వ సిగ్గులేని తనానికి నిదర్శనం
- రైతులు ఎక్కడికక్కడ ధర్నాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంకు చలనం లేదు.
- రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందుల పాలు చేస్తుంది
- కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

**కామారెడ్డి ప్రతినిధి జూన్ 20. (ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గాలికి వదిలేసి రైతులకు ఇచ్చిన హామీలను మరిచి కేంద్రం ఇచ్చిన కోట మాత్రమే కొనుగోలు చేస్తానని చెప్పడం ప్రభుత్వానికి సిగ్గుచేటని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆరోపించారు. శనివారం జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు తక్కువ దిగుబడి నిచ్చే వంగడాలను పండిస్తేనే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తామని చెప్పి, రైతుల నడ్డి విరిచే ప్రయత్నం చేస్తుందని,కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో వ్యవసాయాన్ని కుంటు పడేసి, రైతులను మోసం చేసే ప్రయత్నం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. గత కేసీఆర్ పాలనలో రైతులు రాజుగా జీవించారని గుర్తు చేసారు. రైతాంగానికి 24 గంటల కరెంట్ ఇచ్చి వరి ధాన్యం సాగులో తెలంగాణా రాష్ట్రానికి దేశంలోనే మొదటి స్థానంలో నిలిపిన ఘనత కేసీఆర్ ధీ అని అన్నారు. కేసీఆర్ అధికారంలోకి రాగానే రైతులు మరణిస్తే వారి కుటుంబం రోడ్డున పడవద్దని రైతు బీమా ఇస్తే, కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతు బీమా ప్రీమియం కట్టడానికి డబ్బులు లేవు. రాష్ట్రంలో రైతు భరోసా మూడు విడతలు ఎగ్గొట్టిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. రైతాంగాన్ని నీచంగా, దుర్మార్గంగా మోసం చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. ఎరువుల కోసం అప్ విధానం తొలగించి రైతులకు నేరుగా ఎరువులను పంపిణీ చేయాలని లేని పక్షంలో రైతులు తగిన బుద్ధిచెప్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 71 సార్లు డిల్లీ వెళ్లి ముఖ్యమంత్రి రాష్ట్రం కోసం చేసిందేమీ లేదు. రైతు డిస్కంల పేరుతో రైతులను మోసం చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుంది. బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ రైతుల పక్షాన అండగా ఉంటుంది. ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో గద్దెనెక్కి తెలంగాణ ప్రజలను మోసం చేస్తోంది. రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలను నాశనం చేయడమే మోడీ, బీజేపీ పార్టీ ఉద్దేశ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గ్యాస్ వినియోగదారులు ఈకేవైసీ తప్పనిసరి చేసుకోవాలి

■ ఎస్ఆర్ఆర్ ఇండియన్ గ్యాస్ ప్రోపరేటర్ శ్రీరామ్ రాజేశ్వర్



**టేక్మాల్ (ప్రజాజ్యోతి) జూన్20:** మండలంలోని ఇండియన్ గ్యాస్ వినియోగదారులు కనెక్షన్స్ లకు సంబంధించి ఈకేవైసీలను ఈ నెల 30 తారీకు లోపు వినియోగదారులు పూర్తి చేసుకోవాలని ఎస్ ఆర్ ఆర్ ఇండియన్ గ్యాస్ ప్రోప్రైటర్, శ్రీరామ్ రాజేశ్వర్ తెలిపారు. నేరుగా టేక్మాల్ లో ఆఫీస్ దగ్గర వచ్చి ఈకేవైసీ చేసుకోవాలని లేదా వారు దూర ప్రాంతాలల్లో ఉంటే ఇండియన్ ఆయిల్ వన్ అప్లికేషన్ వారి ఫోన్ లోనే ఇన్స్టాల్ చేసుకొని ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని తెలిపారు. లేనిచో రాబోయే రోజుల్లో గ్యాస్ బుకింగ్ బ్లాక్ అవుతుందని తెలిపారు. ఈకేవైసీ చేసుకోవడం వలన అక్రమ గ్యాస్ కనెక్షన్ అడ్డుకట్ట వేయడంతో పాటు, రాయితీ దుర్వినియోగం కాకుండా చేసేందుకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని తెలిపారు. ఈకేవైసీ చేసుకోని లబ్ధిదారులు త్వరగా చేసుకోవాలని ఆయన కోరారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియపై సమగ్ర అవగాహన

■ తహసిల్దార్ విజయలక్ష్మి





**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) జూన్ 20:** వెల్దుర్తి మండలంలో జూన్ 25 నుండి జూలై 24 వరకు నిర్వహించనున్న ఎస్ఐఆర్ కార్యక్రమం విజయవంతం చేయడంలో భాగంగా, మండల పరిధిలో విధులు నిర్వహిస్తున్న బూత్ లెవల్ అధికారులకు శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ విజయలక్ష్మి బీఎల్ఓలకు ఎన్యూమరేషన్ ఫారాలను ఏ విధంగా పూరించాలి, ఇంటింటికి వెళ్లి సమాచారాన్ని ఎలా సేకరించాలి, నమోదు ప్రక్రియలో పాటించాల్సిన విధివిధానాలు ఏమిటి అనే అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. అనంతరం, ఎన్నికల సంఘం నుంచి అందిన ప్రత్యేక కిట్లను బూత్ లెవల్ అధికారులకు పంపిణీ చేశారు. ఓటరు జాబితాల ఖచ్చితత్వం, పారదర్శకత లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేసి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసీల్దార్ సూచించారు.

## వసతి గృహాన్ని పాఠశాలలను తనిఖీ చేసిన డిసిఒ





**అల్లాదుర్గం జూన్ 20 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. అల్లాదుర్గంలోని కస్తూర్బా గాంధీ వసతి గృహంతో పాటు బాలికల ఉన్నత , ప్రాథమిక పాఠశాలలను శనివారం జిల్లా సహకార అధికారి మండల స్పెషల్ ఆఫీసర్ పద్మ ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో భోజనశాలను తనిఖీ చేసి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని సిబ్బంది ఆదేశించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేద ప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు

**అల్లాదుర్గం జూన్ 20 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. మండల పరిధిలోని రాంపూర్ జాతీయ రహదారిపై శనివారం రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయి. వివరాల్లోకెళ్తే హైదరాబాద్ వైపు నుండి వెళ్తున్న బులోరా వాహనం అదుపుతప్పి ముందు వెళ్తున్న లారీని వెనుక నుండి బలంగా ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులకు గాయాలు కావడంతో సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరు కొని క్షతగాత్రులను జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# బోనస్ పై చేతులెత్తేసిన కాంగ్రెస్

- రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుపోటు
- కేంద్రం కోటాతోనే పరిమితం చేయడం రైతు వ్యతిరేక నిర్ణయం
- కేంద్రంపై ఒత్తిడి తేవడంలో ప్రభుత్వం విఫలం
- రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుంది
- రైతుల కోసం మరో ఉద్యమానికి సిద్ధం
- బీఆర్ఎస్ హయాంలో రైతు సంక్షేమానికి పెద్దపీట
- రైతుబంధు, రైతుబీమాతో రైతుకు భరోసా కల్పించాం
- మాజి డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి





**మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 20:** తెలంగాణ రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోందని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి విమర్శించారు. శనివారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రం నిర్దేశించిన కోటా మేరకే పంటలు కొనుగోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం 70 లక్షల మంది రైతులకు తీవ్ర అన్యాయం చేయడమేనని అన్నారు. బిఆర్ఎస్ హయాంలో రైతు సంక్షేమానికి పెద్దపీట వేయగా, ప్రస్తుతం రైతులను సంక్షోభంలోకి నెట్టే నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. రైతులు పండించిన ప్రతి పంటను చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

**మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్**

బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతే కేంద్రబిందువుగాపాలన సాగిందని, రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్, కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ కాకతీయ వంటి కార్యక్రమాలతో తెలంగాణ వ్యవసాయ రంగం దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. రైతుల ఖాతాల్లో నేరుగా లక్ష కోట్లకు పైగా జమ చేసి, రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఎన్నికల సమయంలో అన్ని పంటలను చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, బోనస్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు చేతులెత్తేయడం రైతులను మోసం చేయడమేనని విమర్శించారు. పంటల కొనుగోళ్ల విషయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులను దళారుల దయాదాక్షిణ్యాలకు వదిలేస్తోందని ఆరోపించారు. గతంలో కేంద్రం కొనుగోలు చేయని పంటలను కూడా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచిందని గుర్తు చేశారు. ఇప్పుడు కేంద్రం కోటా మేరకే కొనుగోలు చేస్తామనడం అత్యంత బాధాకరమని అన్నారు. రైతుల ప్రయోజనాల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిన రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకోవడం సరికాదని చెప్పారు. తెలంగాణ రైతులు పండించే ప్రతి పంటను చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే బీఆర్ఎస్ పార్టీ రైతులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లు బట్టి. జగపతి, అకిరెడ్డి. కృష్ణారెడ్డి,పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు బట్టి. ఉదయ్ కుమార్, జుబెర్ అహ్మద్, నాయకులు కృష్ణ గౌడ్,లింగారెడ్డి, కిష్టయ్య, భీమరి. కిషోర్, పట్లోరి. రాజు,మోహన్ నాయక్, సాయి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



- రోహిణి దాటింది.. మృగశిర ముగిసింది..
- అయినా కురవని వరుణుడు
- సిద్దిపేట జిల్లాలో కరువు ఛాయలు
- రైతుల్లో ఆందోళన

# వానమ్మా.. నీ జాడేదీ?





**కొండపాక, జూన్ 20: (ప్రజా జ్యోతి):-** మృగశిర కార్తి లో రాళ్లు కూడా మెత్తబడతాయి" అనే పాత నానుడి ఈ ఏడాది అర్థం కోల్పోయినట్లుగా కనిపిస్తోంది. రోహిణి కార్తె ప్రవేశించి నెల రోజులు గడిచినా వాన జాడ కనిపించకపోవడంతో సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా రైతులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఎండలు వేసవిని తలపిస్తూ భానుడు తన ప్రతాపాన్ని కొనసాగి స్తుండగా, వరుణదేవుడు మాత్రం ముఖం చాటేయడం రైతాంగాన్ని కలవర పెడుతోంది. వ్యవసాయానికి అనుకూలంగా భావించే రోహిణి కార్తెలో కురిసే వర్షాలు పంటలకు మంచి ప్రారంభాన్ని ఇస్తాయని రైతులు విశ్వసిస్తారు. ఈ సమయంలో భూమిలో తేమ పెరిగి విత్తనాలు వేయడానికి అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. అయితే ఈసారి రోహిణి కార్తె పూర్తిగా గడిచిపోయినా ఆశించిన వర్షాలు కురవలేదు. దీంతో రైతులు నిరాశకు గురయ్యారు. రోహిణి తర్వాత వచ్చే మృగశిర కార్తెలో అయినా వానలు కురుస్తాయని రైతులు ఆశించారు. కానీ మృగశిర కూడా ముగింపు దశకు చేరుకున్నప్పటికీ జిల్లాలో చెప్పుకోదగ్గ వర్షపాతం నమోదు కాలేదు. జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ పనులకు ఉపయోగపడే స్థాయిలో లేవని రైతులు చెబుతున్నారు. వర్షాల కోసం ఎదురుచూస్తూ ఇప్పటికే అనేక మంది రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి సిద్ధంగా ఉంచుకున్నారు. అయితే నేలలో తేమ లేకపోవడంతో విత్తనాలు వేయడానికి సాహసం చేయలేకపోతున్నారు. కొంతమంది రైతులు ముందుగానే విత్తనాలు చల్లినప్పటికీ మొలకలు సరిగా రాకపోవచ్చనే భయం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు భూగర్భ జలాల మట్టాలు కూడా క్రమంగా పడిపోతున్నాయి. చెరువులు, కుంటలలో నీరు అడుగంటడంతో పశువులకు నీటి సమస్య తలెత్తే అవకాశం ఉందని గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో రైతాంగం ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తోంది. "వాన పడితేనే వ్యవసాయం.. వ్యవసాయం బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ గాడిలో పడుతుంది.

**రైతుల మాటల్లో..**

"రోహిణిలో ఎండలు దంచి కొట్టి మృగశిర కార్తె మెత్తబడుతుంది ఈ సంవత్సరం మృగశిర కార్తెలు ఎండలు దంచి కొడుతున్నాయి. మృగశిర కూడా ముగిసిపోతోంది. వానలు పడకపోతే పంటల సాగు ఆలస్యమై తీవ్ర నష్టాలు వచ్చే ప్రమాదం ఉంది. ప్రభుత్వం పరిస్థితిని గమనించి రైతులకు అవసరమైన సహాయం అందించాలి" అని రైతులు కోరుతున్నారు. వరుణుడి కరుణ కోసం సిద్దిపేట జిల్లా రైతాంగం ఎదురుచూస్తోంది. ఆకాశంలో మేఘాలు కనిపించిన ప్రతిసారీ ఆశతో చూసే అన్నదాతలకు ఎప్పుడు ఊరట లభిస్తుందో వేచి చూడాల్సిందే.

## రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేసింది

■ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



**గజ్వేల్ జూన్ 20 (ప్రజా జ్యోతి):** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో రూ.23 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి శంకుస్థాపన చేశారు. స్థానిక కౌన్సిలర్ నక్క సంతోషి రాములు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ, యాసంగి సీజన్లో ధాన్యం దిగుబడి అధికంగా రావడంతో సేకరణ ప్రక్రియలో కొంత ఆలస్యం జరిగినప్పటికీ రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసిందన్నారు. ఈ విషయాన్ని విస్మరించి రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్న బీఆర్ఎస్,బీజేపీ నాయకులు వాస్తవాలను పక్కనపెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో ముందంజలో ఉందని పేర్కొన్న ఆయన, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,గృహ జ్యోతి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల వరకు వైద్య సహాయం, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదలకు గృహాల మంజూరు వంటి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలనకు ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులు వేగవంతం అవుతున్నాయని, మున్సిపాలిటీ పరిధిలో అసంపూర్తి పనులను పూర్తి చేయడంతో పాటు ప్రతి వార్డులో సీసీ రోడ్లు, మౌలిక వసతుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, కౌన్సిలర్లు గుంటుకు శ్రీనివాస్, ఉపేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, నరసింహారెడ్డి, గాడిపల్లి శ్రీనివాస్, ఊడెం శ్రీనివాస్ రెడ్డి, సింగితం అశోక్, సయ్యద్ మతిన్, జోగిని లక్ష్మణ్,మహిపాల్ రెడ్డి, మహంకాళి చందయ్య, భాగమొల్ల చంద్రం, బడే సత్యనారాయణ, ర్యాకమ్ నర్సింలు, ముత్యాలు బడే రవి, లతీఫ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు





**చేర్యాల జూన్ 20(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆకునూరు గ్రామ సర్పంచ్ కొమ్ము రవి, ఎంపీపీఎస్ పాఠశాల హెచ్ఎం మేడిచేల్మి అయోధ్య, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శనిగరం వీరస్వామి అన్నారు. శనివారం స్థానిక ఎంపీపీ ఎస్ పాఠశాలలో 1వ తరగతి నుంచి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పాఠ్య, నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో అర్హత కలిగిన ఉపాధ్యాయుల చేత చక్కటి విద్య బోధన లభిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం రెండు జతల దుస్తులు, మధ్యాహ్న భోజనం, విద్యా సంవత్సరం ప్రారంభం కంటే ముందే పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలను ఉచితంగా అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలతో పాటు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని అన్నారు. కార్యక్రమంలో ఏఏపీసీ పీఆర్ఓ అందె అశోక్, ఉప సర్పంచ్ కడారి పల్లవి భాస్కర్, జూపల్లి కార్తీక్ రెడ్డి, ఉపాధ్యాయులు దాసరి సమ్మయ్య, నాగిల్ల శ్యామ్ సుందర్ రెడ్డి, ఉప్పల ప్రేమ్ కుమార్, సీహెచ్ దేవయ్య, బండి సరోజినీ దేవి,ఉడుత రజిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాణ్యమైన భోజనాన్ని అందించాలి

■ కలెక్టర్ హైమావతి



**కొండపాక, జూన్ 20: (ప్రజా జ్యోతి):-** కొండపాక మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని శనివారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వడ్డించిన అన్నం, పప్పు, బెండకాయ కూర, సాంబారు, రసం, గుడ్డు తదితర ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించిన కలెక్టర్ రసం రుచిగా, నాణ్యంగా ఉండేలా తయారు చేయాలని సూచించారు. "రసం పచ్చి పులుసులా ఉండకూడదు" అని వంట సిబ్బందిని హెచ్చరిస్తూ, ఆహార నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమన్నారు. వంటగది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతిరోజూ కామన్ డైట్ మెనూను తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు రుచికరమైన మరియు పోషకాహారం అందించాలని ఆదేశించారు. విద్యార్థులకు విద్యతో పాటు భోజనం, వసతి విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పాఠశాల స్పెషల్ ఆఫీసర్కు సూచించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనం అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జనగామ ఎమ్మెల్యే పల్లా



**చేర్యాల, జూన్ 20 (ప్రజాజ్యోతి):** చేర్యాల పట్టణ కేంద్రంలోని జీఎన్ఆర్ గార్డెన్లో శనివారం జరిగిన దూల్మిట్ట మండలం లింగాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ ముక్క కనకయ్య కుమార్తె ప్రణిత వివాహ వేడుకకు ముఖ్య అతిథిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూ వరులను ఎమ్మెల్యే పల్లా ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముక్క కనకయ్య కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారుద.

## విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది

■ అక్షరాల ప్రపంచంలోకి అడుగుపెట్టిన చిన్నారులు
■ మాచిన్పల్లి ప్రాథమిక పాఠశాలలో సందడిగా అక్షరాభ్యాసం
■ సర్పంచ్ బొక్కల నాగరాజ్





**దౌల్తాబాద్, జూన్ 20 (ప్రజాజ్యోతి)** విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది అక్షరాల ప్రపంచంలోకి అడుగుపెట్టిన చిన్నారులకు అక్షరాభ్యాసానికి హాజరైన సర్పంచ్ బొక్కల నాగరాజు. శనివారం మండల పరిధిలోని మాచిన్పల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బొక్కల నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి వారి విద్యాభ్యాసానికి శుభారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్కు బలమైన పునాది విద్యేనని, చిన్ననాటి నుంచే నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. పాఠశాలలో చేరిన చిన్నారులకు ఉపాధ్యాయులు అక్షరాల పరిచయం చేయగా, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువుకొని పాఠశాల, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ప్రమీల, ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, వార్డు సభ్యులు శివలింగం, ప్రశాంత్, తుమ్మల కోటి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా, ప్రపంచ సంగీత దినోత్సవ వేడుకలు





**ఉప్పల్, జూన్ 20, (ప్రజాజ్యోతి) :** లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం,ప్రపంచ సంగీత దినోత్సవ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ రెవరెండ్ బ్రదర్ జోసఫ్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ కు చెందిన సుప్రసిద్ధ సంగీత విద్వాంసులు, ప్రపంచం లోనే అత్యంత వేగంగా పియానో వాయించే వ్యక్తిగా అద్భుతమైన ప్రతిభ తో ప్రపంచ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులను సృష్టించిన డాక్టర్ టి. ఎస్. సతీష్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. సంప్రదాయ బద్ధంగా జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన స్వాగతం నృత్యం అందర్నీ ఆకట్టుకుంది. యోగ ప్రదర్శనలో భాగంగా పాఠశాల యోగా శిక్షకులు కరుణాకర్ రావు విద్యార్థులకు వివిధ రకాల యోగాసనాలు చేయిస్తూ నిత్య జీవితంలో యోగా యొక్క ప్రాముఖ్యతను గురించి చాటి చెప్పారు. ప్రపంచ సంగీత దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు వినసొంపైన ప్రార్థన గీతాలు, ప్రత్యేక గీతాలను ఆలపించారు.లలిత సంగీతం వాయిద్య సంగీతం, పాశ్చాత్య నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ టి.ఎస్ సతీష్ కుమార్ మాట్లాడుతూ శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి యోగ, సంగీతం ఎంతగానో తోడ్పడుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.





## 67 లక్షల రూపాయలతో బీరప్ప గడ్డ డివిజన్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**- అభివృద్ధిలో దూసుకుపోతున్న చిలుక నగర్ డివిజన్**



**ఉప్పల్, జూన్ 20, (ప్రజాజ్యోతి) :** బీరప్ప గడ్డ డివిజన్లో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి డివిజన్లోని పలు కాలనీలో బస్తీల్లో 67 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ బీరప్ప గడ్డ డివిజన్లో నియోజకవర్గంలోనే అత్యధిక నిధులు వెచ్చించి అభివృద్ధి చేశామని, మాజీ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ఒక ప్రణాళిక బద్ధంగా డివిజన్ని అభివృద్ధి చేశారని వారిని అభినందించారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ బీరప్ప గడ్డ డివిజన్లో శనివారం సుమారు 67 లక్షల రూపాయల వ్యయంతో అంబేద్కర్ నగర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు 26.75 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేశామని. శ్రీనగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణం కొరకు 16.50 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేసామని, బాలాజీ ఎంక్లేవ్ అడిషనల్ టాయిలెట్స్ నిర్మాణం కొరకు 11 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేశామని. బాలాజీ ఎంక్లేవ్ నూతన పార్క్ డెవలప్మెంట్ కొరకు 10 లక్షల రూపాయలు వెచ్చించి పనులు పూర్తి అయిన పార్క్ ఇనాగ్రేషన్ చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, బాలాజీ ఎంక్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు, శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, అంబే ద్కర్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు, రాఘ వేంద్ర నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు, మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## వరి కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లుల వరకు రైతులపై దోపిడీ జరుగుతోందా?

**సమగ్ర విచారణ చేపట్టి నిజానిజాలు వెలికితీయాలి : సయ్యద్ షా మొహమ్మద్ హుస్సైని**





**పరిగి, జూన్ 20 (ప్రజాజ్యోతి) :** వరి కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లుల వరకు రైతులు అనేక అక్రమాలు, అవకతవకలను ఎదుర్కొంటున్నారనే ఆరోపణలపై జిల్లా యంత్రాంగం సమగ్ర విచారణ చేపట్టాలని హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ (హెచ్ఆర్పీఎస్) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ షా మొహమ్మద్ హుస్సైని డిమాండ్ చేశారు. శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, రైతుల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చిన తర్వాత సంబంధిత అధికారులు ఐకేపీ కేంద్రాన్ని సందర్శించి, రైస్ మిల్లుల ద్వారా రైతుల ఖాతాల నుంచి అదనంగా వసూలు చేసిన మొత్తాలను తిరిగి జమ చేయించినట్లు సమాచారం అందిందన్నారు. అయితే రైతులకు డబ్బులు తిరిగి ఇవ్వడం స్వాగతించదగిన చర్య అయినప్పటికీ, దీనితో మొత్తం వ్యవహారం ముగిసినట్లుగా భావించరాదని పేర్కొన్నారు. రైతుల సమాచారం ప్రకారం 13 బస్తాల తరుగు అంశంపై స్పష్టత ఇవ్వలేదని, కొన్ని లారీలలో 15 నుంచి 30 బస్తాల వరకు తరుగు తీసినట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఈ ఆరోపణలు నిజమైతే విస్తృత స్థాయిలో విచారణ అవసరమవుతుందని అన్నారు. లారీల తూకం సంబంధిత రైస్ మిల్లులలోని వే బ్రిడ్జిలపైనే ఎందుకు నిర్వహిస్తున్నారనే ప్రశ్న రైతులు లేవనెత్తుతున్నారని, స్వతంత్ర వే బ్రిడ్జిలపై తూకం వేస్తే వాస్తవ పరిమాణాలు బయటపడే అవకాశం ఉందని రైతులు భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ట్రక్ షీట్లలో నమోదు చేసిన క్వింటాళ్లు, రైస్ మిల్లుల వే బ్రిడ్జిలలో నమోదవుతున్న క్వింటాళ్ల మధ్య వ్యత్యాసాలపై కూడా రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ ప్రమాణాల ప్రకారం ఒక్కో బస్తాలో 40 కిలోల 400 గ్రాములు మాత్రమే ఉండాల్సి ఉండగా, వాస్తవానికి 43 నుంచి 44 కిలోల వరకు తూకం వేస్తున్నారనే అంశంపై కూడా అధికారులు స్పష్టత ఇవ్వలేదని ఆరోపించారు. జిల్లాలోని పలు ప్రాంతాల రైతులు ఫోన్ ద్వారా సంప్రదించి ఇతర కొనుగోలు కేంద్రాల్లో కూడా ఇలాంటి పరిస్థితులే ఉన్నాయని తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్, పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ, లీగల్ మెట్రాలజీ, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగాలు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా అన్ని వరి కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లులలో కొనుగోలు ప్రక్రియపై సమగ్ర విచారణ నిర్వహించి రైతులకు న్యాయం చేయాలని హెచ్ఆర్పీఎస్ తరపున హుస్సైని డిమాండ్ చేశారు.

## రైతుల పట్ల వైఫల్యం చెందిన కాంగ్రెస్ ప్రభుత్వం : కొప్పుల మహేష్ రెడ్డి





**- 72 వేల కోట్ల రైతుబంధు, 29 వేల కోట్ల రుణమాఫీ అమలు చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని రైతులు గుర్తుంచుకుంటున్నారు**

**- 70 లక్షల మంది రైతుల భవిష్యత్తుతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఆగ్రహం**

**పరిగి, జూన్ 20 (ప్రజాజ్యోతి) :** రైతులను ఆదుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలను పక్కనపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటోందని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆరోపించారు. పరిగి పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నిర్ణయించిన కోటా మేరకే పంటలు కొనుగోలు చేస్తామనడం రైతులకు తీవ్ర అన్యాయమని అన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రైతు సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని పాలన సాగిందన్నారు. మిషన్ కాకతీయ ద్వారా 45 వేలకుపైగా చెరువులను పునరుద్ధరించడం, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సుమారు 45 లక్షల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పించడం, పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుతో దక్షిణ తెలంగాణ రైతుల సాగునీటి సమస్యలకు పరిష్కారం చూపడం జరిగిందని అన్నారు. రైతుబంధు పథకం కింద 11 విడతల్లో రూ.72 వేల కోట్లకు పైగా రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేశామని, రైతు రుణమాఫీ కోసం రూ.29 వేల కోట్లు, రైతు బీమా కోసం రూ.6,800 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. మొత్తం మీద రైతుల ఖాతాల్లో లక్ష కోట్ల రూపాయలకు పైగా నేరుగా జమ చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. రైతు కుటుంబాలకు భరోసాగా రూ.5 లక్షల రైతు బీమా అమలు చేశామని గుర్తు చేశారు. తెలంగాణలో 24 గంటల ఉచిత విద్యుత్ అందించడం వల్ల వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, 2014కు ముందు 1.31 కోట్ల ఎకరాలుగా ఉన్న సాగు విస్తీర్ణం 2023 నాటికి 2.30 కోట్ల ఎకరాలకు చేరిందని అన్నారు. రాష్ట్రం దేశంలోనే అత్యధిక ధాన్యం ఉత్పత్తి చేసే రాష్ట్రంగా ఎదిగిందన్నారు. కరోనా కాలంలో కూడా 7 వేలకుపైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుంచే ధాన్యం కొనుగోలు చేసినట్లు గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు సంక్షేమ పథకాలు నిర్వీర్యమవుతున్నాయని విమర్శించారు. రైతుబంధును ఎకరానికి రూ.15 వేల వరకు పెంచుతామని హామీ ఇచ్చి అమలు చేయలేదని, రైతు బీమా ప్రీమియం చెల్లింపుల్లో నిర్లక్ష్యం కారణంగా 7,600 మంది రైతు కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొన్నాయని ఆరోపించారు. పంటల కొనుగోళ్లలో జాప్యం కారణంగా రైతులు తీవ్ర నష్టాలను చవిచూశారని అన్నారు. ఎన్నికల సమయంలో అన్ని పంటలను చివరి గింజ వరకు కొనుగోలు చేసి క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు మాట తప్పుతున్నారని విమర్శించారు. 40 రకాల పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి కేవలం 7 రకాలకే పరిమితం చేశారని ఆరోపించారు. ఈ సందర్భంగా రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై మహేష్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో రైతులు పండించే ప్రతి పంటను కొనుగోలు చేసే బాధ్యత నుంచి ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తోందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన కోటాకు మించి పంటలను కొనుగోలు చేయబోమని ప్రకటించడం రైతులను దివాళా తీయించే చర్యేనని అన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం పంటల కొనుగోళ్ల విషయంలో ఆంక్షలు విధించిన సందర్భాల్లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఢిల్లీలో ధర్నాలు నిర్వహించి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రైతుల ప్రయోజనాలను కాపాడారని గుర్తు చేశారు. కేంద్రం కొనుగోలు చేయని పంటలను సైతం రాష్ట్ర ప్రభుత్వం తరఫున కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచిందని అన్నారు.

అయితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రం నిర్ణయించిన లక్ష్యానికి పరిమితమై పంటలను సేకరిస్తామని చెప్పడం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక్క గింజ కూడా కొనుగోలు చేయకుండా రైతులను దళారుల చేతుల్లోకి నెట్టివేస్తోందని విమర్శించారు. రైతుల నెత్తిన పిడుగు వేసి చేతులు దులుపుకోవాలని ప్రభుత్వం భావిస్తే ప్రజలు సహించబోరని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన రాష్ట్ర ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని, కేంద్రంలోని బీజేపీతో లోపాయికారీ ఒప్పందాలు చేసుకుని అన్నదాతలను నట్టేట ముంచుతోందని ఆరోపించారు. కేంద్రంతో సఖ్యత రాష్ట్రానికి మేలు చేస్తుందని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పటి వరకు రాష్ట్రానికి సాధించిందేమిటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి 71 సార్లకు పైగా ఢిల్లీ పర్యటనలు చేసినప్పటికీ పంటల కొనుగోలు అంశాన్ని కేంద్రం ముందు బలంగా ప్రస్తావించలేదని విమర్శించారు. తెలంగాణలో పండే పంటల్లో కేంద్రం కొనుగోలు చేసేది పరిమిత పరిమాణమేనని, వడ్ల కొనుగోలు కూడా పూర్తిస్థాయిలో జరగడం లేదని అన్నారు. మిగతా పంటల కొనుగోళ్లలో కేంద్రం వాటా 25 శాతం వరకు మాత్రమే ఉందని, వడ్ల కొనుగోలు కూడా మూడోవంతు మేరకే పరిమితమైందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేస్తే రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతుల పరిస్థితి ఏమిటో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా రైతులు రహదారులపైకి వచ్చి ఆందోళనలు నిర్వహిస్తున్నారని, గత సీజన్‌లో కూడా పంటల కొనుగోళ్లలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. రానున్న సీజన్‌లో తెలంగాణ రైతులు పండించే ప్రతి పంటను చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా మరో ఉద్యమానికి శ్రీకారం చుడుతుందని హెచ్చరించారు. 70 లక్షల మంది రైతులు, 4 కోట్ల తెలంగాణ ప్రజలతో కలిసి రైతు హక్కుల కోసం జంగ్ సైరన్ మోగిస్తామని స్పష్టం చేశారు. పదేళ్లపాటు వ్యవసాయ విప్లవానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ సంక్షోభానికి చిరునామాగా మార్చే కుట్ర చేస్తోందని మహేష్ రెడ్డి ఆరోపించారు. రైతు వ్యతిరేక విధానాలను వెంటనే విరమించి రైతుల ప్రయోజనాలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, మాజీ ఎంపీపీ అరవింద్ రావు, మాజీ ఏఎంసీ చైర్మన్ సురేందర్, పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు మీర్ తాహేర్ అలీ, జాక్ రవికుమార్, వార్ల రవీందర్, శివనోల్ల భాస్కర్, కే. నరేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ ఎదిరె కృష్ణతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోక్లియర్ ఇంప్లాంట్ టెక్నాలజీలపై మాక్ఐకాన్-26లో చర్చలు



**హైదరాబాద్, జూన్ 20 (ప్రజా జ్యోతి) :** వినికిడి లోపమున్న చిన్నారుల్లో మాట్లాడే సామర్థ్యాన్ని పెంపొందించే ఆధునిక విధానాలపై 'మాక్ ఐకాన్–2026' సదస్సులో నిపుణులు విస్తృతంగా చర్చించారు. మా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్(ఎంఐఎస్ హెచ్), మా ఈఎన్‌టీ హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో, అలీ యావర్ జంగ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్ డిసెబిలిటీస్(ఏవైజేఎన్ఐఎస్ హెచ్ డీ) సహకారంతో హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ఈ సదస్సుకు ఆర్సీఐ గుర్తింపు లభించింది. ప్రారంభ కార్యక్రమంలో ఏవైజేఎన్ఐఎస్ హెచ్ డీ డైరెక్టర్ డాక్టర్ సుమన్ కుమార్, ప్రొఫెసర్ రాజశేఖర్, రవి వడ్లమాని, రమేష్ వంగల, రోటేరియన్ శివాని త్రివేవాలా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఐఎస్ హెచ్ వ్యవస్థాపకులు, చైర్మన్ జి.సునీత కుమార్ మాట్లాడుతూ 2004 నుంచి తమ ఈఎన్‌టీ హాస్పిటల్స్ 750కు పైగా విజయవంతమైన కోక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలు నిర్వహించిందని తెలిపారు. దేశవ్యాప్తంగా సుమారు 150 మంది నిపుణులు, ఆడియాలజిస్టులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొంటున్న ఈ సదస్సులో కోక్లియర్ ఇంప్లాంట్ అర్హత ప్రమాణాలు, శస్త్రచికిత్స విధానాలు, మ్యాపింగ్, తాజా సాంకేతిక పురోగతులపై నిపుణుల ఉపన్యాసాలు, ప్యానెల్ చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు.

## ఉప్పల్ భగాయత్‌లో "ఓం కార్ సర్వీస్ సెంటర్" ప్రారంభం

**ముఖ్యఅతిథిగా మందముల పరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్, జూన్ 20, (ప్రజా జ్యోతి) :** ఉప్పల్ బాగా ఎత్తు పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓంకార్ సర్వీసెస్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించబడింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి సర్వీస్ సెంటర్‌ను ప్రారంభించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముళ్ళ పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఈ సందర్భంగా ఓం కార్ సర్వీస్ సెంటర్ నిర్వాహకులకు సిబ్బందికి వారు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, వ్యాపారంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల దోపిడీ చేస్తున్న స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి







**మోమిన్ పేట్ జూన్ 20 (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ స్కూల్లో మౌలిక వసతులు కల్పించాలి : జంగయ్య *MEO లకు వినతి పత్రం జంగయ్య బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ వికారాబాద్ ప్రైవేట్ పాఠశాలలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నాయని, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు లేవని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం BRSV కమిటీ ఆరోపించింది. వికారాబాద్ నియోజకవర్గం లోని మండలాల విద్యాధికారి కార్యాలయంలో దీ=ాం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేద మధ్య తరగతి తల్లిదండ్రులపై ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు ఫీజుల భారం మోపుతున్నాయన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా డొనేషన్లు, ఇతర పేర్లతో అదనపు వసూళ్లు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అదే సమయంలో వికారాబాద్ ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, బెంచీలు, ల్యాబ్‌లు సరిగా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

**డిమాండ్లు :**

1. ప్రైవేట్ స్కూల్ ఫీజులపై తక్షణ తనిఖీలు చేసి, అధిక ఫీజులు నియంత్రించాలి.
2. అదనంగా వసూలు చేసిన ఫీజులు తిరిగి తల్లిదండ్రులకు ఇప్పించాలి
3. ప్రభుత్వ బడుల్లో వెంటనే మౌలిక వసతులు కల్పించాలి

వీటూ నర్సింలు తక్షణ చర్యలు తీసుకోనిచో BRSV ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఆందోళనలు, ధర్నాలు చేపడతామని BRSV నాయకులు హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఎవరూ చెలగాటమాడేందుకు వీల్లేదన్నారు. ఈ కార్యక్రమంలో ,తిరుపతి రెడ్డి శోభన్ మహబూబ్ అలీ, క్రిష్ణ,జుబేర్,సందీప్ రాజు,నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## మహిళలు, బాలికల భద్రతపై పోలీసుల భరోసా





**- రక్షణ నేత్రం - సురక్ష మిత్ర కార్యక్రమం సక్సెస్**

**- ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు**

**- సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**

**తాండూరు జూన్ 20 ప్రజాజ్యోతి :** మహిళలు బాలికల పట్ల జరుగుతున్న దాడుల నియంత్రణపై జిల్లా పోలీసు యంత్రాంగం నిఘా నిరంతరం ఉంటుందని జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా ప్రజలకు భరోసా కల్పించారు. శనివారం రోజు తాండూరు పట్టణంలోని వినాయక కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరమేష్ గౌడ్ అన్ని త్రుతంలో ఏర్పాటు చేసిన రక్షణ నేత్రం - సురక్ష మిత్ర అవగాహన కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పాఠశాల, కళాశాల విద్యార్థులకు భద్రత పరమైన భరోసా కల్పించడంలో పోలీసులు నిరంతరం నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. అంతే కాకుండా సైబర్ నేరాల నివారణ, మహిళల రక్షణ, ట్రాఫిక్ నిబంధనలపై పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని చెప్పారు. మహిళలు బాలికలు చిన్నపిల్లల భద్రత పట్ల అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిరంతరం చేపట్టడం జరుగుతుందని వివరించారు. విద్యార్థులు సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలనే ఆకాంక్షతోనే పోలీసు యంత్రాంగం సహకరిస్తున్నారు. భారత రాజ్యాంగం ఏర్పాటు చేసిన చట్టాలపై ప్రజలు, యువత, విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా సూచించారు. రాష్ట్ర పోలీస్ శాఖ ఏర్పాటుచేసిన రక్షణ నేత్రం, సురక్ష మిత్ర కార్యక్రమాల ద్వారా యువతకు భద్రతా చైతన్యం పెంపొందించడమే ముఖ్య లక్ష్యమని తెలిపారు. న్యాయం కోసం వచ్చే ప్రతి పౌరుడికి న్యాయం జరుగుతుంద అవ నమ్మకం విశ్వాసాన్ని పెంపొందించడమే పోలీసుల లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ బస్వరాజ్, తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ బాల్ రెడ్డి, తాండూరు డీఎస్పీ నర్సింగ్ యాదయ్య, తాండూరు పట్టణ సీఐ పరమేష్, ఎస్ఐలు విఠల్ రెడ్డి, నుమన్ అలీ, వినోద్ రాథోడ్, ప్రశాంత్ వర్ధన్, వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తాను చనిపోతూ.మరొకరికి నేత్ర దానంతో చూపునిస్తూ.

ఎండపల్లి,జూన్ 20,ప్రజా జ్యోతి
తాను చనిపోతూ.మరొకరికి చూపును ప్రసాదించాడు ఒక యువకుడు.జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రానికి చెందిన తొట్ల మధుకర్ అనే యువకుడు శుక్రవారం రాత్రి సమయంలో తన వ్యవసాయ పొలంలో ఎరువు పోస్తున్న తరుణంలో ట్రాక్టర్ పై నుండి ప్రమాదవశాత్తు



కిందపడి మృతి చెందాడు.కుమారుడి అకాల మరణంతో ఆ కుటుంబం తీవ్ర గుండెకోతకు గురైంది.ఇంతటి తీరని శోకంలోనూ ఆ తండ్రి లచ్చయ్య గొప్ప మనసు చాటుకున్నారు. తన కుమారుడు భౌతికంగా దూరమైనా,మరొకరి రూపంలో జీవించాలనే ఉద్దేశంతో మధుకర్ నేత్రాలను దానం చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు ప్రముఖ ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రి సిబ్బందికి సమాచారం అందించారు.వెల్గటూర్ ఎస్సై పి. ఉదయ్ కుమార్, ఎండపల్లి మాజీ సర్పంచ్ మారం జలంధర్ రెడ్డి, యాదవ సంఘం అధ్యక్షుడు సంపతి సతీష్ గ్రామస్తుల సమక్షంలో ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రి ప్రతినిధులు మృతి చెందిన యువకుడి నేత్రాలను సేకరించారు. తాను చనిపోతూ నేత్రాలను దానం చేయడం ద్వారా ఇంకొకరికి చూపును ప్రసాదించారని,గ్రామస్తులు కొనియాడారు. యువకుడి మృతితో ఎండపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## గ్రామాభివృద్ధికి ఐదేళ్ల విజన్ రూపొందించాలి

### అడిషనల్ డిఆర్డీవో సునీత

కొడిమ్యాల,జూన్ 20,(ప్రజాజ్యోతి):
గ్రామాలు, స్వయం సహాయక సంఘాల సమగ్ర అభివృద్ధికి స్పష్టమైన ఐదేళ్ల కార్యాచరణ ప్రణాళిక అవసరమని అడిషనల్ డిఆర్డీవో సునీత





అన్నారు. శనివారం మండలకేంద్రంలోని సెర్ప్ (ఐకేపీ) కార్యాలయంలో అధ్యక్షురాలు సంద పద్మ ఆధ్వర్యంలో విఓఏలు, గ్రామ సంఘాల అధ్యక్షులకు మోడల్ క్లస్టర్ లెవెల్ ఫెడరేషన్ విజన్ బిల్డింగ్‌పై ఒకరోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామం తన అవసరాలు, లక్ష్యాలను గుర్తించి రాబోయే ఐదేళ్లకు అభివృద్ధి ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. అనంతరం స్టేట్ రిసోర్స్ పర్సన్స్ శారద, షహనాజ్ విజన్ బిల్డింగ్ ప్రక్రియపై శిక్షణ ఇచ్చారు. సభ్యురాలు, సంఘం, గ్రామ సంఘం, గ్రామ స్థాయిలో సాధించాల్సిన లక్ష్యాలను ఎలా రూపొందించాలనే అంశాలను వివరించారు. శిక్షణలో పాల్గొన్న వారిని ఎనిమిది బృందాలుగా విభజించి ఆరోగ్యం, విద్య, ఆర్థిక భద్రత, ఆదాయ వృద్ధి వంటి అంశాలపై విజన్ ప్రణాళికలు రూపొందించేలా ప్రాక్టికల్ సెషన్లు నిర్వహించారు. అనంతరం ప్రతి బృందం తమ ప్రతిపాదనలను వివరించింది. కార్యక్రమంలో ఏపీఎం మల్లేశం, సీసీలు వీరకుమార్, మరియ, కమలాకుమారి, స్వరూప, మంగ, కార్యదర్శి సునీత, కోశాధికారి సంధ్య, అకౌంటెంట్ సుకన్య, ఆపరేటర్ మాధవి పాల్గొన్నారు.

## .వేములవాడ ఏం ఆర్పి ఏస్ మండలకమిటీ సమావేశం

వేములవాడ,జూన్,20:ప్రజాజ్యోతి.
వేములవాడ పట్టణం లో తేదీ 20-6-2026 శనివారం రోజున వేములవాడ మండల కేంద్రంలో ఎం ఆర్ పి ఎస్ మండల కమిటీ



సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం వేములవాడ ఎంఆర్ పీ ఏస్ మండల కన్వీనర్ సామల్ల ప్రతాప్ మాదిగ అధ్యక్షతన విర్వహించడం జరిగింది.ఈ సమావేశనికి ఎంఆర్ పీ ఎస్ రాష్ట్ర నాయకులు వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ అవునూరి ప్రభాకర్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరైనరు. Sc వర్గీకరణ ఫలాలు మాదిగ విద్యార్థులు నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.
జూలై 7న జరిగే ఎంఆర్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం గణంగా నిర్వహించలని కోరారు.అలాగే ఈ నెల 25న ఎం ఆర్ పీ ఎస్ వేములవాడ అర్బన్ రూరల్ మండలం నూతన కమిటీ నీ ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. ఇట్టి సమావేశం లో ఎం ఆర్పీఎస్ జిల్లా కో కన్వీనర్ ధోబ్బల ఆనంద్ మాదిగ ఎంఆర్పీఎస్ సీనియరు నాయకులు అవునురి లక్ష్మణ్ మాదిగ ఎం ఆర్ పి ఎస్ సినియారు నాయకులు నేదురి నారాయణ మాదిగ ఎం ఆర్ పి ఎస్ వేములవాడ మండల కో కన్వీనర్ గుడిసె అరుణ్ కుమార్ మాదిగ గారు లింగంపల్లి కిరణ్ మాదిగ గుడిసె శివ మాదిగ ఏడేపెల్లి మల్లయ్య మాదిగ కొలపురి నర్సయ్య మాదిగ బగుడు శ్రీనివాస్ మాదిగ రోమాల పర్షయ్యా మాదిగ రోమాల నరేష్ కుమార్ మాదిగ కొమ్ము రవి మాదిగ లక్కే మధు మాదిగ నేదురి బాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలిద్దాం..

- డ్రగ్స్ రహిత కరీంనగర్ లక్ష్యంగా సమష్టిగా కృషి చేద్దాం..
- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో, జూన్ 20(ప్రజాజ్యోతి ) మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో పోలీస్ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నార్కోటిక్ కోఆర్డినేషన్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల నియంత్రణ సమాజంలోని ప్రతి ఒక్కరి సమిష్టి బాధ్యత అని పేర్కొన్నారు. యువతను మత్తు బారిన పడకుండా కాపాడేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డ్రగ్స్ రహిత జిల్లాగా కరీంనగర్‌ను తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల దుష్పరిణామాలపై విస్తృత అవగాహన కల్పించడం ద్వారా యువతను సరైన మార్గంలో నడిపించవచ్చని పేర్కొన్న ఆమె, మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు అందించాలని సూచించారు. పోలీస్ కమిషనర్ గౌస్






ఆలం మాట్లాడుతూ, ఈ నెల 26న నిర్వహించే అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యాసంస్థల్లో విద్యార్థులకు, ప్రధాన కూడళ్ల వద్ద ప్రజలకు, గ్రామ సభల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణకు ప్రత్యేక దాడులు నిర్వహిస్తున్నామని, అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ నెల 22 నుంచి విద్యార్థులతో పోస్టర్ డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం, విద్యాసంస్థలను సందర్శించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే ఈ నెల 26న ర్యాలీలు, గ్రామ సభలు, డ్రగ్ కమిటీ సమావేశాలు నిర్వహించనున్నట్లు వివరించారు. విద్యాసంస్థలకు 100 మీటర్ల పరిధిలో పాన్ షాపులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ (డీసీపీఓ) పర్వీన్ మాట్లాడుతూ, "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17 నుంచి చేపడుతున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. అనంతరం "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు షర్మిల, జల కుమారి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు నార్కోటిక్స్ ఇన్స్పెక్టర్ రఫిక్ ఖాన్ పోలీస్, ఎక్సైజ్, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే రోజుల్లో కరీంనగర్ రూపురేఖలు మారుస్తా

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్ బ్యూరో, జూన్ 20 (ప్రజాజ్యోతి ) కేంద్రం నుండి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు భారీ ఎత్తున నిధులు వస్తున్నందున రాబోయే రోజుల్లో కరీంనగర్ రూపురేఖలే మారడం ఖాయమని కేంద్ర





హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. అభివృద్ధిలో కరీంనగర్ ను రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతామని చెప్పారు. శనివారం ఉదయం కరీంనగర్ లోని జ్యోతినగర్ లో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ రూ.67 లక్షల సాధారణ నిధులతో నిర్మించిన డ్రెయిన్ పైప్ లైన్, సీసీ రోడ్డును కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావుతోపాటు పలువురు కార్పొరేటర్లు, బీజేపీ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పదవిని బీజేపీకి అప్పగించిన నేపథ్యంలో కరీంనగర్ కార్పొరేషన్ ను అభివృద్ధి చేయాలని కసితో పనిచేస్తున్నాని తెలిపారు.అందులో భాగంగా కేంద్ర పెద్దలను ఒప్పించి యూసీఎఫ్ జాబితాలో కరీంనగర్ ను చేర్పించాను. ఫలితంగా కేంద్రం నుండి రూ.840 కోట్లు నిధులు తీసుకోచ్చానని అన్నారు.యూసీఎఫ్ నిధులతో కరీంనగర్ కార్పొరేషన్ రూపురేఖలే మార్చబోతున్నాం. డంపింగ్ యార్డు కోసం కూడా రూ.80 కోట్లు విడుదలయ్యాయని పేర్కొన్నారు . నిధుల్లేక గతంలో కరీంనగర్ కార్పొరేటర్లు పడ్డ కష్టాలు తెలుసునని ఈసారి పుష్కలంగా నిధులొస్తున్నా యన్నారు. గతంలోనూ రూ.900 కోట్ల స్మార్ట్ సిటీ నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేశామని,అమ్రుత్ 1, 2 ద్వారా రూ.277 కోట్లు ఖర్చు చేశా మన్నారు శివారు ప్రాంతాలను కూడా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు.కరీంనగర్ సిటీలో పార్కింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చేస్తా. అంతిమంగా రాష్ట్రంలోనే కరేంనగర్ కార్పొరేషన్ ను మోడల్ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుతా.''అని పేర్కొన్నారు.కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం గత ఏడేళ్లలో రూ.22 వేల కోట్లకుపైగా నిధులు తీసుకొచ్చినట్లు తెలిపారు. ''శాతవాహన కాలేజీకి 12బి హోదా తీసుకొచ్చిన. లా కాలేజీ మంజూరు చేయించిన. ఎస్సారార్ కాలేజీకి అటానమస్ హోదా తెచ్చిన. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియం అభివృద్ధికి నిధులు తెచ్చిన. జమ్మికుంట స్టేడియం నిర్మాణం కోసం నిధులు తెచ్చిన. సీఎస్సార్ నిధులతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెడికల్ ఎక్విప్ మెంట్స్ అందించిన. ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లు అందించిన. త్వరలోనే మళ్లీ టెన్త్ విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు అందిస్తా.''అని పేర్కొన్నారు

## ప్రభుత్వ విద్యకు సూరంపేట మద్దతు

### విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలల్లోనే చదవాలని తీర్మానం

కొడిమ్యాల, జూన్ 20,(ప్రజాజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తోడ్పాటుగా మండలంలోని సూరంపేట గ్రామంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. గ్రామ సర్పంచ్ అక్కన్నపెల్లి గంగవ్వ అధ్యక్షతన ఉపసర్పంచ్ మామిడాల తిరుమల్, వార్డు సభ్యులు, గ్రామస్తుల సమక్షంలో గ్రామంలోని విద్యార్థులందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తీర్మానించారు. ఈ నిర్ణయానికి విరుద్ధంగా ఎవరైనా తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పిస్తే ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల లబ్ధికి అనర్హులుగా పరిగణించాలని కూడా తీర్మానంలో పేర్కొన్నారు. ప్రభుత్వ



విద్యను బలోపేతం చేయడం, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను పెంచడం లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు గ్రామ ప్రతినిధులు తెలిపారు.

## నేనుసైతం కార్యక్రమంలో భాగంగా ప్రజల భాగస్వామ్యం తో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలి

### గంభీరావుపేట పోలీస్ స్టేషన్ నితనిఖీ చేసిన జిల్లా ఎస్పీ. మహేష్ బి. గీతే

గంభీరావుపేట జూన్ 20 (ప్రజా జ్యోతి); జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పోలీస్ స్టేషన్ల పనితీరును మరింత మెరుగుపరిచే దిశగా శనివారం గంభీరావుపేట పోలీస్





స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేసుల పురోగతి, పెండింగ్ దర్యాప్తులు, స్టేషన్ రికార్డులు, సిబ్బంది హాజరు, రౌడీషీటర్లు మరియు నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించి, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ .. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందిస్తు బాధితులకు చట్టపరిధిలో న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు.విధినిర్వహణలో అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆదేశించారు. నేనుసైతం కార్యక్రమంలో
భాగంగా పట్టణాల్లో, గ్రామాల్లో ప్రజలకు నేరాల నియంత్రణలో,కేసుల చేదనలో సీసీ కెమెరాల ప్రాముఖ్యత వివరిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పోలీస్ అధికారులు, సిబ్బంది గ్రామాలను సందర్శిస్తు ప్రజలతో మమేకం అవుతూ సైబర్ నేరాలు,రోడ్డు భద్రత నియమాలు , గంజాయి , డ్రగ్స్ వలన కలుగు అనర్థాలపై విస్తృతంగా అగహన కల్పించాలన్నారు. గ్రామాల్లో రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి చోరీలు, గంజాయి అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై కఠిననిఘాకొనసాగించాలన్నారు. పెట్రోలింగ్ సమయంలో అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తులను తనిఖీ చేయడంతో పాటు రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలపై నిరంతరం
నిఘా ఉంచి, ప్రస్తుతం వారి కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.ఎస్పీ గారి వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ వెంకటేష్, ఎస్.ఐ శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.

## మానవతా సేవలో పోలీసు శాఖ..

"మా" అభాగ్యుల వృద్ధాశ్రమాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ.
వృద్ధులకు పండ్లు, నిత్యావసర సరుకులు పంపిణీ.

గంభీరావుపేట జూన్ 20 (ప్రజా జ్యోతి):
గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని "మా" అభాగ్యుల వృద్ధాశ్రమాన్ని శనివారం రోజున జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే






సందర్శించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులు,అవసరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వృద్ధులకు పండ్లు,బియ్యం,కిరాణా సరుకులు మరియు ఇతర నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. సమాజంలో వృద్ధులు, నిరాశ్రయులు,అనాథల సంక్షేమం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.వృద్ధుల సేవ చేయడం గొప్ప మానవతా ధర్మమని, వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు.అవసరమైన వారికి సేవలు అందించడంలో జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.
ఎస్పీ గారి వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ వెంకటేష్, ఎస్.ఐ శ్రీకాంత్ వృద్ధాశ్రమ సభ్యులు మల్లు గారి నర్సాగౌడ్ ఉన్నారు

## పురుగుల మందు తాగి వృద్ధురాలు ఆత్మహత్య

చొప్పదండి జూన్ 20 (ప్రజా జ్యోతి):
చొప్పదండి మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన ఏనుగు లక్షి (65) శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. గత కొన్ని రోజులుగా షుగర్, బీపీ వ్యాధితో ఇబ్బంది పడుతున్న దని, కిడ్నీలో రాళ్ల నొప్పి భరించలేక ఇంట్లో పురుగుల



మందు తాగిందని పేర్కొన్నారు. తన కుమారుడు చంద్రశేఖర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే క్రమంలో మార్గమధ్యలోనే చనిపోయారని వివరించారు. కుమారుడు చంద్రశేఖర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కందికట్కూర్ లో గ్రామ దేవతలకు వర్షాల కోసం జలాభిషేకాలు

ఇల్లంతకుంట జూన్ 20(ప్రజజ్యోతి)
వర్షాల కోసం కరుణించమని వానదేవుడిని వేడుకుంటూ,వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూశనివారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూర్ గ్రామంలో గ్రామంలోని అన్ని దేవాలయాల్లో గ్రామ ఉపాధి కూలీలు జలాభిషేకాలు నిర్వహించారు. వర్షాలు లేక ఎండల తీవ్రత పెరిగి పొలాలు బీడు పడుతున్నా. ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామ ప్రజలు అన్ని



దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వానదేవుడు కరుణించి, సమృద్ధిగా వర్షాలు కురిపించాలని వేడుకుంటూ భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామ ఉపాధి హామీ కూలీలు మహిళలు మాట్లాడుతూ, "వర్షాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంటలు ఎండిపోతున్నాయి. ఈ విపత్కర పరిస్థితుల్లో దైవ కృప కోసం అందరం కలిసి ఈ పూజలు చేశాం. వాన దేవుడు తమ మొర ఆలకించి, మంచి వర్షాలు కురిపిస్తాడని ఆశిస్తున్నామని పేర్కొన్నారు.

## నూతన బస్సు సర్వీస్‌ను సద్వినియోగం చేసుకోండి






**ఇల్లందు, జూన్ 20 (ప్రజా జ్యోతి)**
ఇల్లందు డిపో నుంచి భూపాలపల్లి బస్సు సర్వీస్ ను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆదివారం స్థానిక ఇల్లందు బస్టాండ్ నుంచి భూపాలపల్లి నూతన సర్వీస్ ను ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇల్లందు నుంచి బస్సు సర్వీస్ వయా మల్లంపల్లి, ములుగు మీదుగా భూపాలపల్లి వెళ్తుందని తెలిపారు. ప్రయాణికులు ఇబ్బందులు పడవద్దని నూతన సర్వీస్ ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. అనంతరం బస్టాండ్ నుంచి కరెంట్ ఆఫీస్ వరకు ప్రయాణించారు. అనంతరం డిపో మేనేజర్ ఎమ్మెల్యే, చైర్ పర్సన్, వైస్ చైర్మన్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, వైస్ చైర్మన్ పెండేల రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, డిపో మేనేజర్ సుభాషిని, కౌన్సిలర్ మహమ్మద్ జాఫర్, కో ఆప్షన్ సభ్యుడు మడుగు సాంబమూర్తి, పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భోళ్ల సూర్యం, మండల రాము, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దొడ్డ డానియల్, సర్పంచ్ బానోత్ శారద, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గాలిపల్లి సరూప, నాయకులు, కార్యకర్తలు, ఆర్టిసి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

### పినపాక మండలంలో
## నాటు సారాపై ఎక్సైజ్ శాఖ ఉక్కుపాదం
**– ఏడుగురిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసిన అధికారులు**



**పినపాక, జూన్ 20(ప్రజాజ్యోతి)**
పినపాక మండల వ్యాప్తంగా అక్రమంగా నాటు సారా విక్రయాలకు పాల్పడుతున్న వారిపై ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రత్యేక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా నాటు సారా విక్రయిస్తున్న ఏడుగురిని గుర్తించి అదుపులోకి తీసుకుని శనివారం తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఎదుట బైండోవర్ చేశారు. అక్రమ మద్యం విక్రయాలు, తయారీపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని, ప్రజల ఆరోగ్యానికి హానికరమైన నాటు సారా వ్యాపారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని అధికారులు హెచ్చరించారు. మండల పరిధిలో నాటు సారా తయారీ, విక్రయాలపై నిరంతర నిఘా కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు కూడా అక్రమ మద్యం విక్రయాలపై సమాచారం అందించి ఎక్సైజ్ శాఖకు సహకరించాలని అధికారులు కోరారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

### జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో
## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**పినపాక,జూన్ 20(ప్రజాజ్యోతి)**
పినపాక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ రామిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ యోగా ఆసనాలను ప్రదర్శించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. యోగ సాధన వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. యోగా ద్వారా ఏకాగ్రత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగా ఆసనాలు నిర్వహించారు. యోగా దినోత్సవం సందర్భంగా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ప్రతిజ్ఞ చేశారు.

## మత్కేపల్లి మార్కెట్ యార్డ్ రోడ్డు పనులను పరిశీలించిన అంబటి

**చింతకాని జూన్ 20 ప్రజాజ్యోతి** :మండల పరిధిలోని నూతనంగా నిర్మిస్తున్న మత్కేపల్లి మార్కెట్ యార్డ్ కు రైతుల రవాణా సౌకర్యాలను మెరుగుపర్చేందుకు సుమారు రూ.4.50 కోట్ల వ్యయంతో నూతన మత్కేపల్లి మార్కెట్ యార్డ్‌కు నిర్మిస్తున్న రోడ్డు పనులను మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణ పనుల పురోగతిని,నాణ్యత ప్రమాణాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత కాంట్రాక్టర్లు, అధికారులకు పలు సూచనలు చేశారు. రైతులు మార్కెట్ యార్డుకు తమ వ్యవసాయ ఉత్పత్తులను సులభంగా తరలించేందుకు ఈ రోడ్డు ఎంతో ఉ



పయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని,మత్కేపల్లి మార్కెట్ యార్డ్ అభివృద్ధితో పరిసర గ్రామాల రైతులకు మరింత ప్రయోజనం కలుగుతుందని అంబటి వెంకటేశ్వరరావు తెలిపారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మత్కేపల్లి మార్కెట్ డైరెక్టర్ బందెల నాగార్జున, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి రమేష్,తోటకూరి నరసింహారావు, సైదేశ్వ రావు,తన్నీరు పుల్లారావు,సింగ్ కిషోర్, మధిర సోషల్ మీడియా అనిల్ కుమార్ వేర్పుల, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు అరువూరి, వెంకటేశ్వర్లు, గామిడి ప్రసాద్, మైనార్టీ సెల్ అధ్యక్షులు సైదా, ఎరకాల వెంకటేష్, కొత్తపెల్లి నరేష్,రైతులు పాల్గొన్నారు.

# సర్ సర్వేతో ఓట్ల ప్రక్షాళన

**వైరా జూన్ 20 ప్రజా జ్యోతి**
సర్వ ఓటర్ల సమగ్ర సర్వే జూన్ 25 నుండి జూలై 24 వరకు నెల రోజులపాటు బిఎల్ఓల ఆధ్వర్యంలో నిర్వహించనునట్టు వైరా తాసిల్దార్ సురేష్ వివరించారు. ఎన్నికల కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం వైరాలో ఓ ఫంక్షన్ హాల్ లో జరిగిన అవగాహన సదస్సుకి ఆయన అధ్యక్షత వహించారు. బిఎల్ఓలు, బిఎల్ఏలు, సర్పంచులు వార్డు మెంబర్లు ఇతర ప్రజాప్రతినిధులతో సదస్సు ఏర్పాటు చేశారు. 2002 లో జరిగిన సర్ సర్వే 24 తర్వాత మళ్లీ ఓట్ల జాబితాను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. నకిలీ ఓట్లతో పాటు, డబల్ ఓట్లు, మరణించిన వారి ఓట్లు ఉండటం వల్ల, ఎన్నికల ప్రక్రియ స్థిరత్వాన్ని కోల్పోయిందని తెలియజేశారు. అర్హులైన ఓటర్లను గుర్తించి నిక్కచ్చి ఓటర్ల జాబితాను



తయారు చేయడం కోసమే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. స్వాతంత్రం వచ్చాక ఇప్పటికి 8 సార్లు ఓటర్ల సర్వే జరిగిందని చెప్పారు. ఇప్పుడు జరిగే సర్వే ప్రక్షాళనలతో జరుగుతుందని అన్నారు. ఓటు కోల్పోతామని ప్రజలు ఆందోళన చెందవద్దని, అపోహలు నమ్మొద్దని అన్నారు. అర్హులైన వాళ్లందరికీ కచ్చితంగా ఓటు ఉంటుంది అని చెప్పారు. మూడు దశల్లో వాటర్ల సమాచారం ఉంటుందని ప్రతి ఓటరు సహకరించాలని కోరారు. బిఎల్ఓ లకు స్థానిక రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు సాయపడాలని డబల్ ఓట్లను నివారించడానికి ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఓటర్లు తమ ఓటును కోల్పోతే వెంటనే తమ కార్యాలయానికి వచ్చి ఓటు నమోదు చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ చైర్ పర్సన్ కాపా చంద్రకళ, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ తోపాటు సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు సీలం చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచులు తడికమళ్ళ నాగార్జున, ఒగదాని మౌనిక, లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,వినోద్, వెంకటేశ్వర్లు, లక్కి శెట్టి శ్రీనివాసరావు కాంగ్రెస్ నాయకులు సీలం వెంకటనర్సిరెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు దోసపాటి కళ్యాణ్ రావు తదితరులు పాల్గొన్నారు

## జగన్నాధపురం గ్రామ కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక
**– ముఖ్యఅతిథిగా హాజరైన మత్కేపల్లి ఏఎంసీ చైర్మన్ అంబటి**

**చింతకాని జూన్ 20 ప్రజాజ్యోతి** :ఎఐసీసీ రాష్ట్ర పిపిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మరియు జిల్లా అధ్యక్షులు నూత సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపి యాదవ్ ఆదేశాల మేరకు మండలంలోని జగన్నాధపురం గ్రామ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అరువూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జోనల్ ఇన్చార్జి కూరపాటి కిషోర్ సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అనంతరం కిషోర్ మాట్లాడుతూ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లటం పార్టీ బలోపేతం,గ్రామ స్థాయిలో పార్టీ కార్యకలాపాల విస్తరణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారంపై నాయకులు చర్చించారు. అనంతరం గ్రామ



కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను నాయకులు అభినందిస్తూ, పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన కమిటీ నాయకత్వంలో జగన్నాధపురం గ్రామంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శాఖల వారీగా ఎన్నుకున్న వారి పేర్లు. జగన్నాధపురం గ్రామ శాఖ అధ్యక్షులు వజ్రాల వెంకటేశ్వర్లు. గ్రామ ఉపాధ్యక్షులు యరమాల ప్రసాద్. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తపల్లి నగేష్.బీసీ సెల్ అధ్యక్షుడు ఎరకాల వెంకటేష్ కిసాన్ సెల్ అధ్యక్షుడు తన్నీరు పుల్లయ్య. సేవాదళ్ అధ్యక్షుడు అలవాల నాగేశ్వరరావు.ఎస్సీ సెల్ అధ్యక్షుడు దాసరి ఉపేందర్ మైనారిటీ శాఖ అధ్యక్షుడు షేక్ సైదా నూతన కమిటీ నియమించారు ఈ కార్యక్రమంలో మండల,గ్రామ స్థాయి కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాలుగోన్నారు.

## రాజీమార్గమే రాజ మార్గం
**– జాతీయ లోక్ అదాలత్‌లో 807 కేసులు పరిష్కారం: జడ్జి**



**ఇల్లందు, జూన్ 20 (ప్రజా జ్యోతి)**
రాజీమార్గమే రాజ మార్గమని ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ స్వరూప కాటం అన్నారు. శనివారం స్థానిక ఇల్లందు కోర్టులో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ జాతీయ మెగా లోక్ అదాలత్ లో 87 కేసులు పరిష్కరించడం జరిగిందన్నారు. కక్షిదారులు గ్రామస్థాయిలో క్షణికావేశలకు వెళ్లకుండా సామరస్యంగా జీవనం, ఆదర్శ జీవితం గడపాలని, విలువైన సమయాన్ని డబ్బును వృధా చేసుకోకుండా పంతాలకు పోకుండా క్షణికావేశంలో పెట్టుకున్న రాజీ పడదగిన కేసులు ఇరుపక్షాలు సమన్వయంతో కోర్టుకు వచ్చి రాజి కుదుర్చుకొవచ్చని సూచించారు. ఈ నిర్వహించిన గృహింస, మనోవర్తి, చెక్ బౌన్స్, సివిల్ ధావాలు, బ్యాంకు కేసులు పరిష్కరించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఖాసీమ్, సీనియర్ న్యాయవాదులు ఎన్ మల్లికార్జునరావు, పి బాలకృష్ణ, దంతాల ఆనంద్, పెద్దూరి వెంకట నరసయ్య, జూనియర్ న్యాయవాదులు కె ఉమామహేశ్వరరావు, కీర్తి కార్తిక్, కోర్టు సూపరిండెంట్ శ్రీరంగం రామకృష్ణ, కోర్టు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### బొగ్గు ఉత్పత్తిలో
## వార్షిక లక్ష్యాలను అధిగమించాలి
**కోయగూడెం ఓసీలో సింగరేణి డైరెక్టర్ (పిపి) వెంకటేశ్వర్లు సూచన**





**టేకులపల్లి,జూన్20,ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా వార్షిక లక్ష్యాలను అధిగమించేలా అధికారులు, ఉద్యోగులు సమష్టిగా కృషి చేయాలని సింగరేణి డైరెక్టర్ (పి.పి.) కే. వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం కోయగూడెం ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు (కేఓసి)లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కేఓసి వ్యూ పాయింట్ నుంచి పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను పరిశీలించారు. రోజువారీ బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలను ముందుగానే గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజువారీ లక్ష్యాలను అధిగమించేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని, రవాణాకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, రక్షణ ప్రమాణాలను పాటిస్తూ ఉత్పత్తిని పెంచాలని పేర్కొన్నారు. భద్రతతో కూడిన ఉత్పత్తి ద్వారానే సంస్థ మరింత అభివృద్ధి సాధిస్తుందని, వార్షిక లక్ష్యాలను మించి ఫలితాలు సాధించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేఓసి ప్రాజెక్టు అధికారి బి.మాధవరావు,జేకే ఓసి ప్రాజెక్టుఅధికారిజాకీర్ హుస్సేన్,కేఓసిమేనేజర్ శ్రీనివాసరావు,క్వాలిటీ మేనేజర్ రామదాసు,యు. బ్రహ్మం, జూనియర్ ఇన్‌స్పెక్టర్ ఎస్. రాజేష్ తదితర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు బిఎల్ఓ డ్యూటీలు రద్దు చేయాలి
**– ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోనే మణి డిమాండ్**

**టేకులపల్లి, జూన్ 20,ప్రజాజ్యోతి:** అంగన్వాడీ కేంద్రాలను మూసివేసి అంగన్వాడీ టీచర్లను ఎన్నికల విధుల్లో భాగంగా బూత్ లెవల్ ఆఫీసర్లుగా (బిఎల్ఓలు) నియమించడం వల్ల తల్లులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీ యూసీ)జిల్లా అధ్యక్షులు గోనే మణి ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందాల్సిన పోషకాహార, ఆరోగ్య సేవలు అంతరాయం కలుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే అనేక అదనపు బాధ్యతలతో అంగన్వాడీ టీచర్లు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ, ఎన్నికల అధికారులు అంగన్వాడీ టీచర్లను బిఎల్ఓ విధుల నుంచి తక్షణమే మినహాయించాలని డిమాండ్ చేశారు. అలాగే అంగన్వాడీ సిబ్బందికి సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ముఖ్యమంత్రి ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన రూ.18 వేల కనీస వేతనాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు జి. రాంచందర్, ఇందిరా, సంధ్య, విజయలక్ష్మి, నాగమణి, మమత, విమల, శివకుమారి, పి. సుజాత, నీరజ, కౌసల్య, వై. రాజేశ్వరి, పూర్ణ, సుగుణ, సునీత తదితరులు పాల్గొన్నారు.



### సింగరేణిలో
## అంతర్జాతీయ యోగా దినోత్సవం
**యోగాలో పాల్గొన్న జిఎం చింతల శ్రీనివాస్**



**సత్తుపల్లి జూన్20 (ప్రజా జ్యోతి)**
అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో శనివారం ఘనంగా యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ చింతల శ్రీనివాస్ పాల్గొని యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యోగా శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు, ఏఐటియూసి బ్రాంచ్ కార్యదర్శి,సముద్రాల సుధాకర్,అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగా ఆసనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం అందరికీ యోగా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.

### పాఠశాలకు తిరుపతి
## శివకుమారి శ్రీను ఏడువేలు చేయూత



**వైరా జూన్ 20 ప్రజాజ్యోతి**
వైరా మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డ్ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలకి విద్యార్థుల సౌకర్యార్థం ఆ వార్డు కౌన్సిలర్ తిరుపతి శివకుమారి శ్రీను పాఠశాలకి అవసరమైన నాలుగు బ్లాక్ బోర్డులు ఏర్పాటు చేశారు. బోర్డుల ఏర్పాటుకు గాను ఏడువేలు సొంతంగా ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ తిరుపతి శివకుమారి శ్రీను మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని అన్నారు. విద్య విజ్ఞానంతో పాటు మంచి పౌరులుగా తీర్చిదిద్దుతుందని చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

### బాసర త్రిబుల్ ఐటీ
## విద్యార్థికి ఎమ్మెల్యే అభినందన
**త్రిబుల్ ఐటీ సీట్ సాధించిన టాలెంట్ స్కూల్ విద్యార్థి**



**సత్తుపల్లి జూన్20(ప్రజా జ్యోతి)**
ఇటీవల విడుదలైన బాసర త్రిబుల్ ఐటీ ఫలితాలలో స్థానిక సత్తుపల్లి టాలెంట్ స్కూల్ విద్యార్థి నారపోగు రామ్ చరణ్ తేజ కు,బాసర త్రిబుల్ ఐటీ లో సీట్ సాధించడం పట్ల టాలెంట్ స్కూల్ కరెస్పాండెంట్ పులి శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. త్రిబుల్ ఐటీ సీట్ సాధించిన విద్యార్థి రామ్ చరణ్ తేజను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహానా బేగం గారు శాలువాతో సత్కరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో టాలెంట్ స్కూల్ కరెస్పాండెంట్ మాట్లాడుతూ నర్సరీ నుండి పదవ తరగతి వరకు మా పాఠశాలలో చదివి, పదవ తరగతి ఫలితాల్లో 573 మార్కులు సాధించి, ఈరోజు బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సాధించడం ఎంతో గర్వకారణం అని అన్నారు. మా విద్యాసంస్థ నుంచి ప్రతి సంవత్సరం అనేకమంది విద్యార్థులకు మెడిసిన్ సీట్లు, త్రిబుల్ ఐటీ సీట్లు సాధిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ పులి అరుణ , స్కూల్ ఇంచార్జ్ శంకర్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### బీఎస్పీ నేలకొండపల్లి మండల
## అధ్యక్షుడిగా బొడ్డు బాబురావు ఎన్నిక





**నేలకొండపల్లి, జూన్ 20 ప్రజా జ్యోతి :**
బహుజన్ సమాజ్ పార్టీ నేలకొండపల్లి మండలం అధ్యక్షుడిగా బొడ్డు బాబురావు ఎన్నిక అయ్యారు. మండలం లోని పైనంపల్లి గ్రామానికి చెందిన బొడ్డు బాబురావు అనేక సేవా కార్యక్రమాలను చేస్తూ పేద ప్రజలకు అండగా నిలిచారు. సెక్టార్ అధ్యక్షుడిగా,మండల ప్రధాన కార్యదర్శి గా అంచెలంచెలుగా ఎదిగిగారు. వారి సేవలను గుర్తించిన పార్టీ మండల అధ్యక్షులుగా నియమించింది. బొడ్డు బాబురావు నియామకం పట్ల నేలకొండపల్లి ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బీఎస్పీ పార్లమెంట్ ఇంచార్జి బుర్ర ఉపేంద్ర సాహు,జిల్లా అధ్యక్షుడు చెరుకుపల్లి నాగేశ్వర్ రావు, రాష్ట్ర నాయకులు పల్లెపొంగు విజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల నాగరాజు, ఉపాధ్యక్షుడు రామయ్య, జిల్లా కార్యదర్శులు బి.ఉపేందర్, కారుమంచి నాగరాజు, కోటయ్య, సతీష్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం కోటా వరకే పంటలు కొంటామనడం దారుణం

## కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరితో రైతులకు మరణశాసనమే ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ విమర్శలు

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:
సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల జడివాన కురిపించారు. కాంగ్రెస్ మంత్రుల వ్యాఖ్యలు రైతుల నడ్డి విరిచేలా ఉన్నాయని, అన్నపూర్ణ లాంటి తెలంగాణలో అన్నదాతలను అనాథలను చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ సాధించిన ప్రగతిపై ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ..... "గత పదేళ్ల కేసీఆర్ పాలన వ్యవసాయానికి స్వర్ణయుగం. దేశంలో ఎక్కడా లేని విధంగా 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ ద్వారా లక్ష కోట్లకు పైగా నిధులు నేరుగా



రైతుల ఖాతాల్లో వేసిన ఘనత కేసీఆర్‌దే. పంట విస్తీర్ణాన్ని 2 కోట్ల 30 లక్షల ఎకరాలకు పెంచి రాష్ట్రాన్ని ఫుడ్ బౌల్‌గా మార్చాం. కరోనా కష్టకాలంలోనూ 7 వేల కేంద్రాల ద్వారా చివరి గింజ వరకు కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచాం." రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ హామీలను కాంగ్రెస్ అటకెక్కించిందని చింతా ప్రభాకర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి సర్కార్ తెలంగాణ సంపదను ఢిల్లీకి చేరవేస్తోందని విమర్శించారు. నియోజకవర్గంలో పేద రైతులను భయపెట్టి, అన్యాయంగా అసైన్డ్ భూములను లాక్కుంటున్నారని, తాము గతంలో తెచ్చిన అభివృద్ధి నిధులను రద్దు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు, పేద ప్రజల పక్షాన బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని.. మళ్లీ కేసీఆర్ వస్తేనే తమ బతుకులు బాగుపడతాయని ప్రజలు నమ్ముతున్నారని చింతా ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ విజేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ మనోహర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి, విఠల్, నాయకులు శ్రీధర్ రెడ్డి, గోవర్ధన్ నాయక్, సాబేర్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ బర్త్‌డే వేడుకలకు కాంగ్రెస్ నేతల 'కాపు'..

**మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఇలానా..!**
**జోగిపేటలో కనిపించని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..**
**కాంగ్రెస్ శ్రేణుల్లో తీవ్ర అసంతృప్తి**

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:
రాహుల్ గాంధీని భావి ప్రధానిగా భావిస్తున్న కాంగ్రెస్ నేతలు.... ఆయన జన్మదిన వేడుకలు జరపకుండా కాపుగా ఉన్నారు.... . ఇది ఎక్కడో కాంగ్రెస్ అధికారం లేని రాష్ట్రంలో లోని విషయం కాదు.... కాంగ్రెస్ అధికారంలో ఉండి మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న సంగారెడ్డి జిల్లాలోని ఆందోల్ మండలం జోగిపేటలోని కాంగ్రెస్ నేతల వ్యవహార తీరు.... జూన్ 19న దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కానీ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి A ఏఐసిసి శాశ్వత సభ్యుడు ప ప్రాతినిధ్యం వహిస్తున్న ఆందోల్ నియోజకవర్గం లోని ప్రధాన కేంద్రమైన జోగిపేటలో మాత్రం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించలేదు కాంగ్రెస్ నేతలు. దీంతో కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు ఒకింత నచ్చుకున్నారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేస్తామని ఓవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతుంటే జిల్లాల్లో పరిస్థితి విధంగా ఉందని విమర్శలు వినిపిస్తున్నాయి. మరోవైపు జోగిపేట లో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ సహా సీనియర్ కాంగ్రెస్ శ్రేణులు ఉంటారు అయినప్పటికీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించకపోవడం విశేషం....

# యోగా ఫర్ హెల్తీ ఏజింగ్

**మొదటిపేజీ తరువాయి..**

యోగా సంగమ్ పోర్టల్‌కు అపూర్వ స్పందన లభించింది. ఇప్పటికే 6 లక్షలకు పైగా సంస్థలు ఇందులో నమోదు కావడం విశేషం. యోగాను ప్రజా ఉద్యమంగా మార్చే దిశగా ఇది ఒక కీలక మైలురాయిగా అధికారులు పేర్కొంటున్నారు. అంతర్జాతీయ స్థాయిలో యోగా దినోత్సవానికి విశేష ఆదరణ లభిస్తోంది. ఇండియా కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ సమన్వయంతో ప్రపంచవ్యాప్తంగా 210కి పైగా భారతీయ మిషన్లు, దాదాపు 2,500 ప్రదేశాల్లో యోగా కార్యక్రమాలను నిర్వహించనున్నాయి. దీంతో భారతీయ యోగా సంప్రదాయం ప్రపంచవ్యాప్తంగా మరింత విస్తరిస్తోందని నిపుణులు



అభిప్రాయపడుతున్నారు. ఇక దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఢిల్లీలోని ఎర్రకోట, హరిద్వార్, కోణార్క్ సూర్య దేవాలయం, హంపి, మహాబలిపురం, హైదరాబాద్ సహా 100 చారిత్రక, సాంస్కృతిక ప్రదేశాల్లో యోగా కార్యక్రమాలు జరగనున్నాయి. భారతీయ సంస్కృతి, వారసత్వం, యోగా సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పేలా ఈ కార్యక్రమాలను రూపొందించారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం, యోగాను కేవలం వ్యాయామంగా కాకుండా జీవనశైలిగా స్వీకరించాలనే సందేశాన్ని మరోసారి బలంగా వినిపించనుంది. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో పెద్ద ఎత్తున యోగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీగా ప్రజలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు హాజరయ్యారు. తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఎంపీలు ఈటల రాజేందర్, లక్ష్మణ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, సినీ నటులు నవీన్ పోలిశెట్టి, డింపుల్ హయాతి తదితరులు పాల్గొని యోగా సాధన చేశారు. ఏటా మాదిరిగానే యోగా కార్యక్రమం నిర్వహించినట్టు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. నిత్యం యోగా చేయడం వల్ల రుగ్మతల బారిన పడకుండా ఉండొచ్చని తెలిపారు.

# సీతమ్మసాగర్ పేరుతో వేల కోట్ల ఇసుక దోపిడీ: టిఆర్ఎస్ చీఫ్ కవిత

**సీఎం ఆదేశాలతోనే అక్రమ తవ్వకాలు**
**వరంగల్‌లో తెరాస కార్యాలయ ప్రారంభోత్సవంలో విమర్శలు**
**పవన్ కళ్యాణ్‌ను రాజకీయ నాయకుడిగా కాకుండా వినోద రంగ వ్యక్తిగానే చూడాలి**

హనుమకొండ జిల్లా ప్రతినిధి, జూన్ 20, (ప్రజా జ్యోతి):
సీతమ్మసాగర్ ప్రాజెక్టు ముంపు ప్రాంతాల పేరుతో గోదావరి పరివాహక ప్రాంతంలో భారీ ఎత్తున ఇసుక దోపిడీ జరుగుతోందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాలతోనే మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క ఆధ్వర్యంలో ఈ దోపిడీ కొనసాగుతోందని విమర్శించారు. హనుమకొండలో తెలంగాణ రక్షణ సేన పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు.సీతమ్మసాగర్ బ్యాక్‌వాటర్ ప్రాంతంలో సుమారు 70 కిలోమీటర్ల మేర ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని, దీనివల్ల గోదావరి నదికి తీవ్ర నష్టం వాటిల్లుతోందన్నారు. ఈ అంశంపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వరంగల్, హనుమకొండ, కాజీపేట





త్రి-సిటీలకు చెప్పుకోదగ్గ విద్యా సంస్థలు, పరిశ్రమలు రాలేదని కవిత అన్నారు. విద్య, వైద్యం, ఉద్యోగాలు, ఉపాధి కల్పనలో ఆశించిన స్థాయిలో పురోగతి లేదని విమర్శించారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, మామునూరు ఎయిర్‌పోర్టు, రైల్ కోచ్ ఫ్యాక్టరీ వంటి హామీలు అమలుకు నోచుకోలేదన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ నాయకులు మార్కెట్ యార్డులకు వెళితే రైతులు తన్ని తరిమే పరిస్థితి నెలకొందని కవిత వ్యాఖ్యానించారు. ఒకవైపు మిల్లర్లు రైతులను దోచుకుంటే, మరోవైపు ప్రభుత్వం మిల్లర్లను దోచుకుంటోందని ఆరోపించారు.కాకతీయ యూనివర్సిటీలో హాస్టల్ సదుపాయాలు, అధ్యాపక నియామకాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆమె అన్నారు. వెంటనే హాస్టల్ భవనాల నిర్మాణం చేపట్టి ఖాళీల భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.సింగరేణి కార్మికులకు డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో ప్రభుత్వం అన్యాయం చేస్తోందని కవిత ఆరోపించారు. నెలరోజుల్లో సమస్య పరిష్కరించకపోతే జూలై 20న నిరాహార దీక్ష చేపడతానని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్‌ను రాజకీయ నాయకుడిగా కాకుండా వినోద రంగ వ్యక్తిగానే చూడాలని తెలంగాణ యువతకు సూచించారు. గతంలో తెలంగాణ భాష, యాసలను అవమానించిన శక్తుల ఆధిపత్య ధోరణిని యువత గుర్తుంచుకోవాలని అన్నారు. సినిమా రంగంలో కొనసాగితే అభ్యంతరం లేదని, అయితే తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే రాజకీయాలకు ప్రజలు అవకాశం ఇవ్వబోరని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజల సమస్యలపై నిజాయితీగా పోరాడే రాజకీయ ప్రత్యామ్నాయం అవసరమని కవిత అభిప్రాయపడ్డారు. విద్య, వైద్యం, ఉపాధి, సామాజిక న్యాయం, యువత సంక్షేమం అనే ఐదు అంశాలతో 'పంచజన్యం' కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా భూపోరాటాలు, ప్రజా సమస్యలపై ఉద్యమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# పంటలు కొనుగోలు చేయకుంటే కాళ్ళు పెట్టుకోకండి, కాంగ్రెస్ నేతల కాలర్ పట్టుకోండి

## కాంగ్రెస్ నాయకులను ఎక్కడి కి అక్కడ నిలతీయండి కానీ ఆత్మ స్థైర్యం కోల్పవద్దు
## రాష్ట్రంలో జరుగుతున్న రైతు ఆత్మహత్యలన్నీ కాంగ్రెస్ ప్రభు త్వం చేయించిన హత్యలే

ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 20, (ప్రజా జ్యోతి)
ప్రభుత్వం పంటలు కొనుగోలు చేయకుంటే కాంగ్రెస్ నేతల కాళ్లు పట్టుకోకండి కాలర్ పట్టుకోండి నాయకులను ఎక్కడికక్కడ నిలదీయండి కానీ ఆత్మ ధైర్యం ఏ మాత్రం






కోల్పోవద్దని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ ధైర్యం చెప్పారు. తాను పండించిన జొన్న పంటను ప్రభుత్వం కొనుగోలు చేయక పోవడంతో తీవ్ర మనస్తాపాని కి గురై ఆత్మహత్య చేసుకున్న ఆదిలాబాద్ జిల్లా, సిరికొండ మండలం పొన్న గ్రామానికి చెందిన ఆదర్శ రైతు పాండు రంగ కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శ ని వారం పరామర్శించారు.
పాండురంగ కుటుంబానికి అండగా ఉంటామని అన్ని రకాలుగా ఆదుకుంటామని ప్రభుత్వం నుంచి వచ్చే సహాయ సహకారాలు అన్ని ఇప్పించే విధంగా పోరాడుతా మని అన్నారు ఈ సందర్భం గా మూడు లక్షల రూపాయ లు రైతు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చెక్కును అం దజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆత్మహత్య చేసుకున్న రైతన్న పాండురంగ ప్రభుత్వం ప్రక టించిన కనీస మద్దతు ధర రూ. 3,720 వస్తుందని ఆశిం చి నెల రోజుల పాటు మార్కె ట్ యార్డ్‌లోనే జొన్నల కుప్ప వద్ద ఆయన పడిగాపులు కా శారని, కానీ ఆఖరికి క్వింటాల్ కు రూ. 50 లంచం అడిగే దు స్థితి దాపురించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధి కారుల నిర్లక్ష్యంతో విసిగిపో యి ఆఖరికి తన పంట కుప్ప పైనే పాండురంగ విషం తాగి చనిపోవడం రాష్ట్ర వ్యవసా య దుస్థితికి అద్దం పడుతోం దని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ మేని ఫెస్టోలో చెప్పినట్లు రూ. 500 బోనస్ ఇవ్వకపోగా, ప్రైవేటు మార్కెట్లో రూ. 2,000 కే అ మ్ముకునే దయనీయ పరిస్థితి ని ఈ ప్రభుత్వం తీసుకువ చ్చిందని మండిపడ్డారు. రా ష్ట్రంలో రైతుల పరిస్థితి అ త్యంత దయనీయంగా మారిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని కేటీ ఆర్ విమర్శించారు. పాండు రంగ కుటుంబానికి ఉన్న రూ. లక్షన్నర రుణంలో ఒక్క రూపాయి కూడా మాఫీ కాలేదని ఆయన భార్య కన్నీరు మున్నీ రుగా విలపించారని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం మూడు సార్లు రైతుబంధును ఎగ్గొట్టిం దని, కనీసం రైతు బీమా ప్రీమి యం కూడా కట్టకపోవడం వ ల్ల దాదాపు 7 వేల క్లెయిమ్స్ పెండింగ్‌లో ఉన్నాయని ఆగ్ర హం వ్యక్తం చేశారు. పాండు రంగ బాధిత కుటుంబానికి అండగా నిలబడాలన్న ఉద్దే శంతో బీఆర్ఎస్ పార్టీ తరఫు న రూ. 3 లక్షల ఆర్థిక సాయం అందజేశామని తెలిపిన కేటీ ఆర్, రాష్ట్ర ప్రభుత్వం తక్షణ మే ఆ కుటుంబానికి రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా (నష్టపరి హారం) చెల్లించి తీరాలని డి మాండ్ చేశారు. అలాగే చదు వుకుంటున్న ఆయన ముగ్గు రు పిల్లల బాధ్యతను ప్రభు త్వమే తీసుకుని, వారికి ప్రత్యే కంగా ప్రభుత్వ ఉద్యోగం క ల్పించాలని స్పష్టం చేశారు.
రైతులెవరూ ఆత్మహత్యలు చేసుకుని తమ కుటుంబాల ను అనాథలను చేయవద్దని, ధైర్యంగా పోరాడాలని కేటీఆర్ రాష్ట్ర రైతులకు పిలుపుని చ్చారు. ప్రభుత్వం పంటలు కొనకపోతే నాయకుల కాళ్లు పట్టుకోవద్దని, వాళ్ళ కాలర్ పట్టుకుని నిలదీయాలని, రోడ్డెక్కకుండా కాంగ్రెస్ నాయకు ల ఇళ్ల ముందు కూర్చొని త మ హక్కుల కోసం ప్రశ్నించా లని సూచించారు. రైతులకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండ గా ఉంటుందని, రెండేళ్లలో మ ళ్లీ కేసీఆర్ వస్తారని ఆయన భరోసా ఇచ్చారు. వ్యవసాయ వ్యతిరేక విధానాలతో రైతుల ఉసురు తీసుకుంటున్న ఈ మరణాలు ఆత్మహత్యలు కా వని, ఇవి ముమ్మాటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేయించిన ప్ర భుత్వ హత్యలేనని కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కేటీ ఆర్ తో పాటు మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, మాజీ మంత్రి జోగు రామన్న, ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, కోవ లక్ష్మి, పా డి కౌశిక్ రెడ్డి, డాక్టర్ సంజ య్, పార్టీ నాయకులు జాన్స న్ రాథోడ్, మాజీ ఎమ్మెల్యే జీ వన్ రెడ్డి. మాజీ ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతుకు ప్రభుత్వం భరోసా

**మొదటిపేజీ తరువాయి..**

ప్రజాప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన మాటను ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు,అంగన్ వాడీ కేంద్రాలకు విజయ డెయిరీ నుంచి పాలను సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి సాధ్యాసాధ్యాలపై ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం సచివాలయంలో జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎంతో పాటు పశుసంవర్ధక శాఖా మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో పాల వినియోగం, సేకరణ, రైతులకు చెల్లించాల్సిన బిల్లులపై లోతైన చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పాల వినియోగం, కొత్తగా ప్రభుత్వం ప్రకటించిన మేరకు వివిధ పాఠశాలల్లో చదువుకుంటున్న 27 లక్షల మంది విద్యార్థులకు పాలను అందించే అంశంపై అధికారులతో చర్చించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో మొత్తం పాల ఉత్పత్తికి సంబంధించి ఖచ్చితమైన లెక్కలు తీసుకురావాలని అధికారులను ఆయన ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పాలిచ్చే పశువుల అసలు సంఖ్యను గుర్తించాలని ఆదేశించారు. పాలిచ్చే పశువుల ద్వారా వస్తున్న వాస్తవ ఉత్పత్తిని లెక్కగట్టి సమగ్ర నివేదికను తదుపరి సమావేశంలో ఇవ్వాలని సంబంధిత అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశించారు.ల్గ÷తుల నుంచి సేకరించే పాల ధరపై స్పష్టమైన విధానం ఉండాలన్నారు. రైతులకు బకాయిలు లేకుండా ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించేలన్నారు. పాఠశాలలకు సరఫరా చేసే పాలకు సంబంధించిన బిల్లులను సంక్షేమ శాఖలు నేరుగా ఆయా విభాగాలకే బదిలీ చేయాలని చెప్పారు.
దీనివల్ల రైతులకు ఎలాంటి బకాయిలు ఉండవని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు పాడి పరిశ్రమ మీదే ఆధారపడతారని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ఈ నేపథ్యంలో పాడి రైతులకు సమయానికి డబ్బులు చెల్లిస్తే.. వారి కుటుంబం ఆర్థికంగా బలోపేతం అవుతుంది.. డైరీకి నమ్మకంతో పాలు పోస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పాడి పరిశ్రమను లాభసాటిగా మార్చేందుకు, పాల ఉత్పత్తులను గణనీయంగా పెంచేందుకు ఆధునిక పద్ధతులను అనుసరించాలని ఆయన సూచించారు. రైతులకు వ్యవసాయం పైనే కాకుండా, పాడి పరిశ్రమ ద్వారా అదనపు జీవనోపాధి కల్పించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు.



# ఖతార్ పాలకుల ఔదార్యం

## ట్రంప్‌కు 747 జంబో జెట్ గిఫ్ట్

వాషింగ్టన్,జూన్20(ప్రజాజ్యోతి): ఖతార్ పాలకులు తనకు గిఫ్ట్‌గా ఇచ్చిన 747 జంబో జెట్ విమానాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆవిష్కరించారు. ఇకనుంచి ట్రంప్ కొంతకాలం పాటు ఇందులోనే ప్రయాణాలు చేయనున్నారు. ఈ విమానాన్ని ఆయన 'ఎగిరే వైట్‌హౌస్'గా అభివర్ణించారు. జాయింట్ బేస్ ఆండ్రూస్‌లో శుక్రవారం ఈ విమానం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఇది ప్రపంచంలోనే అత్యంత విలాసవంతమైన విమానం అని ట్రంప్ పేర్కొన్నారు. ఇందులోని ఇంటీరియర్ డిజైన్, ఇంజిన్ల నాణ్యత అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. ఇది ఎయిర్‌ఫోర్స్ వన్ కంటే వేగంగా.. ఎక్కువ దూరం ప్రయాణిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఖతార్ పాలకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జులై 4న జరగనున్న అమెరికా 250వ స్వాతంత్య వేడుకల్లో నిర్వహించే విమానాల ప్రదర్శనల్లో ఈ విమానం కూడా పాల్గొనే అవకాశం ఉందని ట్రంప్ వెల్లడించారు. కాగా.. విమానం లోపల లెదర్ సీట్లు, గోల్డ్ షేడ్స్‌తో కూడిన లేత గోధుమ రంగు గోడలు ఉన్నట్లు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇప్పటివరకు 747- 200బి ఎయిర్‌ఫోర్స్ వన్ హోదాలో అమెరికా అధ్యక్షుడికి అధికారిక విమానంగా ఇది వ్యవహరించింది. జార్జ్ హెచ్‌డబ్ల్యూ బుష్ నుంచి ట్రంప్ వరకు ప్రతి అధ్యక్షుడికి ఈ పాత విమానమే సేవలందించింది. అధునాతన విమానం కాకపోయినా సౌకర్యవంతంగా ఉండేదని అమెరికా ప్రొటోకాల్ చీఫ్ మోనికా క్రౌలీ తెలిపారు. ప్రస్తుతం దీని ప్రస్థానం ముగిసింది. యూఎస్ వైమానిక దళం ఆర్డర్ చేసిన రెండు కొత్త బోయింగ్-747 విమానాలు అందేవరకు.. ఖతార్ నుంచి గిఫ్ట్‌గా వచ్చిన ఈ విమానాన్నే ట్రంప్ ప్రయాణాలకు వినియోగించనున్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967